# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, మార్చి 26, 2016

## SATURDAY, 26th MARCH, 2016

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం– 13 నంబరు–1

**14TH L.A. 7 – SESSION, VOL— 13 NO.-1**

శక సంవత్సరం–1937, ఫాల్గుణ–18

**18-** Phalguna**, 1937 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు– 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)

(ఏడవ సమావేశము : పన్నెండవ రోజు)

శనివారం, మార్చి 26, 2016

సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

--------------

విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 5–49 |
| 3. | ప్రభుత్వ బిల్లులు అమెండ్‌మెంట్ (ప్రవేశం మరియు ఆమోదం) | ..... | 49–51 |
| 4. | డిమాండ్స్ ప్రవేశం | ..... | 51–53 |
| 5. | శూన్య గంట (జీరో అవర్) | ..... | 53–60 |
| 6. | డిమాండ్స్‌పై చర్చ మరియు సభ కార్యక్రమం | ..... | 61–119 |
| 7. | సభ వాయిదా (సా.గం.5.22 ని.) | ..... | 119 |


**అనుబంధం**


I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(111-136)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**శనివారం 26వ తేది, మార్చి 2016**

* * *

**(సభ ఉ.9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)**

**మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం.2384, మినిస్టర్ ఫర్ వాటర్ రిసోర్సెస్....**

**ప్రశ్న నెం.2384 (111)** **శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు), ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :-**

అ) కోవూరు నియోజక వర్గంలోని కనిగిరి రిజర్వాయర్ సమీపాన ఒక చెరువు కట్టను నిర్మించాలని మరియు ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా ;

ఆ) సదరు రిజర్వాయర్‌ను అభివృద్ధి చేసి, ఆ ప్రాంతంలోని మత్స్య పరిశ్రమను ప్రోత్సహించే ఏదేని ప్రత్యేక ప్రతిపాదన ఉందా ;

ఇ) అయితే, కేటాయించిన మొత్తం ఎంత, ఆ పనిని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**<u>జల వనరుల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం)ః</u>**

అ) అవునండీ.

ఆ) కౌలు ప్రాతిపదికపై మత్స్య పరిశ్రమ శాఖకు హక్కులను ఇవ్వడమవుతుంది.

ఇ) ఈ విషయం మత్స్యపరిశ్రమ శాఖ వద్ద ఉన్నది. ఇంకా ఖరారు చేయాల్సి ఉంది.

మిస్టర్ స్పీకర్ః పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారూ......

(ఆ సందర్భంలో శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు సభలో లేరు)

శ్రీధర్ రెడ్డి గారూ......

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూరు గ్రామీణం)ః అధ్యక్షా, నెల్లూరు రిజర్వాయర్‌ని ట్యాంకుబండ్ తరహాలో నిర్మాణం సాగిస్తామని చెప్పారు. నెల్లూరు రిజర్వాయర్, నెల్లూరు నగరానికి ఆనుకుని ఉన్నది. ఆ రిజర్వాయర్ కిందే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బారాసాహి దర్గా, మరియు నెల్లూరు గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి తల్లి ఉన్న ఆ ప్రాంతాన్ని ట్యాంకుబండ్‌గా అభివృద్ధి చేస్తామని, మంచి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామని చెప్పారు. ఆ పనులు ఎంత వరకు వచ్చాయి, నిధులు ఎంత విడుదల చేశారు, ఎప్పటిలోపు దానిని ప్రారంభిస్తారో దయచేసి చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.అనీల్ కుమార్(నెల్లూరు నగరం)ః నెల్లూరు నగరానికి, కోవూరుకి పెన్నా నది వారధి. నిన్న మంత్రి గారు కూడా విజిట్ చేయడం జరిగింది. గతంలో రెండుసార్లు ముఖ్యమంత్రి గారు కూడా విజిట్ చేసి తొందరగా పూర్తి చేయమని చెప్పారు. దాదాపుగా 8నెలల క్రితం ముఖ్యమంత్రి గారు విజిట్ చేయడం జరిగినప్పుడు ముఖ్యమంత్రి గారు ఒక సంవత్సరంలో పూర్తి చేయమని చెప్పారు. ఇప్పటికీ కూడా పనులు మొదలు కాలేదు. ఇది 2007వ సంవత్సరం నుంచీ పెండింగ్ ఉన్న ప్రాజెక్టు. దాదాపుగా నలభై, యాభై కోట్ల రూపాయలిస్తే అది మొత్తం పూర్తవుతుందని చెప్పారు కాబట్టి ఆ పెన్నా బ్యారేజీని తొందరగా పూర్తి చేయాలి. ముఖ్యమంత్రి గారు ఇప్పటికే రెండుసార్లు ఆదేశించడం జరిగింది. తొందరగా పూర్తి చేస్తే నెల్లూరు నగరానికి గ్రౌండ్ వాటర్ గానీ, కోవూరుకి కూడా ఇరిగేషన్‌కి సంబంధించి ఉపయోగపడుతుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, నెల్లూరు బ్యారేజీ గానీ, పెన్నా బ్యారేజీలకు సంబంధించి జల వనరుల శాఖ గానీ, పర్యాటకాభివృద్ధి శాఖ గానీ అందరం సహకరించుకుని ప్రజల కోరికకు అనుగుణంగా చేయాలని ముఖ్యమంత్రి గారు అన్ని విధాలా చర్యలు తీసుకోమని ఆదేశించారు. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినవన్నీ దృష్టిలో పెట్టుకుని, జిల్లా మంత్రి నారాయణ గారు కూడా ఒకటి,

రెండు సార్లు ఆ బ్యారేజీని పర్యటించడం జరిగింది. సంవత్సరం కాలంలో అవన్నీ పూర్తి చేయడానికి ముందుకు వెళుతున్నాం.

MR.SPEAKER: Question No.2278 (112) postponed at the request of the Member. Question No.2106 Minister for Labour and Employment.

**ప్రశ్న నెం.2106 (113)**

**శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి, (గుంటూరు పశ్చిమం)**
**ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) విద్యుత్ సంరక్షణకు ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలేమిటి ;

ఆ) మన రాష్ట్రంలో గృహసంబంధ, వ్యవసాయ మరియు వాణిజ్య రంగాలలో ఇంధన సామర్థ్యాన్ని కట్టుదిట్టం చేయడానికి ప్రస్తుతం ఏదైనా యంత్రాంగం ఉందా ;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఈ) గత మూడు సంవత్సరాలలో ప్రభుత్వం ఏదేని ఇంధన ఆడిట్‌ను నిర్వహించిందా ;

ఉ) అయితే, విద్యుత్‌ను సంరక్షించడానికి, అభివృద్ధి చేసిన యంత్రాంగం అమలయ్యేటట్లు చూడటానికి తీసుకున్న చర్యలతోపాటు వాటికి సంబంధించిన వివరాలేమిటి?

**ముఖ్యమంత్రి గారి తరపున కార్మిక, ఉపాధి శాఖ మంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు -టెక్కలి):**

అ) విద్యుత్ సంరక్షణకు ప్రభుత్వం క్రింది మూడు కార్యక్రమాలను ప్రారంభించింది.

i) గృహ సంబంధ సమర్ధ లైటింగ్ కార్యక్రమం (డిఇఎల్‌పి) :

ప్రకాశవంతమైన బల్బుల స్థానంలో అమర్చడానికి ఈ తేదీ వరకు 91 లక్షల కుటుంబాలకు 1.82 కోట్ల ఎల్ఇడి బల్బులను పంపిణీ చేయడమయింది.

ii) ఎల్ఇడి వీధి దీపాల కార్యక్రమం ః

3.18 లక్షల ఎల్ఇడి వీధి దీపాలను అమర్చడమయింది.

iii) పని చేయని వ్యవసాయ పంప్ సెట్ల స్థానంలో ఐఎస్ఐ మార్క్ ఇంధన సామర్థ్యం గల పంప్ సెట్లను అమర్చడం ః

రెండు లక్షల పనిచేయని విద్యుత్ పంప్ సెట్ల స్థానంలో 5 స్టార్ రేటెడ్ పంప్ సెట్లను అమర్చడానికి డిస్కంలు 2016-17 లో ప్రణాళికను రూపొందించాయి.

ఆ) అవునండీ.

ఇ) తృతీయ పక్షం తనిఖీలను నిర్వహించడమవుతున్నది.

ఈ & ఉ) నిర్వహించిన ఇంధన ఆడిట్ వరుసగా గృహ సంబంధ, ఎల్ఇడి స్ట్రీట్ లైటింగ్ మరియు వ్యవసాయ రంగాలలో ఎల్ఇడి బల్బులు, ఎల్ఇడి వీధి దీపాలు & 5 స్టార్ రేటెడ్, వ్యవసాయ పంప్ సెట్లను పంపిణీ చేసిన కారణంగా సుమారు 30 శాతం నుండి 35 శాతం వరకు పొదుపును సూచించింది.

**శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డిః** అధ్యక్షా, మంత్రి గారు లెక్కలు బాగా చెప్పారు. అయితే ఎల్ఇడి బల్బుల ఎక్స్ఛేంజ్‌లో గుంటూరు పట్టణాన్ని మోడల్ సిటీగా తీసుకున్నారు. అయితే చాలా మంది దుకాణాదారులు మిగిలిపోయిన బల్బులను కవర్లు కూడా తీయకుండా తీసుకువచ్చి ఎల్ఇడి బల్బులు తీసుకున్న సంఘటన నా దృష్టికి వచ్చింది. నేను ఇప్పటికే సంబంధిత సెక్రటరీ గారికి కూడా చెప్పాను. కానీ దానిమీద ఇంత వరకూ చర్యలు తీసుకోలేదు. అయితే ఇప్పుడు ఎ.పి.ట్రాన్స్‌కో what is the power generating? తరువాత ట్రాన్స్‌కోలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మరియు లాసెస్ ఎంతున్నాయి? పవర్ ఎఫిషియన్సీ కోసం ఏమి చర్యలు తీసుకుంటున్నారు, ముఖ్యంగా కన్సర్వేటివ్ పవర్‌కి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారు? ఎందుకంటే దేశంలో ఉన్న రిసోర్సెస్ చాలామంది పెద్ద పెద్ద కార్పోరేట్ సెక్టార్‌లో ఎక్కడా పవర్ కన్సర్వేటివ్ పాటించకుండా విపరీతంగా, విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. దాని వలన ఈరోజున అగ్రికల్చర్ సెక్టార్‌లో ఉన్న పంపులు గానీ, లోపభూయిష్టమైన వైర్లు గానీ, ఇంట్లో పరికరాలు కూడా చాలా లో క్వాలిటీవి ఉన్నాయి కాబట్టి వాటి మీద మంత్రి గారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు,

ఎనర్జీ ఎఫిషియన్సీకి లైసెన్సు హోల్డర్లను ఎవరినైనా నియమించడం చేస్తున్నారా అని అడుగుతున్నాను. ముఖ్యంగా మంత్రి గారిని అడిగేదేమంటే మొత్తం పవర్, నష్టాల తరువాత, నెట్ పవర్‌లో కన్సర్వేషన్‌కు, ఎఫిషియన్సీకి ఏ రకంగా చర్యలు తీసుకోబోతున్నారు? ఆడిట్‌లో టెండర్లు కాల్‌ఫర్ చేశారు, ఆ టెండర్లలో ఉన్న ముఖ్య ఉద్దేశం, ఆడిట్ రిపోర్టులో ఉన్న అవకతవకలు ఏమిటి, వాటి మీద ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రి గారు సమాధానం చెబితే మరలా నేను ఒక ప్రశ్న అడుగుతాను.

**శ్రీ పి.రవీంద్రనాథ్ రెడ్డి (కమలాపురం):** అధ్యక్షా, ఎఫిషియన్సీ పెంచడంలో భాగంగా ఎల్ఇడి బల్బులు తీసుకోవలసిందే. అన్ని చర్యలూ తీసుకోవలసిందే. అయితే అన్నీ ఎస్సీ కాలనీల్లో మీటర్లు పెట్టుకోవాలని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చాలా దారుణంగా అన్ని కాలనీల్లో మీటర్లు పెట్టుకోవాలని వేధిస్తున్నారు. 50 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామన్నారు గానీ దానికంటే ఎక్కువ అంటే 200 – 250 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వగలిగితే వాళ్లు మీటర్లు పెట్టుకోవడానికి ముందుకు వస్తారని అనుకుంటున్నాను. ఎస్సీ సబ్‌ప్లాను కింద వాళ్లకు 50 యూనిట్ల వరకూ ఎలాగూ వస్తారు. దానితోపాటు మీటర్ల కొరకు రూ.125/- కట్టాలి. ఆ రూ.125/- కూడా ఎస్సీ సబ్‌ప్లాను కింద పెట్టి దానిని కూడా కడితే అందరూ మీటర్లు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎక్కడ కరెంటు పిల్ఫరేషన్ జరుగుతున్నదనేది కూడా మనకు తెలిసిపోతుంది. ఎందుకంటే వాళ్లు అభద్రతకు గురవుతున్నారు. వాళ్లందరికీ భరోసా ఇస్తేనే అభద్రత పోతుంది. ఎందుకంటే వాళ్లకు 50 యూనిట్ల మీద నమ్మకం లేదు. 50 యూనిట్ల కంటే ఎక్కువ వస్తే బిల్లులు నెల నెలా కట్టాలంటే మా పరిస్థితి ఏమిటి అని అనుకుంటున్నారు. అందుకోసం ప్రభుత్వమే ఎస్సీ సబ్‌ప్లాను కింద తీసుకుని ఆ రూ.125/- కూడా కట్టించే కార్యక్రమం చేసి ఉచితంగా 50 యూనిట్లకు బదులు 250 యూనిట్లు చేస్తే వాళ్లందరూ మీటర్లు పెట్టించుకునే అవకాశం ఉంటుంది.

**9.10 AM (2)**

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి):** అధ్యక్షా విద్యుత్ పొదుపు మీద ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఎల్ఇడి బల్బుల పథకాన్ని ప్రవేశపెట్టి రూ.10లకే అందజేయడాన్ని బట్టి తమరి ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అదేవిధంగా పంపుసెట్లను మార్చే విషయంలో కూడా ఐఎస్ఐ బ్రాండ్ కలిగిన ఫైవ్ స్టార్ కంపెనీలను పిలిచి మోటర్లను రీప్లేస్ చేసే విధానం కూడా చాలా మంచిది. అయితే ఇక్కడ జరుగుతుందేమంటే హండ్రెడ్ పర్సెంటు ఫుల్‌ఫిల్ చేయడంలేదు.

స్టాక్ ఇంకా రావాలని చెబుతూ, కొన్ని ప్రాంతాల్లో జాప్యధోరణిని ప్రదర్శిస్తున్నారు. ఆ విషయాన్ని మంత్రిగారు గమనించాల్సిందిగా కోరుతున్నాను. రెండో విషయమేమంటే, ప్రధానంగా స్ట్రీట్‌లైట్స్ విషయంలో సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన కార్పోరేషన్లతో మునిసిపాలిటీల వారు ఒక అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. అయినా స్ట్రీట్‌లైట్లను రీప్లేస్ చేసి ఎల్ఇడి బల్బులను అమర్చే కార్యక్రమం ఇంతవరకు పూర్తి కాలేదు. గత ఎనిమిది నెలల నుంచి స్ట్రీట్‌లైట్లు, ఏదైతే వరల్డ్ బ్యాంకు ఇరిగేషన్‌కి డబ్బులు కేటాయించి ఒఎస్ఎం మెయిటెనెన్స్ వర్కులు చేయడానికి వీల్లేదంటున్నారో, అలాగే మునిసిపాలిటీలలో ఇవాళ ఒక బల్బ్‌ని మార్చుకోవాలన్నా సాధ్యం కాని పరిస్థితి ఉంది. అందుకని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే ఆ అగ్రిమెంటు చేసుకున్న ఎంఓయుని ఎప్పటివరకు ఇంప్లిమెంటు చేస్తారు? ఏ రకంగా దీనిని పొందుపరుస్తారని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (పి.గన్నవరం) : అధ్యక్షా, విద్యుత్ పొదుపు అనే కార్యక్రమంలో, రైతులకు ఉచిత విద్యుత్‌ని ఇవ్వడంతో రైతులు బిల్లు పే చేయాల్సిన అవసరం లేకుండా పోయింది. చాలా నిర్లక్ష్యంగా దుర్వినియోగం చేసే పరిస్థితి వస్తోంది. నాసిరకం మోటర్లను ఉపయోగించడం, వైర్ల సిస్టం సక్రమంగా లేకపోవడం, అవసరం లేకపోయినా మోటర్ వేసి వెళ్లిపోవడం, వంటి కార్యక్రమాల వలన ప్రభుత్వానికి చాలా నష్టం వస్తోంది. కాబట్టి ఈ ఉచిత విద్యుత్ మీద ప్రత్యేకమైన చర్య తీసుకొని, అవసరమైన మేరకే రైతు వాడుకునే విధంగా ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తే మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, భారతదేశంలోనే విద్యుత్ వ్యవస్థను ఆదర్శంగా గుర్తించబడిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ అని ప్రతి ఒక్కరు ఒప్పుకోవాలి. ఈరోజు ప్రతి రాష్ట్రంలో కూడా విద్యుత్ రేట్లు పెరుగుతూ వస్తున్నాయి. కానీ మన రాష్ట్రంలో విద్యుత్ రేట్లను తగ్గించడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాం. ఈరోజు ఎల్ఇడి బల్బుల విధానాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది. మొదటి విడతగా 13 జిల్లాల్లో కోటి 85 లక్షల ఎల్ఇడి బల్బులను పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగితే అందులో ఒక కోటి 85 లక్షల బల్బులను పంపిణీ చేశాము. ఇంకా రెండు లక్షల బల్బులను పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది. అది కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేయమని స్పష్టమైన ఆదేశాలను జారీ చేశాము. అది కూడా పూర్తి చేస్తాము.

రెండోది, ఏవైతే మునిసిపాలిటీలు, కార్పోరేషన్లు ఉన్నాయో అక్కడ కూడా ఎల్ఇడి బల్బులను మార్చాలని మనం అయిదున్నర లక్షలకు అగ్రిమెంట్ అయ్యాము. అందులో మూడు లక్షల ఇరవై అయిదు వేలు పూర్తి చేశాము. అది కూడా ఒక పది పదిహేను రోజుల్లో పూర్తి చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాం. దీనితోబాటు వ్యవసాయ పంపుసెట్ల, ఈరోజు సభ్యులు చాలా మంది మాట్లాడుతున్నారు. వ్యవసాయ పంపుసెట్లు నాసిరకంగా ఉండటం వలన ఎక్కువ విద్యుత్తు ఖర్చు కావడమే కాకుండా రైతులు ఎక్కువ ఇబ్బందులకు గురవుతున్నారని. అందుకే ఈ నాసిరకం పంపుసెట్ల స్థానంలో ఫైవ్‌స్టార్ పంపుసెట్లను పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా ఈస్ట్ గోదావరి జిల్లా రాజా నగరంలో ఒక పైలెట్ ప్రాజెక్ట్‌ని తీసుకున్నాం. దానిలో 2496 పంపుసెట్లను అమర్చాము. ఆ విధంగా అమర్చిన తర్వాత పాత పంపుసెట్లను ఈ పంపుసెట్లను కంపేర్ చేశాము. ఎంత విద్యుత్ ఆదా అవుతుందని కంపేర్ చేస్తే ఒక ఊరులో 30 నుంచి 35 శాతం ఈ పంపుసెట్ల మీద ఆదా అవుతుంది. దీనిని చూసిన తర్వాత ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బాగా చేస్తోంది కాబట్టి రెండు లక్షల పంపుసెట్లను ఇవ్వడానికి నిర్ణయించారు. అప్లికేషన్స్ అన్నీ కాల్‌ఫర్ చేశాము. ఈ సంవత్సరం రెండు లక్షలు టార్గెట్‌గా పెట్టుకొని పంపుసెట్లన్నీ మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. గతంతో చూసుకుంటే మనకు ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 10.30 ఉంది. ఇది దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. ఏపీ జెన్కో కూడా 3.5 పర్సెంటేజ్ ఉంది. ఇది కూడా దేశంలో మొదటి స్థానంలో ఉంది. ఈరోజు నేను చాలా ఆనందిస్తున్నాను. ఈరోజు ఉదయమే హిందూ న్యూస్ పేపర్‌ని చదివాను. ఆ పేపర్లో ఏముందంటే, Central Team to study LED Project in Andhra Pradesh అని ఉంది. ఈ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎల్ఇడి బల్బుల విధానంలో చాలా బాగా పని చేస్తోంది. ఆ రాష్ట్రానికి వెళ్లి స్టడీ చేసి రండి, దేశం మొత్తంలో అమలు చేద్దామని కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రయత్నాలు చేయడమనేది ఆంధ్రప్రదేశ్ యొక్క గౌరవం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరం కూడా అభినందించాల్సిన అవసరం ఉంది.

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అయిదు అవార్డులను ఇచ్చింది. ఒకటి కాదు రెండు కాదు మూడు కాదు నాలుగు కాదు. మొత్తం అయిదు అవార్డులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చాయి. మనం గతంతో పోల్చుకుంటే ఇంకా చేయాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఎల్ఇడి బల్బులను ఎక్కువగా వాడాలి. ఈరోజు ప్రతి ఇంటిలో కూడా, నాలుగు వందల రూపాయల విలువైన బల్బుని రూ.10 లకే పంపిణీ చేశాం. ఈ మధ్య రీప్లేస్‌మెంటు జరగడం

లేదంటే, ప్రతి రెండు మండలాలకు ఒక స్టోర్‌ని పెట్టి 24 గంటల్లో రీప్లేస్‌మెంటు చేస్తున్నాం. ఇంకా ఫేజ్డ్ మేనర్‌లో కార్పోరేషన్లలో మునిసిపాలిటీల్లో ఏర్పాటు చేయడానికి మరొక అడుగు ముందుకేసి ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయితీలన్నింటిలో కూడా ఎల్ఇడి బల్బులను మార్చుకుంటే చాలా విద్యుత్ ఆదా అవుతుంది. దీనికి ప్రభుత్వం ఒక్క పైసా కూడా పెట్టుబడి పెట్టలేదు. మొత్తం అంతా కూడా ఏదైతే మిగులుతుందో, ఏదైతే ఆదా వస్తుందో, ఆ విద్యుత్‌నే మనం ఈరోజు ఎల్ఇడి బల్బుల రీప్లేస్‌మెంటు కొరకు ఖర్చు చేస్తున్నాం. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఎల్ఇడి బల్బులను దేశమంతా మనం ఉపయోగించుకుంటే రూ.40 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రకటించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో బాగా ఇంప్లిమెంటు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం గుర్తించి మన దగ్గరకు ఒక బృందాన్ని ఈరోజు పంపిస్తుంది. ఇది ఒక శుభ పరిణామం. తప్పనిసరిగా ఎల్ఇడి బల్బులను ప్రోత్సహించడానికి, ఇంకా ఎక్కడైనా అవసరాలు ఉంటే సభ్యులు తెలియజేసినట్లయితే ఆ ప్రాంతంలో కూడా ఎల్ఇడి బల్బులను ఏర్పాటు చేసి విద్యుత్‌ను ఆదా చేసి, తద్వారా విద్యుత్ రేట్లను తగ్గించడానికి ఈ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎవరైతే ఎస్సీ లబ్ధిదారులు ఉన్నారో 50 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నాం. ఈమధ్య కాలంలో చాలా మంది శాసనసభ్యులు మా దగ్గరకు వచ్చి కొంత మంది 100 యూనిట్లు కాల్చినా సరే వారికి లబ్ధి రావడం లేదన్నారు. 100 యూనిట్లను కాల్చినా వాళ్లకు 50 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వడానికి ఒక ఆలోచన చేస్తున్నాం. అదే విధంగా కొత్తగా మీటర్లు కావాలంటే ఈరోజు దీన్‌దయాళ్ గ్రామీణ విద్యుత్ పథకం క్రింద రూ.125 లను చెల్లిస్తే మీటర్లను ఇస్తున్నాం. అయితే సభ్యులు చెప్పిన విధంగా, ఆ రూ.125 లను కూడా ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుండి చెల్లించమని అడిగారు. తప్పనిసరిగా పరిశీలన చేసి ఈ కార్యక్రమం కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈరోజు గౌరవ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడి గారి జన్మదినం, ఆ సందర్భంగా వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను.

**ప్రశ్న నెం.2250 (114) శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట), శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు(బొబ్బిలి), శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట), శ్రీ వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు), ఎం.ఎల్.ఏలు.**

**గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోకి విలీనమైన పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలలో నివసిస్తున్న ప్రజల పునరావాసం కోసం ఇప్పటి వరకు ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు;

ఆ) సదరు గ్రామాలలో రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందా?

ఇ) రుణమాఫీ అమలు చేయడం వలన లబ్ధి పొందిన వారి సంఖ్య ఎంత? ఎంత మొత్తాన్ని మాఫీ చేయడమైంది;

ఈ) సదరు గ్రామాలలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను సముచితంగా అమలు చేస్తున్నదా? లేనట్లయితే, వాటిని సక్రమంగా అమలు పర్చడానికి తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):**

అ) మునుపటి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 297 జనావాసాలను (195 రెవెన్యూ గ్రామాలు) ఖమ్మం నుండి బదిలీ చేసి, ఆంధ్రప్రదేశ్‌లోకి విలీనం చేయడమైంది. సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం పోలవరం ముంపు ప్రాంతంలో ప్రాజెక్టు వల్ల నష్టపోయిన 38,985 కుటుంబాలను గుర్తించడమైంది. పోలవరం సాగునీరు ప్రాజెక్టు కోసం 45,743 ఎకరాల విస్తీర్ణం మేరకు సేకరించడమైంది. ముంపు క్రింద భూసేకరణ కోసం 1,497 ఎకరాల విస్తీర్ణం కోసం, భూమికి భూమిని సమకూర్చడానికి 297 ఎకరాల కోసం ప్రకటనలను జారీ చేయడమైంది. ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం, పునఃస్థాపన త్వరితగతిన పూర్తి చేయడం కోసం అన్ని ఆర్ అండ్ ఆర్ కేంద్రాలు భూమికి భూమి మరియు ఇతర

మౌలిక సదుపాయాల కోసం భూమిని గుర్తించడానికి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు / ప్రాజెక్టు నిర్వహణదారులు చర్యలను తీసుకుంటున్నారు.

ఆ) అవునండీ.

ఇ) రూ.34.72 కోట్ల మొత్తాన్ని మంజూరు చేస్తూ, 9400 మందికి రుణమాఫీని వర్తింపజేయడమైంది.

ఈ) అవునండీ.

**ఉ. 9.20, (3)**

మిస్టర్ స్పీకర్: సుబ్బారావు గారు........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి జగన్మోహన్ రెడ్డి గారు.........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి మా పార్టీ ఎమ్మెల్యేలిద్దరు ఎవరైతే అడిగారో, వాళ్లిద్దరూ ప్రస్తుతం అందుబాటులో లేకపోవడం వల్ల నేనే intervene కావల్సి వస్తోంది.

అధ్యక్షా, ఈ పోలవరం ప్రాజెక్టు క్రింద ఉన్న ముంపు గ్రామాలకు సంబంధించి అక్కడ నిజంగానే సమస్యలున్నాయనే సంగతి మనకందరికి తెలిసిన విషయమే. ప్రభుత్వం ఇస్తోన్న ఆర్ అండ్ ఆర్ (Rehabilitation and Re-construction) ప్యాకేజీ నిర్వాసితులకు అందడం లేదన్నది కూడా అంతే వాస్తవం. మనం ఇవాళ చట్టసభలో కూర్చొని అక్కడ ప్యాకేజీకి సంబంధించిన సహాయపు పనులు జరగడం లేదనేకన్నా, నిజంగానే అక్కడ అటువంటి పనులు జరగడం లేదనే వాస్తవాన్ని మనం గ్రహిస్తే, అక్కడ నిర్వాసితులకు మేలు జరుగుతుంది. దయచేసి నేను ఒక్కటే మీ ద్వారా ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నాను. కావాలంటే, అందునిమిత్తం చట్ట సభల నుంచి ఒక కమిటీని ఏర్పాటు చేయండి. కావాలంటే, అందరం అక్కడకు పోదాం. నిజంగానే అక్కడ జరిగే పనులను పరిశీలిద్దాం, గమనిద్దాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఎవరూ వ్యతిరేకం కాదు. అయితే, ఒకటే ఒక రిక్వెస్ట్ ఏమిటంటే, పోలవరం ప్రాజెక్టు

నిర్మాణాన్ని మనం చేపడదాం. అయితే, at the same time, అక్కడ ఎవరైతే నిర్వాసితులున్నారో, వాళ్లను కూడా satisfy చేద్దాం. వాళ్ల ఉసురు తగిలించుకుంటూ, మనం  పోలవరం ప్రాజెక్టును కట్టడమనేది ధర్మం  కూడా కాదు. వాళ్లకు ప్రభుత్వం తరఫున ఏమేమి సహాయ సహకారాలు అందించాలో, వాటిని సత్వరమే అందించి వాళ్లను satisfy చేద్దాం. Satisfy చేస్తూనే, పోలవరం ప్రాజెక్టును నిర్మించడమన్నది ధర్మం. నిజంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు అందకపోవడం వల్ల క్షేత్ర స్థాయిలో ప్రజానీకం చాలా అవస్థలు పడుతున్నారనేది కూడా అంతే వాస్తవం. అక్కడ నిత్యం పరిహారం కోసం ధర్నాలు జరుగుతున్నాయి. అక్కడ నిత్యం నిరాహారదీక్షలు జరుగుతున్నాయి.

అందుకు సంబంధించి మా పార్టీ తరఫున పోలవరం మాజీ ఎమ్మెల్యే శ్రీ తెర్లాం బాలరాజు గారు కూడా అక్కడకు వెళ్లి నిర్వాసితులకు సంఘీభావం ప్రకటించిన పరిస్థితులు కూడా  కనిపిస్తున్నాయి. దయచేసి నేను చెబుతున్నదేమిటంటే, దీన్ని నెగటివ్‌గా ప్రభుత్వం తీసుకోకుండా అక్కడికి  వెళ్లే కార్యక్రమం  చేయండి. కావాలంటే, మీతో పాటుగా మేం కూడా వస్తాం.  మా పార్టీ తరఫున కూడా కావాలంటే ఎమ్మెల్యేలు వస్తారు. అక్కడ ఏమి జరుగుతుందనేది దయచేసి ఒకసారి మీ కళ్లతో మీరు కూడా చూడండి. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు అక్కడ మనమనుకున్నట్టుగా ఇవ్వడం లేదు.  ఇది వాస్తవమైన విషయం. In fact నేను just ఒకే ఒక పేరాగ్రాఫ్ చదువుతాను.  ఎందుకంటే, ప్రశ్నకు సంబంధించిన ఎమ్మెల్యేలు సభలో అందుబాటులో లేరు కాబట్టి నేను మాట్లాడవల్సి వస్తోంది. ఒకే ఒక చిన్న పేరాగ్రాఫ్ చదువుతాను. దయచేసి వినండి.

"దీర్ఘకాలంగా కొనసాగుతున్న పోలవరం ప్రాజెక్టుతోపాటు సమస్యలు కూడా అలాగే కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణం కోసం దాదాపు  పదేళ్లుగా భూసేకరణ జరుగుతోంది. అయినా ఇప్పటికి ఒక కొలిక్కిరాక గిరిజనులు కష్టాలు పడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు క్రింద ఉభయ గోదావరి జిల్లాల్లో 380 గ్రామాలు ఖాళీ చేయాల్సి ఉంది. తద్వారా, దాదాపు లక్షన్నర మంది నిర్వాసితులు కానున్నారు. వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. కానీ, ప్రభుత్వం మాత్రం కేవలం ఇప్పటి వరకు 205 ఆవాస పునరావాసాలు మాత్రమే ముంపుకు గురి అవుతున్నాయని ప్రకటించింది. దీంతో మిగిలిన ప్రాంతాలకు పరిహారం అందే వీలుండదు. కొత్తగా వచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పక్కా గృహాలు నిర్మించాలి, పరిహారం చెల్లించాలి, అర ఎకరా  నుండి  (ఆరు) ఎకరాల వరకు భూమి ఇవ్వాలి. యేడాది కాలం పాటు జీవనభృతి చెల్లించాలి. 18 యేళ్లు నిండిన ఆడపిల్లలకు పెళ్లి ఖర్చుల క్రింద కొంత

మొత్తం చెల్లించాలి. కానీ, అవేమి పోలవరం ముంపు గ్రామాల్లో జరగడంలేదన్నది అంతే వాస్తవంగా అక్కడ జరిగే ధర్నాలు మనకు నిరూపిస్తున్నాయి".

కాబట్టి మేమేదో ఈ టాపిక్ సభలో లేవనెత్తితే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకమని దయచేసి మమ్మల్ని ముద్రవేసే కార్యక్రమం మానేసి, నిజంగానే అక్కడ ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి, నిర్వాసితులను confidence లోకి తీసుకుని, వాళ్లకు అవసరమైతే, ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్యాకేజీని యుద్ధప్రాతిపదికన నిర్వాసితులకు అందే విధంగా చేస్తూ, ఆ తరువాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టినట్లైతే, అందరి ఆశీస్సులుంటాయి. దయచేసి, my request to you is, అక్కడ జరుగుతున్న పరిణామాలను కొట్టేయకుండా, జరుగుతోన్న వాస్తవాలను గమనించవల్సిందిగా కోరుతున్నాం.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా...........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్): అధ్యక్షా......

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు, one minute. Yes, బుచ్చయ్య చౌదరి గారు........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్): అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యతకల్గిన ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు. ఈమధ్యే నేను కూడా అక్కడకు వెళ్లి చూసి వచ్చాను. ఎందుకంటే, ఆ నిర్వాసితులు ఎక్కడైతే ఉన్నారో, వాళ్లకు ప్రభుత్వం తరఫున వాస్తవంగానే పరిహారం చెల్లింపు విషయంలో న్యాయం జరుగుతుందా, లేక మధ్య దళారీలెవరైనా అందులో ప్రవేశిస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకుందామని నేను ప్రాజెక్టు ముంపు గ్రామాలకు వెళ్లి చూడటం జరిగింది. అయితే, గత ప్రభుత్వ కాలంలో నిర్వాసితులకు రెండు నుంచి రెండున్నర లక్షల రూపాయలకు మించి పరిహారం చెల్లించలేదు. అక్కడ వారు ఆ విషయాన్ని చెప్పడం జరిగింది. ఈమధ్యకాలంలో కొత్తగా వచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం కోసం భూమి ఇచ్చిన వారు చెప్పారు. నిన్ననే మూడు గ్రామాల ప్రజలు ఖాళీ చేశారు. బహుశా ఆ విషయం మంత్రి గారి దృష్టికి వచ్చి ఉంటుంది.

గ్రామాలను వదిలి వెళ్లడానికి ప్రజలు సిద్ధమే గానీ, గతంలో మాకు ఆయా ప్రభుత్వాలు రెండు, రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే నష్టపరిహారం క్రింద చెల్లించడం జరిగింది, ప్రస్తుతం కొత్తగా వచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం రూ.14 నుంచి 15 లక్షల వరకు నష్టపరిహారం క్రింద చెల్లించాలని

కోరుతున్నారు. కొంతవరకు అలాగే చేస్తున్నారు.  కాకపోతే, కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన కొంత మంది నాయకులు అక్కడకు వెళ్లి ప్రజలను రెచ్చగొడుతున్నారు.  మీరు గ్రామాలు ఖాళీ చేయొద్దు, రూ.14లక్షల పరిహారం కూడా సరిపోదనే విధంగా కొంతమంది నాయకులు ప్రజలను రెచ్చగొడుతున్నారు. మొన్నటి దాకా రూ.50-60 వేలు కూడా విలువ చేయని భూముల విషయంలో ప్రభుత్వం రేటును పెంచి నష్టపరిహారం చెల్లిస్తోంది. ఆ విషయంలో వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు పోలవరం మాజీ శాసనసభ్యులు శ్రీ బాలరాజు గారు అక్కడకు వెళ్లడం జరిగింది. గ్రామాలను ఖాళీ చేయొద్దని అక్కడ ప్రజలను వారు రెచ్చగొడుతున్నారు. అలాగే, కొన్ని వామపక్ష భావాలు కల్గిన నాయకులు  కూడా అక్కడకు వెళ్లి ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందా?  ఈ విషయంలో చర్యలు చేపట్టాల్సి ఉంది. ఎందుకంటే, కొత్త భూసేకరణ చట్టం అమలులోకి వచ్చిన తరువాత, నష్టపరిహారం ఎక్కువగానే చెల్లించే అవకాశం ఉంది. అందుకనే, ప్రాజెక్టు అంచనా  కాస్ట్ రూ. 30 వేల కోట్లకు వెళ్లింది. మళ్లీ వాళ్లే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటారు. రూ. 30 వేల కోట్లకు ఎందుకు అంచనా వ్యయం పోయింది?  Land Acquisition విషయం వల్లే ప్రాజెక్టు కాస్ట్ పెరిగిన విషయం తమ దృష్టిలో ఉందా?  సభ దృష్టికి తెలియజేస్తారా అని తమ ద్వారా మంత్రి గారిని  కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:  మినిస్టర్ గారు.......

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టుగా గతంలో నిర్వాసితులకు పాత భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం రూ. 1.50 లక్షలు నష్టపరిహారం క్రింద ఇచ్చిన దరిమిలా  మధ్య దళారీలు కూడా ఆ సొమ్మును తిని, డ్యామ్ సైట్‌లో ఉన్న ఏడు ముంపు గ్రామాలను కూడా దశాబ్ద కాలంపాటు  గత ప్రభుత్వం ఖాళీ చేయించలేదు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గౌరవ ముఖ్యమంత్రి గారు కేబినెట్‌ను తీసుకువెళ్లి సుమారు రూ.119.00 కోట్లు, వెస్ట్ గోదావరి జిల్లాలో రూ.65.00కోట్లు, ఈస్ట్ గోదావరి జిల్లాలో రూ. 54.00కోట్లు, ఎవరైతే ఆ టైమ్‌లో చిన్న  వయస్సు ఆడపిల్లలున్నారో,  వాళ్లు ఈనాడు పెళ్లీడుకొచ్చారు. మళ్లీ వాళ్లందరికి కూడా మానవతా దృక్పథంతో రూ.5.00 లక్షలు ఒక్కో కుటుంబానికి ఏదైతే ప్యాకేజీకి తోడుగా ఇచ్చేట్టుగా మొత్తం దగ్గర దగ్గర రూ. 7-9 లక్షల వరకు నిర్వాసిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి పరిహారం  అందే విధంగా ఆయా కుటుంబాలకు సహాయం చేయడం జరుగుతోంది. డ్యామ్ సైట్లో కూడా, నిన్న చేగొండిపల్లి గ్రామాన్ని మా అధికారులు క్లియర్ చేశారు.  పోలవరం మాజీ శాసనసభ్యులు శ్రీ బాలరాజు తదితర నాయకులందరు కూడా  అక్కడకు వెళ్లి నిర్వాసితులను రెచ్చగొట్టి, అక్కడ స్థానిక తహసిల్దార్ తదితర అధికారుల మీద దాడి చేయబోతే పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదై,  ఎఫ్.ఐ.ఆర్.లు కూడా ఫైల్ చేయడం జరిగింది. పోలవరం

పోలీస్ స్టేషన్‌లో F.I.R.No.38/2016 గా నమోదైంది. డ్యామ్ సైట్‌లో వాళ్లు అన్న మాటలివి. ఎంత బాధాకరమంటే, "మీరు గ్రామాలను ఖాళీ చేయొద్దు, మీరు గ్రామాలను ఖాళీ చేయించడాన్ని మేం ఒప్పుకోం. కాదంటే, మీరు ఉద్యోగం ఎలా చేస్తారో చూస్తాం".

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (చంద్రగిరి): వాళ్ల ప్రభుత్వం వ్రాసుకున్న ఎఫ్.ఐ.ఆర్. అది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, వాళ్లు అన్న మాటలు వింటుంటే, చాలా బాధాకరం అవుతోంది. పోలవరం డ్యామ్ అన్నది కోట్లాది మంది తెలుగు ప్రజలందరం కూడా ఆకాంక్షించేది. ఆ ప్రాజెక్టు ద్వారా 300 టి.ఎం.సి.లకు పైగా మన అవసరాలకు నీటిని వాడుకునే అదృష్టం ఉంది. 190 టి.ఎం.సి.ల నీటిని నిల్వచేసుకునే అదృష్టం కూడా ఉంది. మరో 80 టి.ఎం.సి.ల నీటిని గ్రావిటీతో తెచ్చుకునే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టు ఒక బహుళార్ధసాధక ప్రాజెక్టు. డ్యామ్ సైట్‌లోని గ్రామాల ప్రజలను ఖాళీ చేయించకుండా ఉండేందుకు గాను వై.ఎస్.ఆర్.సి.పి.కి చెందిన పోలవరం మాజీ శాసనసభ్యులు శ్రీ టి.బాలరాజు గారు మరియు వారి పార్టీకి చెందిన మరికొంత మంది నాయకులు ఆయా గ్రామాలకు వెళ్లి అక్కడ అడ్డం పడితే, మా అధికారులను వారం రోజుల పాటు ఆయా గ్రామాల్లో ఉంచి, గ్రామస్థులను మా అధికారులు బతిమలాడి, వాళ్లకు బట్టలు పెట్టి, స్వీట్లు ఇప్పించి నిన్న చేగొండిపల్లి గ్రామాన్ని కూడా మా అధికారులు ఖాళీ చేయించారు. డ్యామ్ సైట్లో ఇంకా రెండు గ్రామాలున్నాయి. పైడిపాక మరియు రామయ్యపేట గ్రామాలు వెస్ట్ గోదావరి జిల్లాకు సంబంధించినవి ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలకు కూడా నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఎందుకంటే, వత్తిడి చేయడమో, బలవంతంగా గ్రామాలను ఖాళీ చేయించడమో గాకుండా ఇలా డ్యామ్ సైట్లోకి జర్మనీ మరియు అమెరికా వంటి దేశాల నుంచి అధునాతన యంత్రాలు వచ్చాయని, డయాఫ్రమ్ వాల్ పనులు జరుగుతున్నాయని, 1941వ సంవత్సరంలో శ్రీరామపాద సాగర్ ప్రాజెక్టుగా బ్రిటీష్ ప్రభుత్వం ఎప్పుడో మద్రాస్ గవర్నమెంట్‌లో ప్రారంభమైన ఆ డయాఫ్రమ్ వాల్ పనులు మళ్లీ ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా డయాఫ్రమ్ వాల్ పనులు ఇవాళ గోదావరి గర్భంలో 110 మీటర్లు, 330 అడుగుల లోతు వరకు భారీ యంత్రాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రాజెక్టు పనులు ముందుకు జరుగుతున్నాయని చెప్పి మీ ద్వారా, సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ వారంలో పోలవరం వెళ్తున్నారు. స్వయంగా ప్రాజెక్టు పనులను పర్యవేక్షించడానికి వారు వెళ్లేందుకు పూనుకున్నారు. ఇవాళ నిర్వాసితుల పట్ల, వారి సంక్షేమం పట్ల పూర్తిగా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పేద గిరిజనులు కూడా నిర్వాసితుల్లో ఉన్నారు. వాళ్లకు ఇవాళ మార్కెట్ వాల్యు ఏదైతే ఉందో, అంతకు మూడు రెట్లు పెంచి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తోంది. Land to land ఇవాళ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు కూడా భూమికి భూమిని కూడా ఇచ్చే కార్యక్రమానికి గవర్నమెంట్ శ్రీకారం చుట్టింది. ఏదో ఉమా గారు చెబితే రాజకీయమవుతుందనే ఉద్దేశంతో మొన్నీమధ్యే విజయవాడ నుంచి మీడియా మిత్రులను మొత్తాన్ని పోలవరం ప్రాజెక్టు దగ్గరకు తీసుకువెళ్లాను. ఆర్ అండ్ ఆర్ క్రింద మనం నిర్మించే హౌసెస్‌ను చూసి, ఆ నిర్వాసితులతో మాట్లాడి, ఆ సందర్భంగా వాళ్లు మాట్లాడిన మాటలు కూడా మీడియా మిత్రులు రాష్ట్ర ప్రజలకు ప్రసార మాధ్యమాల ద్వారా తెలియజేశారు. నిర్వాసిత గ్రామాల్లో ఇవాళ ప్రభుత్వం పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం చేపట్టడం, ఆయా గ్రామాల్లో స్కూల్స్ గానీ, అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటుచేయడం గానీ, వారికి కావల్సిన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండటం, ఆ కోవలో ప్రభుత్వం తరఫున ఇచ్చే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గానీ, Land to land లో గానీ, భూసేకరణలో గానీ పూర్తి న్యాయం చేయడం జరుగుతోంది. ఎక్కడ ఎటువంటి వివక్ష లేకుండా, ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. గతంలో నిర్వాసితులకు ఇచ్చిన రూ. 1,50,000/- లకు సంబంధించి కూడా మధ్య దళారీలు యాభై వేలు, డెబ్బై వేల రూపాయలు తినేసి పేద గిరిజనులకిచ్చే నష్టపరిహారాన్ని కూడా దోచేసిన సంఘటనలున్నాయి. ఇది వాస్తవం. పేద ఎస్సీ, ఎస్టీ సోదరులకిచ్చే ప్రభుత్వ నష్టపరిహారం సక్రమంగా అందకపోవడం వల్లే, మధ్య దళారీలు దోచుకోవడం వల్లే డ్యామ్ సైట్‌ను పది సంవత్సరాల కాలం నుంచి ఆయా గ్రామాల ప్రజలు ఖాళీ చేయడం లేదు. ఆ వాస్తవాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకుని, మనం మానవతా దృక్పథంతో నిర్వాసితులకు సహాయం చేయాలి, కేబినెట్‌ను తీసుకువెళ్లి, మళ్లీ పరిహారం క్రింద రూ.119.00 కోట్లు ఇచ్చి, నిర్వాసితులకు నచ్చజెప్పి, గ్రామాలను ఖాళీ చేయించడం జరిగింది. ఇవాళ డ్యామ్ సైట్లో రోజుకు లక్ష క్యూబిక్ మీటర్ల పనులను నిర్వహించడం జరుగుతోంది. అదే ఆ రెండు పైడిపాక మరియు రామయ్యపేట గ్రామాల ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి గ్రామాలను ఖాళీ చేస్తే, రెండు లక్షల క్యూబిక్ మీటర్ల పనులను చేపట్టే అవకాశం ఉంది. అదే విధంగా ఇవాళ డ్యామ్ సైట్లో జరుగుతున్న డయాఫ్రమ్ వాల్ పనులను కూడా వేగవంతం చేయవచ్చు. కచ్చితంగా గౌరవ సభ్యులు చెప్పినవన్నీ కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధకనబరచి, ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి కూడా ప్రాజెక్టు పనులకు సంబంధించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియపర్చడం జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా పరిగణించడమే గాకుండా ప్రాజెక్టు పనులకు గాను సహాయ

సహకారాలు అందించాల్సి ఉంది కాబట్టి సదరు అంశాలను భారత ప్రధానమంత్రి గారి దృష్టికి, కేంద్ర ఆర్థిక శాఖామాత్యుల దృష్టికి మరియు కేంద్ర జలవనరుల శాఖామంత్రి శ్రీమతి ఉమాభారతి గారి దృష్టికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు వాస్తవాలను తెలియజేయడం జరుగుతోంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ డిపార్ట్‌మెంట్ గానీ, జలవనరుల నిర్వహణ శాఖ గానీ, సంబంధిత మంత్రిగా నేను కూడా పూర్తి బాధ్యత తీసుకుని నిర్వాసితులకు ఎక్కడ కూడా ఎటువంటి అన్యాయం జరగకుండా, మధ్యదళారీలు లేకుండా, వాళ్లకు పరిహారం క్రింద ప్రభుత్వం నుంచి చేరాల్సిన సొమ్మంతా కూడా వారికి చేరేట్టుగా చూసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కూడా కట్టుబడి ఉంటుంది.

**9.30AM, (4)**

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నం.2078 (115)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకునికి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ ప్రతిపక్ష సభ్యులు తమ స్థానం నుండి లేచారు. )

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నిజంగా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అక్కడ గ్రామాల పరిస్థితి ఎలా ఉందంటే, నీళ్లు కట్ చేశారు, కరెంట్ కట్ చేశారు, బడి మూత పడింది. వైద్యులను రానివ్వరు. సంక్షేమ కార్యక్రమాలు ఏవీ కూడా ఆ గ్రామాలలో జరగడం లేదు.

రామయ్యపేట, పైడిపాట, సింగన్నపల్లి, చేగొండిపల్లి గ్రామాలను ఖాళీ చేయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా చేగొండిపల్లి గ్రామాన్ని వెంటనే ఖాళీ చేయాలని రెండు నెలలుగా వత్తిడి తీసుకువస్తున్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ అమలులో భాగంగా చేగొండిపల్లి భూమిలేని కుటుంబాలకు రూ.1.70వేలు ఉన్న వారికి, భూమితోపాటు మరోచోట రూ.1.30వేలు అందజేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రతికుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి, రూ.3.15లక్షలతో ఇళ్లు నిర్మిస్తామన్నారు. 18సంవత్సరాలు వయసు నిండిన యువతులకు రూ.5.95లక్షలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం పునరావాస ప్రాంతాల్లో కనిపిస్తున్న సౌకర్యాలపై అసంతృప్తితో చేగొండిపల్లి గ్రామంలో సుమారుగా 110 గిరిజన కుటుంబాలు ఇప్పటి వరకు ఖాళీ చేసేందుకు ససేమిరా అంటున్నారు.

జరుగుతున్నది ఇది. అక్కడ వీరు అడుగుతున్నదేమంటే, మొన్న మనం పట్టిసీమ చూశాం. పట్టిసీమలో ప్రాజెక్టు కోసం ఎకరాకు రూ.20,00,000/-చొప్పున రైతులకు నష్ట పరిహారం అందించిన పరిస్థితి చూశాం. ఏ ప్రాజెక్టుకు అయినా కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ కింద మనం ఇచ్చే మొత్తం Less than 2 percent, Less than 3 percent. 2, 3 శాతం మొత్తాల చెల్లింపులతో ప్రాజెక్టు వ్యయం విపరీతం పెరిగిపోయి ఏవేవో జరిగిపోతాయి అని అనుకోవల్సిన అవసరం లేదు. ఎందుకంటే, మొత్తం ప్రాజెక్టు వ్యయంలో ఆర్అండ్ఆర్ కింద ఇచ్చేది లెక్కేసుకుంటే, ప్రాజెక్టు వ్యయంలో Less than 5 percent కన్నా ఎక్కువ ఉండదు.

అటువంటప్పుడు ఆపేదవాళ్లను నిజంగానే సంతృప్తి పరుద్దాం. వాళ్లకు 2013వ సంవత్సరానికి సంబంధించి వారు అడుగుతున్న తాజా భూసేకరణ చట్టాన్ని అమలు చేయండి. వారేదైతే కోరుకుంటున్నారో అదే అమలు చేయడంలో తప్పేముంది? వాళ్లకేమి ప్యాకేజీలు అందలేదు. వాళ్లు తీసుకోలేదు. ఆ సమయంలో ఇచ్చిన ప్యాకేజెస్ వాళ్లు తీసుకోలేదు కాబట్టి వాళ్లు ఈనాడున్న పరిస్థితుల ప్రకారం, తాజా చట్టం ప్రకారం, ప్యాకేజెస్ వారు అడగడంలో తప్పేముంది? తాజా చట్టం ప్రకారం ఇవ్వండి ఇచ్చి వాళ్లకు మేలు చేయండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : పాపం ఆరోజు పేద గిరిజనులకు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. లక్షన్నర ఇచ్చినట్లుగా బలవంతంగా సంతకాలు చేయించుకొని మధ్యలో దళారులు డబ్బులు తినేస్తే... పాత పేపర్లు చదివారు.. మా త్యాగాలతో ఈ రాష్ట్రప్రజలు, రైతులు బాగుపడాలి, ప్రాజెక్టులు కట్టాలి అని చేగొండిపల్లి గ్రామం ఖాళీ చేసింది. చేగొండిపల్లి గ్రామం ఆనందంగా బయటకు వచ్చారు. పాత సాక్షి పేపర్స్‌లో చదివిన విషయాలపై నేను మాట్లాడలేను.

అధ్యక్షా. ఇంకా పైడిపాక, రామయ్యపేట రెండు గ్రామాలు కూడా పోలవరం డ్యామ్ నిర్మాణం కింద ముంపుకు గురవుతున్న పరిస్థితుల్లో ఆ ప్రాంతంలోని 340 కుటుంబాలకు నచ్చచెబుతున్నాం. బలవంతంగా ఖాళీ చేయించడం లేదు. ఆరెండు గ్రామాలు కూడా వస్తే డ్యామ్ పనులు రెట్టింపుతో చేసుకోవచ్చు. ఇళ్లు కట్టించి, నిర్వాసితులకు ఇళ్లు చూపించి, సహకరించమని కోరుతున్నాం. గతంలో వాళ్లకు అన్యాయం చేశారు కాబట్టి, వారితో సంతకాలు పెట్టించుకొని పరిహారం ఇవ్వలేదు కాబట్టి వాళ్లకు ఉన్న ఆడపిల్లలు పెద్దవారయ్యారు కాబట్టి వారందరికి రూ.5.00లక్షలు చొప్పున రూ.119కోట్లు

ఇస్తున్నాం. విషయాన్ని క్యాబినెట్  దృష్టికి తీసుకెళ్లాం, దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శ్రద్ధ చూపుతున్నారు. తాజా చట్టం ప్రకారం మార్కెట్ విలువకు మూడింతల  ఖరీదుతో భూములు కొనుగోలు చేసి నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తాం.

గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ మానవతా దృక్పథంతో  చేస్తాం. గౌరవ ముఖ్యమంత్రి గారు డ్యామ్ స్థలంలోని నిర్వాసితులెవ్వరూ బాధపడకూడదు, మధ్య దళారులకు రూపాయి కూడా అందకూడదు నిజాయితీగా పనిచేయాల్సిందిగా రెండు జిల్లాల కలెక్టర్లుకు ఆదేశాలు ఇచ్చారు. నేనే స్వయంగా బాధ్యత తీసుకొని పోలవరం డ్యామ్ నిర్మాణం ఎంత ముఖ్యమో ఆపేద నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకోకుండా, బాధపడకుండా, ఆనందంగా, ఉండేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని సభద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ప్రశ్న నంబరు 2078

**ప్రశ్న నంబరు ః 2078 (115)**

సభ్యులు శ్రీ వి.ప్రభాకర్ చౌదరి

**గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?**

అ) రాష్ట్రంలో ప్రత్యేక దర్యాప్తు కోసం సిఐడికి అప్పగించిన వివిధ కేసులలో దర్యాప్తు సాధించిన ప్రగతి వివరాలుః

ఆ) అనంతపురంలోని మిస్సమ్మ బంగ్లా కేసు దర్యాప్తులో మితిమీరిన జాప్యం జరుగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

ఇ ) సదరు కేసు దర్యాప్తును వేగవంతం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

**ఉప-ముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు ) శ్రీ ఎన్.చినరాజప్ప ః**

అ ) సిఐడి దర్యాప్తులో ఉన్న కేసులు.

| 01 -01-2015 నాటికి కేసులు | నమోదైన కేసులు మరియు 2015 లో సిఐడి స్వాధీనం చేసుకున్న కేసులు | 2015లో పరిష్కరించినవి | 31-12-2015 నాటికి దర్యాప్తులో ఉన్నవి. |
|---|---|---|---|
| 352 | 115 | 72 | 395 |

ఆ అండ్ ఇ )

అనంతపురంలోని మిస్సమ్మ బంగ్లా కేసులో దర్యాప్తు దాదాపుగా పూర్తి కావచ్చింది. 2016 మార్చి చివరి నాటికి పూర్తి కావచ్చని ఆశించడమయింది.

మిస్టర్ స్పీకర్ ః ప్రభాకర్ చౌదరి గారూ..

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్) ః నమస్కారం అధ్యక్షా, రాష్ట్రంలో సిఐడీ కేసులు ఏవైతే ఉన్నాయో అగ్రిగోల్డ్, అభయాగోల్డ్, అక్షయగోల్డ్ వంటి కోట్లాది రూపాయల ఆకర్షణీయ ప్రకటనలు ఇచ్చి ప్రభుత్వానికి ఒక సవాల్‌గా మారిన వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారి వ్యక్తిగత ఆస్తులను, సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకొని బాధితులకు ఇవ్వాలనే ఏదైతే ప్రయత్నం చేస్తున్నారో అందుకు అభినందిస్తున్నాను. ఖాతాదార్లు కావచ్చు, ఏజెంట్స్ కావచ్చు వారేదైతే కోల్పోయారో వారికి తిరిగి అందివ్వాలని వారిపట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్సమ్మ బంగ్లా క్రిష్టియన్ మతానికి సంబంధించిన, నిరుపేదలు, దళితులకు సంబంధించిన రూ.200కోట్లు ఆస్తులకు. 1910 మరియు 1936వ సంవత్సరంలో అనంతపురం నగరంలో London Missionary Society అనే సొసైటీ ఉండగా, లూయిస్ క్రిస్టలీప్ అనే వారిని ఏజెంట్ ఉంచి ఆమెద్వారా 26ఎకరాలా 14సెంట్స్ తీసుకోవడం జరిగింది.

MR.SPEAKER ః Chowdary garu.. అంత Long History Question లో తీసుకుంటే కష్టం. you cannot narrate the entire story …please come to the point.

శ్రీ వి. ప్రభాకర చౌదరి : ఆ ఆస్తిలో ప్రభుత్వ ఆసుపత్రి కిందకు కొంత తీసుకొన్న తరువాత, మధ్యలో CSIT అనే ఒక trust వచ్చింది. అక్కడ 1965వ సంవత్సరం నుండి చాలామంది అక్కడ నిరుపేదలు గుడిసెలతో ఉన్నారు. Heritage Buildings కొన్ని ఉన్నాయి. రాజకీయ నాయకులు కొంతమంది జోక్యం చేసుకొని, నలుగురు దొంగల కథ తరహాలో CSIT కి సంబంధం లేకపోయినా కూడా ఇది ఎకరం రూ.1కోటి కన్నా ఎక్కువ ఉండదు అని. ఆవును ఎవరో తీసుకుపోతుంటే మేక మేక అని చెప్పి నమ్మించి మోసం చేసిన తరహాలో...CSIT కి ఆ ఆస్తి ఎలా వచ్చిందో తెలియదు. కాని వాళ్ల ఎకరం రూ.1.00కోటికి అమ్మమని Resolution Pass చేశారు. అందులో LMS Property ఏదైతే ఉందో అది రిజర్వుబ్యాంక్ FERA కింద ఉంది.

అది 07-10-1974వ సంవత్సరంలో Foreign Regulation Act కింద Mortgage భారతదేశంలో రాష్ట్రాల్లోని ఆస్తులను రెగ్యులరైజ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఒక రాజకీయ కుటుంబం జలయజ్ఞంలో కాంట్రాక్టరు, పైగా మా నియోజకవర్గంలోనే శాసనసభ్యులు. అప్పటి ప్రభుత్వంపై వత్తిడి పెంచి 7.50ఎకరాలు కోటి రూపాయలతో తేది, 22-09-2000లో పెండింగ్ రిజిస్ట్రేషన్ చేశారు. కమ్యూనిస్టులు, వామపక్షాలు, నిరుపేదలు పెద్దఎత్తున గొడవలు చేస్తూ రోడ్‌పైకి వస్తే, రూ.9.00కోట్లు స్టాంప్ డ్యూటీ కడుతామనిచెప్పి స్టాంప్ డ్యూటీ కాట్టారు. ఇచ్చిన Resolution లో కూడా ఎకరామాత్రం అమ్మమని CSIT ద్వారా ఇస్తే, అది కాకుండా 7.50ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసిన విషయాన్ని తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

**9.40 am (5)**

దీనికి కారణం ఏమంటే అధ్యక్షా, అక్కడ అధికారం ఉంది. పోలీసులను అడ్డం పెట్టి, రాత్రికి రాత్రే అక్కడి నిరుపేదలందర్నీ కూడా దౌర్జన్యంగా ఖాళీ చేయించడానికి ప్రయత్నం చేస్తే, ఆ భవనాలన్నీ పడగొట్టి కొంత భాగాన్ని ఆక్రమించుకున్నారు. ఆక్రమించిన తర్వాత ఈ CSI వాళ్లు, ఏమిచ్చారంటే అధ్యక్షా, దాంట్లో క్లియర్‌గా Further, he informed the Committee that a Member of Parliament from Congress Party from Cuddapah Constituency, who is also a spokesman in Andhra Pradesh State Assembly is willing to help the Daises. అంటే మధ్యలో Daises అనేది ఒకటి ఉంది. దీంట్లో CSI Report of that, the stage it is difficult to evict these people from this land and only, through Politicians it can be done. The two politicians are ready to help the daises to evict these people from this land. అంటే రాజకీయనాయకులు కడప పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభలో ఆనాడు అధికారంలో పార్లమెంట్‌లో ఉన్న అతను, అదేవిధంగా ఇద్దరు రాజకీయ నాయకులు కూడా ఖాళీ చేయించడానికి సహాయం చేస్తారు కాబట్టి ఇచ్చామని చెప్పారు.

నేను మీద్వారా ఒకటే అడుగుతున్నాను. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రతినిధిగా ప్రజల యొక్క ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల మీద, ప్రభుత్వాల మీద ఉంది. ఆ విధంగా కాకుండా " కంచే చేను మేసే చందంగా " ఆ ఆస్తిని అప్పనంగా కాజేసిన విషయాన్ని మీద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. దురదృష్టం ఏంటంటే, ఈ ప్రశ్నలో ప్రభుత్వం, అదేవిధంగా గౌరవ మంత్రివర్యులు కూడా జోక్యం చేసుకోవాలి. ఎందుకంటే CID లో దర్యాప్తు కొనసాగుతోంది. ఏ ప్రశ్న వేసినా కూడా, దీంట్లో ప్రభుత్వాన్ని ఒత్తిడి పెట్టే పరిస్థితి ఉంది. కాని దీంట్లో ప్రతిపక్ష నాయకుడు కూడా జోక్యం చేసుకోవల్సిందిగా మీద్వారా అభ్యర్థిస్తున్నాను. దానికి కారణం ఏమంటే, వైఎస్సార్ సిపి అధినేత, గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. విజయమ్మగారు.. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి సభలో లేనివారి గురించి మాట్లాడుతున్నారని అన్నారు) దేవుడు ఒక్కడే అందరికీ. ఏసుక్రీస్తు కావొచ్చు, అల్లా కావొచ్చు, రాముడు కావొచ్చు. ఆమె బైబిల్ పట్టుకొని నిజంగా, ఆమె ఎక్కడికైనా బైబిల్ తీసుకొని పోతే నేను కూడా అభిమానించాను. ఎందుకంటే క్రిస్టియన్ మతం మీద దైవ భక్తి కలిగిన వ్యక్తిని, నిజంగా ఒప్పుకోవాలి. కానీ, ఈ పరిస్థితిలో క్రిస్టియన్ మతానికి సంబంధించిన ఆ ఆస్తిని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసనసభ్యుడు మళ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలో రాజీనామా చేసిన వ్యక్తి, ఉమ్మడి కుటుంబంలో ఆస్తిని కాజేస్తే, మరి వాళ్లమీద ఏమైనా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉండాలి కదా! ఇదే సభలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు 2007వ సంవత్సరంలో ఒకటే ప్రకటన చేశారు. ఆరోజు వామపక్ష మాజీ శాసనసభ్యులు రామకృష్ణగారు అడిగితే ఇది ప్రజలకు అప్పజెప్తామని చెప్పారు. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి సభలో లేనివారి గురించి మాట్లాడుతున్నారని అన్నారు) అంటే తండ్రి, తల్లి యొక్క ఆశయాలకు అనుగుణంగా, నేను జగన్మోహన్‌రెడ్డిగారిని దుర్భాషలు ఆడటం లేదు, Un-Parliamentary వాడటం లేదు. నేను ముకిళిత హస్తాలతో ప్రతిపక్ష నాయకుడ్ని ప్రాధేయపడుతున్నాను. రూ.200 కోట్ల విలువ చేసే ఆస్తిని ప్రజల కోసం, మీ పార్టీ వ్యక్తిని పిలిపించైనా సరే, ఆ స్థలం ప్రజలకు అప్పజెప్పాలని మీద్వారా జగన్మోహన్‌రెడ్డిగారిని అడుగుతున్నాను. దయచేసి మంత్రిగారు ఈ విషయంలో జోక్యం చేసుకొని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కూడా జోక్యం చేసుకొని ఈవిధమైన ఆస్తి ఏదైతే ఉందో అది అన్యాక్రాంతం కాకుండా, దురాక్రమణ చేయబడినటువంటి, దౌర్జన్యంతో అధికార దుర్వినియోగంతో సాధించుకున్న, ఆక్రమించుకున్న ఆస్తిని వ్యక్తిగతంగా కుటుంబానికి ఉపయోగపడకుండా, ప్రజలకు ఉపయోగపడాలి. క్రిస్టియన్ మత సంస్థలకు ఉపయోగపడాలనేది నా అభిప్రాయం, నా ఆవేదన, దానిమీద స్పందిస్తే బాగుంటుంది.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ తోట త్రిమూర్తులు మరియు శ్రీ బి.కె.పార్థసారథి గారు మైకు లేకుండా మాట్లాడుతూ దీనిమీద జగన్మోహన్‌రెడ్డిగారు స్పందించాలని అన్నారు)

మిస్టర్ స్పీకర్ః సూర్యనారాయణ గారు.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, అనంతపురం పట్టణం నడిబొడ్డున మిస్సమ్మ బంగ్లా అని దాదాపు 7 ఎకరాల 75 సెంట్లు ఉంది. అందులో 60, 70 సంవత్సరాల నుంచి దాదాపు 500 కుటుంబాలు గుడిసెలు, చిన్న చిన్న షెడ్లు వేసుకొని ఉన్నారు. గత ప్రభుత్వంలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వాళ్ల శాసనసభ్యులు ఆరోజు దాదాపు 300 గుడిసెలను నిర్ధాక్షిణ్యంగా కూల్చేయడం జరిగింది. వాళ్లు పూర్తిగా నడిరోడ్డు మీద పడ్డారు. ఆరోజు తెలుగుదేశం పార్టీ, వామ పక్షాలు కూడా పూర్తిగా రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేయడం జరిగింది. అప్పటితో ఆపి, దానిని handover చేసుకోవాలని ప్రయత్నం చేశారు. అది ఈరోజు అనంతపురం హాస్పిటల్‌కు పక్కనే ఉంది. ఆ భూమి మెడికల్ కాలేజ్‌కు కూడా అవసరం అవుతుంది. ఎందుకంటే ఆ భూమి దాదాపు రూ.200 కోట్లు విలువ చేస్తుంది. ఈరోజు నిర్ధాక్షిణ్యంగా ఆ భూమిని ఆక్రమించుకొని handover చేసుకొంటున్నారు. కాబట్టి, దయచేసి ప్రజలకు మేలు జరగాలంటే, తప్పకుండా ఆ భూమి ప్రభుత్వానికే కావాలి. అది కూడా మన గౌరవ సభ్యులు శ్రీ వి. ప్రభాకర్ చౌదరిగారు చెప్పినట్లు దొంగ రిజిస్ట్రేషన్‌తో, ఎకరా మాత్రమే వాళ్లకు అమ్మే హక్కు ఉంటే, 7 ఎకరాల 75 సెంట్లు కూడా అమ్మేసి, ఈరోజు దానిని పూర్తిగా దౌర్జన్యంగా ఆక్రమించుకోవడం జరిగింది. ఎందుకంటే ఆరోజు రాజశేఖరరెడ్డిగారి హయాంలోనే పూర్తిగా అది ఆక్రమించుకున్నారు. కాబట్టి, దయచేసి ఈరోజైనా అనంతపురం పట్టణ ప్రజలకు మేలు జరగాలంటే తప్పకుండా, అది ప్రభుత్వం handover చేసుకుని, దాంట్లో 400, 500 గుడిసెలు ఏవైతే ఉన్నాయో, వారికి తప్పకుండా పట్టాలు ఇవ్వాలని, ఎందుకంటే వాళ్లు అక్కడ 60, 70 సంవత్సరాల నుంచి ఉన్నారు, కాబట్టి వాళ్లకి పట్టాలు ఇవ్వాలని కోరుకొంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః శ్రీకాంత్‌రెడ్డిగారు.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి) : అధ్యక్షా, పదే పదే రాజశేఖరరెడ్డిగారి హయాంలో అది చేశారు, ఇది చేశారు  అనడం బాగా లేదు. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ బి.కె. పార్థసారథిగారు అది వాస్తవం కాదా అని అన్నారు)  (సభ్యులు శ్రీ బి.కె. పార్థసారథిని ఉద్దేశించి) విను అబ్బా.  విను ఎందుకంత ఆవేశపడతావు?

MR.SPEAKER: OK. please.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డిః అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారి హయాంలో అది చేశారు అన్నటువంటి మాటలు మాట్లాడుతున్నారు.  ఈరోజు అది న్యాయస్థానం పరిధిలో ఉందని వాళ్లకి తెలుసు.  సభలో లేని వాళ్లపైన బురద జల్లే కార్యక్రమం చేసి మాకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు.  ఒక్క అంశం సర్.  ఈరోజు అధికార పక్షం వాళ్లు కోరారు కదా సర్,  Enquiry చేయండి.  నిజనిజాలు బయట పెట్టండి. దోషులు ఎవరున్నా  శిక్షించండని చెప్పగలుగుతాము గాని, లేని వాళ్లపైన, లేని దానిపైన బురద జల్లే కార్యక్రమం చేయడం మంచిది కాదు. అదే రకంగా స్పీకర్ సర్,  ఒక్క నిమిషం. ఈరోజు బద్వేల్ పట్టణంలో తీసుకోండి, లేకపోతే కోడూరు పట్టణంలో తీసుకోండి, ఏరకంగా అధికార పార్టీ కార్యకర్తలు మిషనరీలకు సంబంధించిన ల్యాండ్స్ పైన దురాక్రమణలు చేస్తున్నారో ఒక్కసారి అవి కూడా గమనించుకోమని చెబుతున్నాం సర్.  ఇందులో ఏదైనా తప్పుంటే చర్యలు తీసుకోండి, అంతేగాని, సభలో లేని వాళ్లపైన బురద జల్లే కార్యక్రమం ఎందుకు చేస్తారు సర్ అనవసరంగా...

(ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు  మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః చీఫ్ విప్‌గారు.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం) : సర్, ఇది చాలా ముఖ్యమైన, అతి ఖరీదైన స్థలము కాబట్టి, దయచేసి ప్రతిపక్ష సభ్యులు కూడా రాజకీయ పంతాలకు పోకుండా, ఇది ప్రజల ఆస్తి, పైగా  తర్వాత మైనార్టీ ప్రాపర్టీ  కాబట్టి  ప్రజలకు ఉపయోగపడేటట్లుగా చర్యలు తీసుకోవాలి. నిన్ననే Good-Friday చేసుకున్నారు.  మరి ఏసుక్రీస్తు బోధనలు ఇవన్నీ మనం ప్రజలకు చెప్తుంటాం.  ఒకటి చెప్పి, ఇంకొకటి చెప్పకపోతే ఎలా? అవే స్థలాలు... అదే వర్గానికి సంబంధించిన స్థలాలు వందల కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాలు స్వయంగా వై.ఎస్. కుటుంబ సభ్యుల ప్రమేయంతోనే ఈ దురాక్రమణలు, ఆ కబ్జాలు

జరిగాయని స్పష్టంగా సభ్యులు శ్రీ వి. ప్రభాకర్ చౌదరిగారు చదివి వినిపించారు. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి, శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మరియు శ్రీ కొరముట్ల శ్రీనివాసులు లేచి ఏంటి సర్ ఇది? అని అభ్యంతరం తెలిపారు) కాబట్టి దయచేసి మీరు దీంట్లో పంతాలకు, పట్టింపులకు పోకుండా, ప్రజల ఆస్తి పైగా మైనార్టీల ఆస్తి కనుక ప్రజలకు దక్కేవిధంగా, పదిమందికి ఉపయోగపడే విధంగా, మీరు కూడా సహకరిస్తే ప్రజలు హర్షిస్తారు తప్ప, దీంట్లో వందల కోట్ల ఆస్తులు, మా అనుయాయులు, మమ్మల్ని నమ్ముకున్న వాళ్లు కబ్జా చేయవచ్చు, మేమేమో నీతి వచనాలు పలుకుతాం, ప్రజలందరికీ కూడా చెప్పేది ఒకటి, చేసేదొకటి చేస్తామంటే ఇది కరెక్ట్ కాదు. దయచేసి వాస్తవాలు మాట్లాడండి. ప్రజలకు సంబంధించిన ఆస్తులు వాళ్లకి వచ్చేటట్లుగా, మైనార్టీ హక్కులను కాపాడేవిధంగా మీరు ఆచరణలో చేసి చూపిస్తే నిజంగా మిమ్మల్ని దేవుడు కూడా ఆశీర్వదిస్తాడు. ఒకటి చెప్పి, ఇంకొకటి చేస్తే మంచిది కాదు. పవిత్రమైన శాసనసభలోనైనా నిజాలు చెప్పి, ఆ ఆస్తి ప్రజలకు దక్కేవిధంగా, మంచి కార్యక్రమాలకు ఉపయోగపడేవిధంగా మీరు కూడా సహకరిస్తే బాగుంటుందనేది మీద్వారా నా విజ్ఞప్తి.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఏదో మిస్సమ్మ బంగ్లా అంట, అనంతపురానికి సంబంధించిన విషయమట. (ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు మీకేమీ తెలియదు అని అన్నారు) మీరిచ్చిన క్వశ్చన్‌లో ఉన్న ఆన్సరే నేను చదువుతున్నానబ్బా.. మీరు అడిగిన ప్రశ్న. Whether it has been brought to the notice of the Government that inordinate delay is taking place in the investigation of Missamma Bunglow case in Ananthapuram district, and the measures being taken by the Government to speed up the investigation in the said case? అని మీరు అడిగిన ప్రశ్నకు Investigation is nearing completion in Missamma Bunglow case, ఆన్సర్ మీరు ఇచ్చిందే. In Ananthapuram and is likely to be completed by the end of the March, 2016. మీరంతటు మీరే ప్రశ్నకు జవాబు చెబుతూ, the Investigation is being completed, almost by the end of March, 2016, అంటే, ఈ మార్చి నెలాఖరి లోపే investigation కూడా పూర్తి చేస్తామని మీరే చెప్పారు. మరి investigation చేయించే బాధ్యత మీ చేతుల్లోనే ఉంది కదా? investigation పూర్తి చేస్తున్నామని మీరే చెప్తున్నారు. చెయ్యండి. ఎవరైతే నిజంగానే తప్పులు చేస్తుంటారో దానిమీద యాక్షన్ తీసుకోండి. దీనికి సంబంధించినంతవరకు ఎవరూ కూడా సపోర్ట్ చేసే కార్యక్రమం చేయరు. కాకపోతే నేను ఒకే ఒకటి చెబుతున్నాను.

రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగిందనేది ఇవన్నీ తప్పుడు మాటలు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగిందనే మాట అవాస్తవం. (అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం) ఒక్క నిమిషం. రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగిందన్న మాట, అనంతపురంలో ఏదో మిస్సమ్మ బంగ్లాకు సంబంధించిన ఒక చిన్న దాంట్లో ఎవరో ఏదో occupy చేశారన్న ఒక చిన్న ఆరోపణను తీసుకొని, దానికి రాజశేఖరరెడ్డిగారు కారణమని, అది రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగిందని, ఇంకొకటి, ఇంకొకటి అని చెప్పి దానిని తప్పుదోవ పట్టించే కార్యక్రమం ఎంతవరకు ధర్మం అని నేను అడుగుతున్నాను. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే చప్పట్లు)నిజంగా ఒకటే చెబుతున్నాను. మీ అంతట మీరే CID investigation అయిపోవస్తుందని చెప్తూ ఉన్నారు. CID investigation అయిపోవస్తుందని మీరే చెప్తున్నప్పుడు అయిపోజేయండి. అయిపోజేసి ఎవరైనా అన్యాయం చేసినట్లయితే వాళ్లమీద యాక్షన్ తీసుకోండి. యాక్షన్ తీసుకోమని మేమంతట మేమే చెబుతున్నాం. ఎందుకండీ ఊరకే అనవసరంగా లేని వ్యక్తుల గురించి, చనిపోయిన వ్యక్తుల గురించి, ఈ picture లోకి తీసుకొని వచ్చి, బురద జల్లే కార్యక్రమం చేయడం ఎంతవరకు ధర్మం అని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ వి. ప్రభాకర్ చౌదరిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

MR SPEAKER: Please be brief..

**9.50AM (6)**

శ్రీ వి. ప్రభాకర చౌదరి : అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారిని ఈ సభావేదిక ద్వారా నేను ఒక్కటే అభ్యర్థిస్తున్నాను. మొన్నటిరోజు ఎమ్మెల్యేలో, మంత్రులెవరో రాజధాని ప్రాంతంలో పొలాలు కొన్నారంటే.., అక్కడ అధికార దుర్వినియోగం జరగలేదు, భయపెట్టలేదు, దౌర్జన్యంగా లాక్కున్న ఫిర్యాదులు లేవు... మీరు ప్రాథమిక సాక్ష్యాధారాలిస్తే, వాళ్ళని నేను బర్తరఫ్ చేస్తానని ముఖ్యమంత్రి గారన్నారు. వై.ఎస్.ప్రకాశ్ రెడ్డి గారు అనంతపురం Register Office కు వచ్చి, register చేసిన documents నా దగ్గరున్నాయి. C.I.D. enquiry లో సి.ఐ.డి. అధికారుల దగ్గర మాట్లాడినవే కాకుండా, వేరే వాళ్ళ దగ్గర మాట్లాడిన సీ.డీ.లూ నా దగ్గరున్నాయి.

(ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలచే సభకు అంతరాయం కలుగసాగింది)

జగన్మోహన్ రెడ్డి గారూ, ఈ సభావేదిక ద్వారా నేను ప్రాథమిక సాక్ష్యాధారాలిస్తాను,

MR.SPEAKER: Please wait,

శ్రీ వి. ప్రభాకర చౌదరి : మీరు వాళ్ళందర్నీ... మీ కుటుంబంలో వున్న నారాయణ రెడ్డి గారు ఎమ్మెల్యేగా పనిచేశారు. గుర్నాథ రెడ్డి , వైఎస్సార్‌సీపీ నుండి మొన్న పోటీ చేశారు. శాసనసభ్యుడిగా ఉన్నారు. మరి ఆ కుటుంబం మీద మీరు చర్య తీసుకోవడానికి సంసిద్ధంగా ఉన్నారా? లేదా ఒక సభా కమిటీని వేద్దాం, అందులో విశ్వేశ్వర రెడ్డి, చాంద్ బాషా... వైఎస్సార్ సీపీ శాసనసభ్యులు ఇద్దరుంటారు, మా శాసనసభ్యులు ముగ్గురుంటారు... స్పీకరు గారిని అభ్యర్థిస్తున్నాను. సభాకమిటీలో రుజువైతే మీరు చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారా? ఎందుకంటే, ఎవరిమీదో నిందలు వేయాలని కాదు. కొన్ని సంవత్సరాలుగా వేచి వున్నాం ఈ సమస్య కోసం. అధికారాన్ని అడ్డం పెట్టారా, లేదా అని అనంతపురం నగరంలో గానీ, జిల్లాలో ఎవ్వరినడిగినా, అక్కడున్నటువంటి విద్యావిహీనులను అడిగినా కూడా చెప్తారు. అంతగా అధికారాన్ని దుర్వినియోగం చేసి రూ.200 కోట్లు విలువైన దాన్ని ఆక్ర్యపై చేసుకున్నారు.

MR.SPEAKER: Please

(తమ స్థానంలో నుండి, ప్రతిపక్ష సభ్యుడు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి గారు 'మొత్తం జిల్లా అంతా మాట్లాడిస్తున్నారు' సార్ అన్నారు.)

శ్రీ వి. ప్రభాకర చౌదరి : ఇవే కాదు శ్రీకాంత్ రెడ్డి గారూ.., ఒంగోలు... వంటి రకరకాల documents నా దగ్గర ఉన్నాయి. దీని మీద ఒక చర్చ పెట్టుకుందామనుకుంటే, ఎవరు ఈ యొక్క మతపరమైనటువంటి దాంట్లోనూ.......

MR.SPEAKER: Please

SRI. V. PRABHAKARA CHOWDARI : Settlements లోనూ, litigations లో involve అయ్యారో, ఈ సభ ద్వారా చర్చకు పెట్టుకుందామంటే అభ్యంతరం లేదు.

MR.SPEAKER: Minister garu.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి):** అధ్యక్షా, ఈరోజు ఈ అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చిన ఈ అంశం చాలా ముఖ్యమైనది. పట్టణం నడిబొడ్డులో Government Head Quarters Hospital ప్రక్కన దాదాపు 7 ఎకరాల 70 సెంట్లు, 200 నుండి 250 కోట్ల రూపాయల విలువైన ప్రాపర్టీ. ఇది మైనార్టీలకు సంబంధించిన ప్రాపర్టీ.

(తమ స్థానంలో నుండి, ప్రతిపక్ష సభ్యుడు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి గారు 'Minority Minister గారి ద్వారా చర్య తీసుకోండి' అనడం వినిపించింది)

ఇది వ్యక్తికి సంబంధించిన ప్రాపర్టీ కాదు. వ్యవస్థకు సంబంధించిన ప్రాపర్టీ. ఈవిధంగా రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన, చాలా prime property. జగన్మోహన్ రెడ్డి గారికి కూడా ఈ విషయం తెలుసు. 2004-2009 సంవత్సర కాలంలో వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన తతంగమిది అధ్యక్షా. అనంతపురంలో చిన్న పిల్లవాడి దగ్గరి నుండి ముసలివారి దాకా ఎవ్వరిని అడిగినా కూడా ఇది వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారికి సంబంధించిన అనుయాయుల ప్రాపర్టీ అని చెప్తారు. ఇది చాలా ముఖ్యమైన ప్రాపర్టీ. ప్రజలకు చెందవలసిన ప్రాపర్టీ. మొన్ననే, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రూ.150 కోట్ల రూపాయలను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు sanction చేశారు. అది దీని ప్రక్కనున్న స్థలం. జగన్మోహన్ రెడ్డి గారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, క్రిస్టియన్ మతస్తులు బైబిల్..., చర్చికి పోతుంటారు కాబట్టి, ఇప్పటికైనా చిత్తశుద్ధితో వాళ్ళకు చెప్తే, వాళ్ళెవ్వరూ enter కారు. వీళ్ళ ప్రమేయం ఉంది. వీళ్ళ పాత్ర ఉంది. వీళ్ళ అండ ఉంది కాబట్టే, వీళ్ళు కదలకుండా ఉన్నారు. మాటిమాటికి కోర్టుకు పోతున్నారు. చాలా మంచి ప్రాపర్టీ. ప్రజలకు ఉపయోగపడే ప్రాపర్టీ. దయచేసి ప్రతిపక్ష నాయకుడు ఇప్పటికైనా హామీ ఇవ్వాల్సిన అవసరముంది. దానిమీద స్పందించవలసిన అవసరముంది. ఎందుకంటే, కోర్టులో కేసులు లేటవుతాయి. ఆయన అనుకుంటే ఇప్పుడు చేయగలుగుతారు.

(బిజెపి శాసనసభ్యుడు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడేందుకు మైకు కావాలని కోరారు)

MR.SPEAKER: Yes.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, నాకు రెండు నిమిషాల సమయమివ్వండి. మిగతా ప్రశ్నల్లో నేను మాట్లాడను. ఎందుకంటే ఇది చాలా కాలం నుండి పెండింగులో ఉన్న ఇష్యూ. 12 జూలై, 2014 ఆరోజు గురుపౌర్ణమి. విశాఖపట్నం నార్త్ నియోజకవర్గంలో 34వ వార్డు. అక్కడ తెలుగుదేశం పార్టీ వార్డు ప్రెసిడెంట్ నన్ను ఒక ఫంక్షన్‌కు ఇన్వైట్ చేశారు. గురుపౌర్ణమి కాబట్టి 12 గంటలకు ఆ ఫంక్షనుకు వెళ్ళాను. రెండింటికి మా ఆఫీసుకు అతను వచ్చి శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారూ, ఎమ్మెల్యే గారూ మీకు కూడా ప్రాణహాని ఉంది, నాకూ ప్రాణహాని ఉంది అని చెప్పాడు. నేను చాలా casualగా తీసుకున్నాను. వెళ్ళవయ్యా మీ పని మీరు చేసుకోండి. నన్నెవడు చంపేది అని చాలా casual గా తీసుకున్నాను. సాయంత్రం ఏడున్నరకి మర్డర్ చేసేశారు. ఆరోజు సాయంత్రం ఏడున్నరకి అత్యంత దారుణంగా మర్డరు చేసేస్తే, 4th Town Police Stationలో 8 మంది పేర్లతో కేసు నమోదు చేసిన తరువాత... subsequent గా వాళ్ళు, ఫ్యామిలీ అందరూ కూడా ఘోషించేదేమంటే, అంతకు ముందున్న వార్డు ప్రెసిడెంటో లేకపోతే తెలుగుదేశం పార్టీలోనే ఒక నాయకుడుగా చెలామణి అయ్యే వ్యక్తి ద్వారా ఈ మర్డరు జరిగిందని వాళ్ళందరూ కూడా చెప్పడం జరిగింది.

(కొందరు ప్రతిపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అనడం వినిపించింది)

ఆ తరువాత పోలీసు కూడా investigate చేశారు. ఒక మధ్యవర్తి అయిన 'సిరికి శ్రీను'..., వాడి ద్వారా ఇద్దరు మర్డరర్స్‌కి 5 లక్షల రూపాయలు చెల్లించి... ఇద్దరు మర్డరర్స్‌ని పట్టుకున్నారు. ఈ 'సిరికి శ్రీను'ను మాత్రం కనీసం investigation కూడా చేయలేదు. ఎవడైతే నాయకుడిగా ఉన్నాడో, వాడిని కూడా తప్పించారు. అధ్యక్షా, దయచేసి.. నేను తమరి ద్వారా కోరేదేమంటే..., ఆ కుటుంబం రోజూ.. ప్రతీసారీ... సి.ఐ.డి. ఎంక్వైరీ వేయమని గౌరవ మంత్రివర్యులకి వినతి పత్రాలు ఇస్తున్నారు. అందరు శాసనసభ్యులకు కూడా వారు లెటర్స్ పంపించారు. 20 నెలల నుంచి వాళ్ళ కుటుంబం ఎంతో మానసిక క్షోభతో ఇదే పనిమీద ఉన్నప్పటికీ కూడా ఇప్పటి వరకూ సి.ఐ.డి. ఎంక్వైరీ వేయలేదు.

MR.SPEAKER: O.K.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, మీ ద్వారా మరొక్క విషయం విన్నవించాల్సిన అవసరముంది. మా నియోజకవర్గంలో రౌడీలు, కిరాయి రౌడీలు చాలా ఎక్కువ మంది. రెండు లక్షలిస్తే ఎవడో ఒకడిని లేపేస్తారు. అటువంటి పరిస్థితుల్లో, నేను ప్రభుత్వానికి ఒక లెటర్ ఇవ్వడం జరిగింది. నేను ఇటువంటి

ఏరియాలకు వెళ్ళినప్పుడు, నాకు additional security ని ఇవ్వాల్సిందిగా నేను కోరాను. ఏమీ పట్టించుకోలేదు. మేము concerned Police station కి ముందుగా inform చేయాలంట, inform చేస్తే, అప్పుడు వాళ్లు నాకు additional security ఇస్తారంట. అది జరుగుతున్న తీరు అని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ఇంకొక్క నిమిషం. అందుకే రెండు నిమిషాల టైమ్ అడిగాను. అగ్రీ గోల్డ్ విషయంలో సీ.ఐ.డి. ఏదైతే ఎంక్వైరీ చేస్తోందో, అంతకు ముందు సంవత్సరం, సంవత్సరమున్నర ముందు నుంచి ఎవరైతే వ్యక్తులు కొన్నారో, దాన్ని ఎంక్వైరీ చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : పార్థసారథి గారూ..

శ్రీ బి.కె. పార్థసారథి : అధ్యక్షా, ఈ స్థలం కూడా ఫెరా కింద రిజర్వ్‌బ్యాంకు ఆధీనంలో ఉంది. అయితే, రిజర్వ్‌బ్యాంక్ పర్మిషన్ లేకుండా దీన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. తీవ్రమైన ఇబ్బందిగా ఉంది. అది నడిబొడ్డున ఉన్నటువంటి స్థలం. గతంలో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో, నేను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా చాలా సందర్భాల్లో కూడా ధర్నాలు చేశాను. చాలామంది బీదవాళ్ళు నివసిస్తున్నటువంటి ప్రాంతం. అక్కడ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని వాళ్ళందరినీ ఆరోజు కొట్టి ఖాళీ చేయించడం జరిగింది. ఇది చాలా అన్యాయం. కాబట్టి, దీని మీద చర్య తీసుకోవలసిన అవసరముంది. ముఖ్యంగా ఈనాడు ప్రతిపక్ష నాయకుడైనటువంటి జగన్మోహన రెడ్డి స్పందించాల్సిన అవసరముంది. వాళ్ళ పార్టీకి చెందినటువంటి గతంలో శాసనసభ్యుడు, మాజీ శాసన సభ్యుడు గుర్నాథరెడ్డి, వాళ్ల కుటుంబీకులు దాన్ని వాళ్ళ ఆధీనంలో ఉంచుకున్నారు కాబట్టి, త్వరితగతిన ఎంక్వైరీ చేయాలి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి, వాళ్ళ పార్టీ సభ్యుడైనటువంటి వ్యక్తి నిజంగానే తప్పు చేసుంటే, చర్య తీసుకోవలసిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ...

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో జరిగిన భూ కుంభకోణానికి సంబంధించి మిస్సమ్మ భూములు మొత్తంగా 28 ఎకరాల 64 సెంట్లు. దీనికి సంబంధించి 7 ఎకరాల 65 సెంట్లకు ఈ ప్రాబ్లమ్ వచ్చింది. దీని జి.పి.ఏ.దారులు ఇద్దరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం..., ప్రభుత్వం హాస్పిటల్‌కు తీసుకోవాలనుకోవడం, దానిపై ఆ భూములు కొన్నతను కోర్టుకు వెళ్లి stay తేవడం వలన అది ఆగిపోయింది. సి.ఐ.డి. ఎంక్వైరీకి వెళ్ళింది. సి.ఐ.డి. ఎంక్వైరీ జరుగుతోంది. దాన్ని తొందరగా dispose చేయాలని పట్టుదలతో పనిచేస్తున్నారు. Ending stage లో ఉంది కాబట్టి, గౌరవ సభ్యులు ఏదైనా information ఉంటే ఇవ్వండి. తప్పనిసరిగా దాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. దీనికి సంబంధించిన కేసు కోర్టులో ఉన్నందున, కోర్టు తీర్పు అయిన తరువాత ఈ భూముల విషయం పరిశీలించడం జరుగుతుంది.

అలాగే విష్ణుకుమార్ రాజు గారు ఒక కేసు గురించి చెప్పారు. చాలాసార్లు నాకు కూడా ఈ కేసు గురించి చెప్పడం జరిగింది. నేను కూడా ఎంక్వైరీ చేశాను. ఎంక్వైరీ చేసినప్పుడు ముద్దాయిలందర్నీ అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్తున్నారు. దయచేసి తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే రౌడీలు, గూండాలు అంటున్నారు. అలాంటి వ్యక్తులెవరైనా ఉంటే, ఆ వివరాలు మాకివ్వండి. మేము చర్య తీసుకుంటాం. లేకపోతే మీరు gunman కావాలంటే written గా అడగండి. రౌడీలకీ, gunman కీ లింకు పెట్టొద్దని కోరుతున్నాం.

MR. SPEAKER : Q.NO.2415 (116) Postponed at the request of the Member

MR.SPEAKER:Q.NO.2450(117)MinisterforIrrigation.

ప్రశ్న నెం. 2450 (117) శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :-

ఎ) కోవూరు నియోజకవర్గంలో విడవలూరు నుండి జాన్‌పేటకు వెళ్లే మార్గంలో ఉన్న మాలిదేవి వంతెన పూర్తిగా దెబ్బతిని మరియు శిథిలాస్థకు చేరి ప్రజలకు ముప్పుగా పరిణమించే స్థితికి వచ్చిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

బి) అయితే, ఆ వంతెన స్థానంలో ఒక కొత్త వంతెనను నిర్మించేందుకు ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా ;

సి) అయితే, ఎప్పటిలోగా వంతెనను నిర్మించడమవుతుంది ?

సమాధానం

జలవనరుల శాఖామాత్యులు (శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు):

ఎ) అవునండీ.

బి) ముురుగు కాలువ ఆధునీకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇటీవలే అందాయి. అవి పరిశీలనలో ఉన్నాయి.

సి) ఆమోదం తరువాత పనిని చేపట్టడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ : పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారూ..

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలంలోని విడవలూరు గ్రామంలో మలిదేవి బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరడంతో చాలా ఇబ్బందికరమైన పరిస్థితిని ప్రజలు ఎదుర్కొంటున్నారు.

**10.00 AM (7)**

నవంబర్‌లో కురిసిన వర్షాలకు ఆ బ్రిడ్జిపై పోయే కాలనీలు జాంపేట, మున్నాదురపేట, చిలకల, ముదువర్తి గ్రామాలకు సంబంధించి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయి వారం రోజులపాటు నేను,

అధికారులు గానీ, ఎవరూ గానీ ఆ కాలనీలలో ఉండే ప్రజలను పలకరించే పరిస్థితి ఏర్పడలేదు. కనీసం బోట్ల ద్వారా కూడా వెళ్లలేని, చాలా ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడం జరిగింది. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని మనవిచేసేదేమంటే, దాదాపు 30,40 సంవత్సరాల క్రితం ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న పరిస్థితిలో మలిదేవి డ్రైన్ మీద ఈ బ్రిడ్జి నిర్మాణం చేయడం జరిగింది.

కనీసం సంవత్సరంలో రెండు, మూడుసార్లు ఆ బ్రిడ్జిపై నుంచి ఆ కాలనీలకు వెళ్ళాలంటే చాలా ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులలో వీలైనంత త్వరగా ప్రభుత్వం తరఫున మలిదేవి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, ఆ కాలనీలలో ఉన్న ప్రజలకు, ఆ రహదారి సౌకర్యాన్ని మెరగుపరచడానికి తప్పనిసరిగా ప్రభుత్వం తరఫున వీలైనంత త్వరగా చర్యలు తీసుకొని ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి, వీలైనంత త్వరగా పనిని పూర్తిచేయమని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం. అక్కడ గ్రామాలు ముంపుకు గురికావడం తో పాటు 6300 హెక్టారుల్లో రొయ్యల పెంపకం కూడా దెబ్బతింది. మలిదేవి డ్రైన్ కట్టలకు కూడా గండ్లుపడే ఇబ్బంది వచ్చింది. వరదల సందర్భంలో ముఖ్యమంత్రి గారి పర్యటనలో ఆదేశాలిచ్చారు. దానికి సంబంధించి రూ.86 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గరకు వచ్చాయి. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కచ్చితంగా తగు చర్యలు తీసుకొని నిర్మాణం చేయడం జరుగుతుంది.

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం) : ధన్యవాదాలు అధ్యక్షా. శ్రీకాకుళం జిల్లాలో. .

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

వంశధార, నాగావళి నదుల కరకట్టల నిర్వాహణ పూర్తిగా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉంది. ప్రతి సంవత్సరం వంశధార, నాగావళి వరదలు వస్తే కరకట్టలు లేకపోవడం వల్ల పది సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మంత్రివర్యులు మా జిల్లాకు వచ్చి పరిశీలించి కరకట్టల నిర్మాణం వేగవంతం చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

MR.SPEAKER: Minister garu.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన వంశధార, నాగావళి కరకట్టలకు సంబంధించి స్వయంగా నేను వారి నియోజకవర్గంలో పర్యటించినపుడు గౌరవ శాసనసభ్యులు రమణమూర్తి గారు దగ్గర ఉండి ఆ కాలువ కట్టలను చూపించారు. కచ్చితంగా ఏప్రిల్ మొదటి వారంలో ఆ నియోజకవర్గంలో పర్యటించి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా కరకట్టలను బలోపేతం చేయడానికి, అలాగే వంశధార నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER: Question No. 2211 Minister for Municipal Administration.

**ప్రశ్న నెం.2211 (118)**

సర్వశ్రీ
ఆళ్ల రామకృష్ణారెడ్డి,
బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు

**గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :**

అ) రాజధాని నగర నిర్మాణం కోసం రైతుల నుంచి సేకరించిన భూమిని ఏవేని ప్రైవేటు సంస్థలు లేదా వ్యక్తులకు కౌలుకివ్వాలని లేదా అమ్మివేయాలని ప్రభుత్వం ఏదేని నిర్ణయాన్ని తీసుకుందా ;

ఆ) అయితే, అర్హతా ప్రమాణాలతోపాటు సదరు భూమిని కౌలుకిచ్చిన లేదా అమ్మివేసిన ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల వివరాలేమిటి ;

ఇ) వాటికి సంబంధించిన వివరాలేమిటి?

<u>పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.నారాయణ) ః</u>

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి ః** ధన్యవాదాలు అధ్యక్షా. మంత్రి గారి సమాధానం ఎంత అన్యాయంగా ఉందంటే జీ.ఓ.నెం.110 విడుదల చేయడం జరిగింది. దాని ద్వారా రాజధాని ప్రాంతంలో ఉన్న భూములు ఏవైతే పేదరైతుల నుంచి సేకరించారో వాటిని 99 సంవత్సరాలపాటు లీజులు ఇచ్చుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిగా లీజులుచ్చుకోడానికి CCDMC సంస్థను ఏర్పాటుచేయడం, తద్వారా రాజధాని ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరి దగ్గర నుంచి కూడా User Charges and Development Charges వసూలు చేయడం, అది రవాణా, విద్యుత్తు దగ్గర నుంచి త్రాగునీరు, డ్రైనేజి, ఘన వ్యర్థపదార్థాల నిర్వాహణ వరకు కూడా సమస్త చార్జీలు వసూలు చేసుకొనేటట్లుగా ప్రయివేటు వ్యక్తులకు, ప్రయివేటు సంస్థలకు ఇస్తున్నారు. ఆఖరికి ఎంతదారుణమంటే దానిని Nomination Basis పై కూడా ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రభుత్వం లోపాయికారిగా ప్రయత్నాలు చేస్తూనే ఈరోజు మంత్రి గారు సభకు మేము ఎటువంటి లీజు ప్రతిపాదనలు ఇవ్వడం లేదని, అటువంటి ఆలోచన లేదని చెప్పడం అన్యాయం, దారుణమని చెబుతున్నాను. CCDMC ని కూడా 2013 కంపెనీల చట్టం క్రింద ఏర్పాటు చేయడం దానిని కూడా అడ్డం పెట్టుకొని పేద ప్రజలను మోసం చేయడానికే ఈ సంస్థను ఏర్పాటు చేయడమనేది పూర్తిస్థాయిలో జరిగింది. అంతే కాకుండా 99 సంవత్సరాల లీజు అనే దానిని కూడా చట్ట రూపంలో తీసుకొనిరావడం గత డిసెంబర్ నెలలో ఇదే శాసనసభలో ప్రతిపక్షం లేకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ఆ బిల్లును పాస్ చేసుకోవడం జరిగింది. మంత్రి గారు ఈ విషయం మరచిపోయారో నాకైతే అర్థం కావడం లేదు.

ఈరోజు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం అవాస్తవాలు చెబుతోంది. పూర్తిగా పేద రైతుల నుంచి, పేద ప్రజల నుంచి మోసగించి, భయపెట్టి, బెదిరించి తీసుకొన్న భూములను మాత్రం 99 సంవత్సరాలు అంటే సుమారు రెండు తరాల కాలంపాటు ప్రయివేటు వ్యక్తులకు, ప్రయివేటు సంస్థలకు లీజుకు ఇవ్వడం తద్వారా ప్రభుత్వం, ప్రభుత్వ బినామీలు లబ్ధి పొందేటట్లుగా ప్రభుత్వం చేస్తుంది. దీనిని తక్షణం రద్దు చేయాల్సిందిగా ప్రజల తరఫున మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

చివరకు ఎంత దారుణంగా ఉందంటే డిజైన్లు కూడా ప్రయివేటు వ్యక్తులకు, ప్రయివేటు సంస్థకు ఇవ్వడం, అంటే ప్రతీ దానిని కూడా ప్రయివేటు పరం చేయడానికి దాని ద్వారా పూర్తి స్థాయిలో ప్రభుత్వం డబ్బులు వెనుకకు వేసుకోడానికి చేస్తుంది తప్ప చిత్తశుద్ధి అనేది ప్రజా రాజధాని మీద కాదు పన్నుల రాజధానిగా దీనిని తీసుకురాబోతుందని, కచ్చితంగా దీనిపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా తెలియజెప్పాలని, ప్రయివేటు వ్యక్తులకు, ప్రయివేటు సంస్థలకు ఇవ్వకుండా ఉండడానికి కట్టుబడి ఉండాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణ (పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి) : అధ్యక్షా. సీఆర్‌డీఏ చట్టం ప్రకారం అన్నీ చేస్తున్నాం, ఏదీ కూడా డీవియేట్ కావడం లేదు. సభ్యులు అడిగింది 'రైతు నుండి సేకరించిన భూమిని ఏవేని ప్రైవేటు సంస్థలు లేదా వ్యక్తులకు కౌలుకు ఇవ్వడం జరిగిందా లేదా అమ్మివేయడం జరిగిందా' అని అడిగారు. సమాధానంగా 'లేదండి' అని చెప్పాను. ఇంతవరకు ఎవరికీ అమ్మలేదు, ఎవరికీ లీజుకు ఇవ్వలేదు. Land Allotment Policy ని యాక్చువల్‌గా ప్రభుత్వం, అధికారులు చేస్తున్నారు. Land Allotment Policy అయిన తరువాత దానిని చట్టబద్ధత చేసి ఆ పాలసీ ప్రకారమే లీజుకు ఇవ్వడం గానీ లేదా టెండర్ ద్వారా ఎవరికైనా ఇవ్వడం గానీ జరుగుతుంది. ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదు.

MR.SPEAKER: Question Number 2047 (119) Minister for Municipal Rural Development will answer on behalf of the Panchayat Raj Minister.

ప్రశ్న నెం.2047 (119)

సర్వశ్రీ
డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,
ఆర్. జితేంద్ర గౌడ్,
కె. ఈరన్న,

ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో అమలుచేస్తున్న ఎన్‌టిఆర్ జలసిరి కార్యక్రమం వివరాలు ఏమిటి ;

బి) రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి రైతులకు సంబంధించిన బీడు, సాగు చెయ్యని భూమికి స్థిరమయిన సాగునీటి వనరును అందించటానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి ?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):

సమాధానం

ఎ) ఎన్‌టిఆర్ జలసిరి ఫేజ్-I అనేది ఎస్‌సి/ఎస్‌టి రైతుల కోసం వారి స్వాధీనతలో గల భూమి సుస్థిర, సమగ్రాభివృద్ధి చెందేలా చూడటానికి అమలు చేస్తున్న కార్యక్రమం.

మొత్తం 12086 బోరు బావులను త్రవ్వడమయింది. వీటిలో 9707 బోరు బావులు విజయవంతమయ్యాయి. 5693 బోరు బావులకు విద్యుత్‌ను కల్పించడమయింది. 1498 బోరు బావులకు విద్యుత్ సమకూర్చే పని పూరోగతిలో ఉన్నాయి. 2515 బోరు బావులకు విద్యుత్‌ను కల్పించాల్సి ఉంది.

అంతేకాక, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మరియు ఇతరులకు చెందిన చిన్న, సన్నకారు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఎన్‌టిఆర్ జలసిరి ఫేజ్-II కార్యక్రమం క్రింద 1,24,349 క్రొత్త బోరు బావులను మంజూరు చేయడమయింది.

బి) ఎస్‌సి, ఎస్‌టి, బిసి మరియు ఇతరులతో కలుపుకొని చిన్న, సన్నకారు రైతులకు చెందిన బీడు, సాగు చెయ్యని భూములకు స్థిరమయిన సాగునీటి వనరును అందించడానికి ఎన్‌టిఆర్ జలసిరి ఫేజ్-II క్రింద రాష్ట్రంలోని 13 జిల్లాలలో 1,24,349 క్రొత్త బోరు బావులను ప్రభుత్వం మంజూరు చేసింది.

**శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి):** అధ్యక్షా, ఎన్టీఆర్ జలసిరిపైన గౌరవ సభ్యులు అడిగిన విషయాన్ని విపులంగా తెలియజేస్తాను. ఎన్‌టిఆర్ జలసిరిలో 1,24,349 బోరుబావులను రూ.1,496 కోట్లతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మంజూరు చేయడం జరిగింది. బోరుబావులు ఎవరికి కావాలో వారి దరఖాస్తులను ఎండీవో ఆఫీసులో ఇచ్చిన తరువాత వాటిని PT DWMA కు అక్కడ నుంచి Ground Water Department కు వెళుతుంది. Ground Water Department లో feasibility చూస్తారో, ఫీజిబిలిటి అంటే 4,500 Liters per hour చూస్తారు. ఆ ఫీజిబిలిటి వచ్చిన

తరువాత వాటిని జిల్లా కలెక్టర్ గారికి రెకమెండ్ చేయడం జరుగుతోంది. ఏదైతే Ground Water feasibility ఉంటుందో ఆ ప్రాంతాలలో మాత్రమే బోరుబావులను కలెక్టర్ గారు మంజూరు చేయడం జరుగుతుంది. వీటి గైడ్‌లైన్స్ ఎస్టీ, ఎస్సీ, సన్న చిన్నకారు రైతులు, ఇతర అన్ని కులాల వారికి ఇవ్వడం జరుగుతుంది. ఇందులో ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్ ఉండాలి.

అదేవిధంగా WALTA Act ను కచ్చితంగా పరిగణలలోకి తీసుకోవడం జరుగుతుంది. Drilling Bore-wells pith కూడా free of coast పై ఇవ్వడం జరుగుతోంది. ఏదైతే electrification, motors వేయడం జరుగుతుందో వాటిని ఐదు శాతం కాంట్రిబ్యూషన్‌ను ఎస్సీ, ఎస్టీల రైతుల నుంచి, other categories నుంచి  20 శాతం కాంట్రిబ్యూషన్‌ను తీసుకోవడం జరుగుతోంది. ఎక్కడైతే బోరుబావులు అవసరమో ఈవిధంగా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతోందన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**10.10AM. (8)**

సన్న, చిన్నకారు రైతులకు ముఖ్యమంత్రిగారు ఏదైతే ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు, రాయలసీమలో నాలుగు జిల్లాలు, అనంతపూర్ తప్పించి మిగతా మూడు జిల్లాలకు 50వేల బోరుబావులను మొదటగా శాంక్షన్ చెయ్యడం జరిగింది. అయితే గౌరవ మంత్రివర్యులు అదేవిధంగా శాసనసభ్యులందరూ కూడా మిగతా ఆరు జిల్లాలకు కూడా ఇవ్వాలని కోరిన మీదట మరికొన్ని, 70వేల బోరుబావులను ఆ జిల్లాలకు కూడా శాంక్షన్ చెయ్యడం జరిగింది అనే విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ ప్రజాప్రతినిధులందరికీ కూడా తెలియజేస్తున్నాను. ఈ విధంగా 1,24,349 బోరుబావులు శాంక్షన్ చేయడం వల్ల 6లక్షల అదనపు ఎకరాలకు సాగునీరు అందించేటటువంటి అవకాశం కలుగుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** డా.బాలవీరాంజనేయస్వామిగారూ..

**డా. డి. బాలవీరాంజనేయ స్వామి:** ధన్యవాదాలు అధ్యక్షా, ప్రభుత్వం ఏదైతే సన్నకారు రైతులని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ జలసిరి  పథకం ద్వారా సెకండ్‌ఫేజ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసినందుకు ముందుగా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ మంత్రిగారు చెప్పిన దానిలో, మనకు ఇచ్చిన సమాచారంలో 1,24,349 బోరుబావులు మంజూరు

చెయ్యగా 88,748 మాత్రమే దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఇంకా 34,000 బోరుబావులు మిగిలిపోయాయి. దీనికి కారణం టైమ్ బౌండ్ పెట్టడం వల్ల మిగిలిపోయాయని మా దృష్టికి వచ్చింది. దయచేసి ప్రభుత్వం మరలా అర్జీలు స్వీకరించి మిగిలిన వారికి కూడా ఈ వసతి ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను మా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వం సన్నకారు రైతులందరికీ కూడా ఈ పథకం అమలు చెయ్యాలని ఉద్దేశిస్తే, స్థానిక అధికారులు 5ఎకరాల భూమిని తప్పనిసరిగా చూపించాలనే నిబంధనను పెడుతున్నారు. 5ఎకరాలు లేని వాళ్లు ఇద్దరు,ముగ్గురు రైతులు కలిసివచ్చి మీరు ఐదు ఎకరాలు చూపిస్తే ఈ బోర్లు వేస్తామని చెప్పి అటువంటి సూచన కూడా చేస్తున్నారు. దయచేసి ఇటువంటి నిబంధన తప్పనిసరిగా ఉందా? లేకుంటే ఈ నిబంధనలో సడలింపు ఇచ్చి, రెండు ఎకరాలు ఉన్న రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా మనకు ప్రభుత్వం ఏదైతే సోలార్ పంప్‌సెట్‌లు ఇస్తుందో ఆ పథకాన్ని కూడా, వచ్చే సబ్సిడీని ఎన్టీఆర్ జలసిరి కూడా అనుసంధానం చెయ్యమని రైతుల దగ్గర నుంచి విన్నపాలు వస్తున్నాయి. ఈ కార్యక్రమం చేపట్టినందువల్ల భవిష్యత్తులో వారికి కరెంటు బిల్లు ఆదా అవుతుంది. ఈ రెండు పథకాలను కూడా అనుసంధానం చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాసులు గారూ..

శ్రీ కోరుముట్ల శ్రీనివాసులు (కోడూరు)ః అధ్యక్షా, జలసిరి ప్రోగ్రామ్ మంచిదే కానీ మీద్వారా సముచిత మంత్రిగారిని అడుగుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో చాలామంది ఎస్సీ,ఎస్టీ ప్రజలు ఉన్నారు. కానీ ఎక్కడా కూడా మొదట ప్రాంతాలకు వస్తే ఆ ప్రాంతంలో ఎక్కడా కూడా వాళ్లకు సాగు చేసుకోవడానికి కానీ అదేవిధంగా కరెంటు ఇచ్చేదానికి కానీ ఎక్కడా లేదు. కనీసం బోరు వెయ్యించాలంటే ఎస్సీ కార్పోరేషన్ ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ నుంచి మళ్లీ బ్యాంక్ లింకేజ్ తీసుకుని, అదేవిధంగా జన్మభూమి కమిటీ ప్రపోజ్ చెయ్యాలి. ఇన్ని అడ్డంకులు ఉండగా ఎక్కడ ఎస్సీలకు ఈ పథకం వర్తిస్తుంది, ఏవిధంగా వాళ్ల జీవన విధానం ముందుకు పోతుంది అని మీద్వారా నేను ప్రభుత్వాన్ని, అదేవిధంగా సంబంధిత మంత్రిగారిని అడుగుతున్నాను. వీళ్లేమో(అధికారపక్షంవారిని ఉద్దేశించి) ఈ సభలో ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా మేము చాలా అభివృద్ధి పథకాలు ఎస్సీ, ఎస్టీలకు తీసుకువెళ్తున్నాము, వాళ్లను అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్తున్నాము అని అంటున్నారు. కేవలం వాళ్లు పేపర్ వరకే తీసుకువెళ్తున్నారు కానీ గ్రౌండ్‌లెవల్‌లో వరకు కూడా ఎక్కడా తీసుకునే పరిస్థితి లేదు.

ఈరోజు స్వయంగా మళ్లీ మీరు  ఒకసారి పర్యవేక్షించండి. మీ నుంచి ఒక టీమ్ ద్వారా సంబంధిత మంత్రిద్వారా మీరు కనుక్కోండి. ఎక్కడా కూడా ఇంప్లిమెంటేషన్ లేదు. ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ ద్వారా ఎక్కడా బోర్లు వేసే పరిస్థితి లేదు. మేము స్వయంగా జెడ్.పి. సమావేశంలో కానీ, అదేవిధంగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో కానీ, కలెక్టర్ కానీ, అదేవిధంగా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్‌తో కానీ చాలాసార్లు నేను మానిటరింగ్ చేశాను. ఎందుకంటే మా నియోజకవర్గంలో ఎక్కువమంది వాళ్లే ఉన్నారు కాబట్టి అదేవిధంగా జిల్లాలో చాలామంది ఉన్నారు.

**మిస్టర్ స్పీకర్ః** ప్లీజ్..

**శ్రీ కోరుముట్ల శ్రీనివాసులు (కోడూరు)ః** ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది... గతంలో రాజశేఖర్‌రెడ్డిగారు ఇచ్చినపుడు చాలా ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి  డైరక్ట్‌గా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కానీ అదేవిధంగా ఎన్ఎఫ్‌సి కింద వేసుకున్న  పథకాలు ఉన్నాయి. కానీ ఈరోజు టోటల్‌గా జన్మభూమి కమిటీ రికమెండ్ చేస్తే తప్ప ముందుకు పోయే పరిస్థితి లేదు. మీ ద్వారా తక్షణమే ఏదైతే చట్టబద్ధం కానీ జన్మభూమి కమిటీలను పక్కనపెట్టేసి బ్యాంక్ లింకేజ్ లేకుండా డైరక్ట్‌గా ఎస్సీ,ఎస్టీలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా నేను అడుగుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ః** బాబురావుగారూ..

**శ్రీ కదిరి బాబురావు (కనిగిరి) ః** అధ్యక్షా, ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి అనే చాలా అద్భుతమైన పథకం పెట్టడం జరిగింది. దీనితో చిన్న, సన్నకారు రైతులకి, కరవు ఎక్కడ ఉంటుందో ఆ ప్రాంత ప్రజలకి ఇది వరదాయకం. అదేవిధంగా దీనికి నాబార్డ్ ద్వారా కానీ, ఉపాధి హామి ద్వారా దీనికి నిధులు ఖర్చు చెయ్యడం జరుగుతుంది. దీనికి ప్రభుత్వమే ఉచితంగా బోర్లు వేస్తుంది అని ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. 10లక్షల ఎకరాలను సాగులోనికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. కానీ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యత వెనుకబడిన ప్రాంతాలకి ఇవ్వాలనేది ఈ జలసిరి పథకం యొక్క ఉద్దేశం. అయితే ప్రకాశం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గంలో మాలాంటి మెట్టప్రాంతాలకి ఈ ఎన్టీఆర్ జలిసిరి పథకం అనేది చాలా వరదాయకం ఎందుకంటే మాకు వేరే సోర్సే లేదు. అక్కడ ప్రకాశం జిల్లాలో కనిగిరి నియోజకవర్గం చాలా మెట్ట ప్రాంతం. ఆ ప్రాంతంలో మాములుగా

బోర్లు వెయ్యడం అనేది చాలా కష్టం. దానితో రైతులు కానీ, త్రాగునీరు పెరగటం కానీ, ప్రతీదాంట్లో వృద్ధి చాలా బాగా ఉంటుంది. అందులో భాగంగానే మన ప్రకాశం జిల్లా ఎంతో వెనుకబడిన ప్రాంతమని దృష్టిలో పెట్టుకొని కొన్ని ఎక్కువ బోర్లు ప్రకాశం జిల్లాకు మంజూరు చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ప్రకాశం జిల్లాకి కేవలం 6,400 బోర్లే మంజూరు చెయ్యడం జరిగిందని నాకు తెలిసిన విషయం. నియోజకవర్గాలవారీగా చూస్తే ఒక్కొక్క నియోజకవర్గానికి 500కంటె ఎక్కువబోర్లు రావడం లేదు. వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రకాశం జిల్లాకి.. ఎందుకంటే చాలా వెనుకబడిన జిల్లా.

మిస్టర్ స్పీకర్: ఓ.కె.

మన రాష్ట్ర విభజనకు ముందు అదిలాబాద్,మహబూబ్‌నగర్ జిల్లాల తర్వాత ప్రకాశం జిల్లా మూడోస్థానంలో ఉంది. అదీ కాకుండా డ్రై ప్రాంతం చాలా ఎక్కువ ఉంది. పశ్చిమ ప్రాంతమైన ప్రకాశం జిల్లాలో మార్కాపూర్ కానీ, కనిగిరి కానీ అదేవిధంగా ఆర్డర్‌లో ఎక్కువ ఉంది కాబట్టి ఆ ప్రాంతానికి ఎక్కువ మంజూరు చేసి మాకు చెయ్యాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్: యెస్, రాధాకృష్ణ

**శ్రీ ఎ.రాధాకృష్ణ (తణుకు):** అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం జలసిరి పథకాన్ని ఇనీషియల్‌గా మెట్ట ప్రాంతానికే శాంక్షన్ చేసినా, ఈరోజు డెల్టాకు కూడా ఇచ్చినందుకు మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంట ఏ డెల్టా ప్రాంత రైతులకి ఈ పథకం చాలా ఎక్కువగా ఉపయోగపడుతుంది. పశ్చిమగోదావరి జిల్లాలో రూ. 83కోట్లతో, 7వేల జలసిరి బోర్లు వేసుకునే విధంగా లక్ష్యం పెట్టుకోవడం జరిగింది. కానీ సింగిల్ విండో పథకం ద్వారా అప్లికేషన్ ప్రాసెస్ ద్వారా ఫాస్ట్‌గా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఈరోజు జియోలాజికల్ సర్వే కానీ, ఎలక్ట్రిసిటీ కానీ... ఇవన్నీ కూడా కొంత సమయం పడుతుంది. అవన్నీ కూడా ఇంకా ఫాస్ట్‌గా చేస్తే అది రైతులందరికీ కూడా చాలా ఎక్కువగా ఉపయోగపడుతుంది. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: మినిష్టరు గారూ..

**శ్రీమతి కిమిడి మృణాళినిః** అధ్యక్షా టైమ్‌బౌండ్ అనేది ఎప్పటికప్పుడు మారుస్తున్నాం. ఆ విధంగా టైమ్‌బౌండ్ పెట్టడం వల్ల త్వరగా పనులు పూర్తిచేసి ఖరీఫ్‌లో ఇవ్వాలనే ఉద్దేశంతో చెయ్యడం జరిగింది. అదేవిధంగా సోలార్‌ను అనుసంధానం చేస్తే బాగుంటుందనే విషయాన్ని కూడా తెలియజేశారు. తప్పకుండా సోలార్‌ను కూడా అనుసంధానం చెయ్యడం జరుగుతుంది. ఇందులో 5శాతం మాత్రమే ఎస్సీ,ఎస్టీలకు only on electrification on motors పైన ఉంది. డ్రిల్లింగ్ అనేది పూర్తిగా ప్రభుత్వం free of cost లో చేస్తుంది. ఇందులో ఎస్సీ కార్పోరేషన్‌కు ఏవిధమైన సంబంధం లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ప్రాంతాలతో సంబంధం లేకుండా ఎక్కడ సేఫ్‌జోన్ ఉంటే అక్కడ ఇవ్వడం జరుగుతుంది. ప్రకాశం జిల్లాలో 101881బోరుబావులు శాంక్షన్ చెయ్యడం జరిగింది. అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లలో 11,913బోరుబావులు శాంక్షన్ చెయ్యడం జరిగింది. తప్పకుండా పూర్తిస్థాయిలో తొందరగా చేస్తాం.

MR.SPEAKER: O.K .Last Question 2287 (120) Minister for Irrigation.

**సర్వశ్రీ**
**ఆదిమూలపు సురేష్,**
**గొట్టిపాటి రవికుమార్,**
**పోతుల రామారావు,**
**ఎం.ఎల్.ఏ.లు**

**గౌరవనీయులైన జలవనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః**

అ) త్రాగునీటి ప్రయోజనం కోసం ఎన్ఎస్‌పి కుడి కాలువ నుండి నీటిని విడుదల చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా ; అయితే, ఎప్పుడు, ఎంత పరిమాణంలో విడుదల చేస్తారు. ;

ఆ) ఎన్ఎస్‌పి కాలువ నుండి గుంటూరు జిల్లా కన్నా ముందే ప్రకాశం జిల్లాకు కొంత నీటిని విడుదల చేయడానికి అవకాశం ఉన్నప్పుడు, ప్రకాశం జిల్లాకు విడుదల చేయడానికి ముందే గుంటూరు జిల్లాకు మొదట నీటిని విడుదల చేసిన విషయం వాస్తవమేనా ;

ఇ) ఎన్ఎస్పి కుడి గట్టు కాలువపై 85/3 మైలురాయి వద్ద సరి అయిన లాకింగ్ లేని కారణంగా దొంగతనం ఎక్కువగా జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా?

**జలవనరుల శాఖ మంత్రి(శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):**

అ) అవునండీ, వివరాలను అనుబంధం-1 గా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

**అనుబంధం-1**

**శాసనసభ ప్రశ్న నెం.2287 లోని (ఎ) ఖండానికి సమాధానం**

ఈ క్రింది కాలాలలో విడుదల చేసిన త్రాగునీటి వివరాలు:

| | | | | |
|---|---|---|---|---|
| 1. | మొదటి విడత | ఆగస్టు/సెప్టెంబరు, 2015 | - | 3.799 టిఎంసి |
| 2. | రెండవ విడత | నవంబరు, 2015 | - | 6.012 టిఎంసి |
| 3. | మూడవ విడత | మార్చి, 2016 | - | 2.512 టిఎంసి |
| | | మొత్తం | - | 12.323 టిఎంసి |

**మిస్టర్ స్పీకర్:** సురేష్..

శ్రీ ఆదిమూలపు సురేష్: ధన్యవాదాలు అధ్యక్షా, మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు. ఎందుకంటే ఈ సమస్య తాగునీటి అవసరాలను తీర్చే సమస్య. మూడువిడతలుగా మంచినీరు విడుదల

చేశామని చెప్పారు. 2015సంవత్సరం నుంచి సమాచారం ఇస్తూ వచ్చారు. మొత్తం మూడు విడతలుగా అంటే మార్చి,2016 లో కూడా 2.5టిఎంసి నీళ్లు విడుదల చేశామని చెబుతున్నారు.

**10.20am (9)**

ఇక్కడ మంత్రివర్యులు గమనించాల్సింది ప్రధానంగా ఏమంటే, మీకు కూడా తెలుసు. ఈ నాగార్జున సాగర్... ఈ రైట్ బ్యాంక్ కెనాల్... సాగునీటి అవసరాలు పక్కన పెడితే, డ్రింకింగ్ వాటర్ కింద గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లా.., Prakasam district 90 percent of the drinking water requirements of the District are being met out of NSP canal. కేవలం 10 శాతం గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను తీసుకుంటాం. అయితే నీళ్లు మొన్న కూడా 23వ తారీఖున నీళ్లను release చేయడం జరిగింది. మంత్రి గారి సమాధానంలో అది లేదు. దానికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

Basically, what we would like to bring to the notice of the Hon'ble Minister is that for the total requirement of the water for Prakasam District, the Irrigation Department gives 6 TMC of water. మొదటి విడతలో రెండున్నర టిఎంసీలు నీళ్ళివ్వడం జరిగింది. అది మాకు రాలేదు. ఇంకొక చోట పెట్టడం జరిగింది. మీ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, ఏ నీళ్లు ఇచ్చినా కూడా discharges కరెక్టుగా లేవు. ఉదాహరణకు ఈ NSP canal మాకు 85 బెడ్త్ దగ్గర ఎంటర్ అవుతున్నప్పుడు.. మాకు 3700 క్యూసెక్కుల వరకు డిజైన్ కెపాసిటీ ఉంది. ఎప్పుడూ 2000, 2500 క్యూసెక్కుల వరకు కూడా మాకు రాలేదు. మంత్రివర్యుల గారికి కూడా తెలుసు. రెండు సంవత్సరాల కాలంలో వారు ప్రత్యక్షంగా దీనిని చూడడం జరిగింది. కాని వారు చెప్పడం లేదు. ఈరోజుకి రామతీర్థం రిజర్వాయర్‌కు ఇంతవరకు నీళ్లు రాలేదు. రామతీర్థం రిజర్వాయర్‌కు 800 క్యూసెక్కులు నీళ్లు రావాలంటే, ఒంగోలు బ్రాంచ్ కెనాల్ దగ్గర కనీసం 1500 క్యూసెక్కులు వాటర్ రావాలి. ఎందుకంటే, NSP canal నుంచి దర్శి బ్రాంచ్ కెనాల్, దర్శి బ్రాంచ్ కెనాల్ నుంచి ఒంగోలు బ్రాంచ్ కెనాల్, ఒంగోలు బ్రాంచ్ కెనాల్ నుండి 23 కిలోమీటర్ దగ్గర ఈ యొక్క రామతీర్థం రిజర్వాయర్ ఉంది. ఈ కెనాల్ అంతా డ్రై అయిన తరువాత Again, you are releasing the water. Every time canal డ్రై అయ్యేంతవరకు ఆగిన తరువాత You think about the evaporation losses. For every tmc of water, 25-30% of water will be wasted as evaporation losses. 30శాతం ఎవరికి ఉపయోగపడుతుంది? దయచేసి మంత్రివర్యులు ఈ అంశాన్ని గమనించాలి. ప్రకాశం జిల్లాలో గత మూడు రోజుల నుంచి ఏ పేపర్ చూసినా, ఏ దినపత్రిక చూసినా పతాక శీర్షికల్లో ఇదే అంశాన్ని చర్చిస్తున్నారు. దయచేసి మంత్రివర్యులు దీని గురించి ప్రత్యేక దృ

ష్టి పెట్టి We are only requesting the Hon'ble Minister to improve discharges and at the same time, when you are releasing that much of water for two districts, ఈ రెండు జిల్లాలకు సమానంగా పంచుకోవాలని అన్నారు. సమానంగా ఎలా పంచుకుంటాము? అక్కడంతా రాజకీయంగా బలంగా ఉన్నారు. మా దగ్గర ఎవ్వరూ లేరు. మీరు వాటర్ release చేసినా గానీ తమరి నియోజకవర్గమైన సత్తెనపల్లి గానీ, కోటప్పకొండ అయినా, అక్కడ అయిన తరువాత గానీ మా దగ్గరకు వస్తుంది. సమానంగా అనే పదం పెట్టించి, మాకు అన్యాయం చేస్తున్నారు. We need lot of intervention from the Revenue Department, Irrigation Department, RWS Department and Municipal Administration Department. దయచేసి మంత్రి వర్యులు ఇది గమనించాల్సిన అవసరం ఉందని మీద్వారా మంత్రిగారికి చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సాంబశివరావు గారూ.

శ్రీ ఏలూరి సాంబశివ రావు (పర్చూరు): స్పీకర్ సార్. మొదటగా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఎందుచేతనంటే, ప్రకాశం జిల్లాలో ఉన్న తాగునీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు, జలవనరుల శాఖామంత్రిగారు ప్రత్యేక చొరవ తీసుకొని కృష్ణా బోర్డుతో మాట్లాడి దాదాపు 4.5 టిఎంసీల నీటిని నాలుగు రోజుల క్రితం తీసుకోవడం జరిగింది. ఎంతో ప్రణాళిక బద్ధంగా గుంటూరు, ప్రకాశం రెండు జిల్లాలకు ఒక చుక్క నీళ్లు కూడా వృథా కాకుండా రెండు జిల్లాల తాగునీటి అవసరాలు తీర్చడానికి చక్కగా ప్లాన్ చేశారు. అయితే, గతంలో పది సంవత్సరాలు కాలువల నిర్వహణ మీద సరిగ్గా మానిటరింగ్ లేకపోవడం ఎక్కడికక్కడ స్ట్రక్చర్స్ దెబ్బతినడం వలన ఈ వాటర్ డిస్ట్రిబ్యూషన్‌లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం వలన గౌరవ ముఖ్యమంత్రిగారు పది సంవత్సరాలు తరువాత నాగార్జున సాగర్ కుడి కాలువ మీద దాదాపు 200కిలోమిటర్లు ప్రయాణం చేసి ఎక్కడికక్కడ అధికారులకు సూచనలు చేసి అన్ని కూడా ప్రిపేర్ చేశారు. ఇప్పుడు ఒంగోలు పట్టణంలో ఉన్న నీటిని ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని, అలాగే పర్చూరు నియోజకవర్గంలో ఉన్న నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని నిన్న కూడా గౌరవ మంత్రిగారు సిద్ధా రాఘవరావు గారూ, అలాగే మా నియోజకవర్గంలో, మా జిల్లాలో ఎమ్మెల్యేలు కూడా కాలువల మీదనే ఉన్నాం. అయితే, ఈరెండు జిల్లాల మధ్య ఉన్న ఈ సమస్యను అధికారులు కూడా ఒక స్పెషల్ ఆఫీసర్‌ను కూడా నియమించడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా ఎక్కడికక్కడ సమన్వయంతో వాటర్ distribute చేస్తే ఇబ్బంది ఉండదని తెలియజేస్తున్నాను. కాలువ నిర్వహణను పూర్తిగా పటిష్ట పర్చడం, అలాగే ఏదైతే

ప్రభుత్వానికి ఇప్పటి వరకు నివేదికలు వచ్చాయో, ఆ పనులు కూడా పూర్తి చేసినట్లయితే భవిష్యత్తులో ఈ సమస్య ఉండదు కాబట్టి, గౌరవ మంత్రిగారు చొరవ తీసుకొని ఈ విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్తున్నాం.

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి) : స్పీకర్ సార్, మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువెళుతున్నాం. మంత్రిగారు ఇచ్చిన మొదటి క్వశ్చన్‌కి సమాధానంగా నవంబర్‌లో 6000క్యూసెక్కుల నీళ్లు మా అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కి ఇచ్చామని చెబుతున్నారు. అందులో కేవలం 2టిఎంసీలు మాత్రమే ప్రకాశం జిల్లాకు ఇచ్చారు. ముఖ్యంగా అద్దంకి ప్రాంతంగానీ, పర్చూర్ ప్రాంతంగానీ అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు మాత్రం ఒక టిఎంసీకి మించి మాకు నీళ్లు రాలేదు. వాస్తవంగా అద్దంకి బ్రాంచ్ కెనాల్ దగ్గర 18వ మైల్ దగ్గర మా జిల్లాకు సంబంధించిన 2టిఎంసీలు నీళ్లు ఇచ్చారని చెప్పారు. ఇక్కడ గణాంకాలు చూస్తే మాత్రం ఇవన్నీ కూడా అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి అధికారుల దగ్గర నుంచి తెచ్చిన లెక్కలు. దాదాపు 1.2 టిఎంసీలకు మించి నీళ్లు రాలేదు. అవి కూడా 16వ తారీఖు నుంచి రిలీజ్ చేస్తే మా జిల్లాకు వచ్చే సరికి మూడు రోజులు పడుతుంది. తరువాత last రెండు రోజుల ముందు ఆపేస్తే, తరువాత 13రోజులు నీళ్లు కాలువలోకి వస్తే, 8రోజులు మాత్రం సక్రమంగా పారినాయి. 700క్యూసెక్కుల నుంచి సుమారుగా 650క్యూసెక్కులు నీళ్లు పారలేదు. దీని వలన కొన్ని చోట్ల మేజర్‌లకు ఎక్కడం లేదు. కొన్ని చోట్ల నీళ్లు చెరువులకు పెట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది.

సార్, మీ ద్వారా చెబుతున్నాను. నవంబర్‌లో ఇచ్చిన నీళ్లతో 30శాతానికి మించి మా చెరువులు ఎక్కడా నిండలేదు. ఎక్కడ కూడా సరైన మానిటరింగ్ లేదు. జిల్లా అధికారులు గానీ, కలెక్టర్లు గానీ వీళ్లందరూ కూడా కాలువల మీదకు వచ్చిన పరిస్థితి ఎక్కడా కూడా కనబడటం లేదు. మొన్న ఈ మధ్య మళ్లీ నవంబర్‌లో release చేశామని అన్నారు. దాదాపు 2.5టిఎంసి వాటర్ release చేశారు. కోటప్పకొండ అవసరాలకో మిగతా వాటికో నీళ్లను release చేశారు. అందులో కూడా మా ప్రకాశం జిల్లాకు ఎక్కడ కూడా నీళ్లు రాలేదు. నిన్న, మొన్న, మూడు రోజుల క్రితం కూడా వాటర్‌ను release చేశారు. మా జిల్లా నుంచి అధికారులు 3.2టిఎంసిల నీళ్లు మా జిల్లాకు కావాలని అడుగుతున్నారు. మా జిల్లాకు ఎన్ని నీళ్లు ఇస్తున్నారు, మా జిల్లాకు నీళ్లు ఇచ్చి పూర్తిగా నింపే అవకాశం ఉందా అని అడుగుతున్నాను. సార్ ఒకసారి వాస్తవంలోకి వెళ్లితే... మా జిల్లాకు మంచి నీళ్లు లేవు సార్ చాలా ఇబ్బంది ఉంది సార్. (మైకు కట్

చేయబడింది). దాదాపు జనవరి నుంచి ఇవాళ్టి వరకు మంచి నీళ్లు లేవు. ఒక్కనిమిషం సార్ ఇది చాలా ఇంపార్టెంట్ సార్. నీళ్లు లేవు సార్ చాలా ఇబ్బందిగా ఉంది.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. రామారావుగారూ.

శ్రీ పోతుల రామారావు (కందుకూరు): అధ్యక్షా, మా జిల్లా అటు ఈశాన్య రుతుపవనాలకు, ఇటు నైరుతి రుతుపవనాలకు చివరి భాగం. అక్టోబర్ వరకు రిజర్వాయర్‌లో స్టోరేజ్ చేసుకుంటే గానీ మేము గట్టెక్కలేం. పక్క జిల్లాలకంటే మాకు తక్కువ నీళ్లు కేటాయించడం వల్ల starting లోనే తాగునీటి సమస్య ఏర్పడింది. రెండవది, ఈ రామతీర్థం జలాశయం నుంచి కందుకూరు మున్సిపాలిటి జలాశయంకి వెళ్లాలి, ఒంగోలు వెళ్లాలి. కనిగిరిలో 233 habitations కూడా వెళ్లాలి. 1.3 టిఎంసిలు only రామతీర్థానికే కావాలి. మీరు రెండు టిఎంసిలు, రెండున్నర టిఎంసిలు ఇస్తే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల ద్వారా దర్శి ఇవన్నీకూడా ఎలా నింపాలి సార్? అలాగే దక్షిణ ప్రాంతంలో మాకు 2012-13వ సంవత్సరంలోకూడా సోమశిల నుంచి 1.5టిఎంసీలు రాళ్లపాడుకి ఇస్తామని అన్నారు. అది ఇంకా పూర్తి కాలేదు. నిన్న నెల్లూరు జిల్లా కలెక్టరు గారు మా రాళ్లపాడుకి వచ్చారు. అక్కడ కూడా ఆర్‌డబ్ల్యుఎస్ వాళ్లు కనీసం 8mcft వాటర్ ఉండాలని ముందే వాళ్లు requisition ఇచ్చారు. అది ఆల్‌రెడీ 48కి డ్రాప్ అయిపోయింది. అందువలన పైన గండిపాడు రిజర్వాయర్‌లో కొంత నీళ్లు ఉన్నందున మంత్రిగారు intervene అయ్యి అక్కడ నుంచి మంచినీటి అవసరాల కోసం మా కందుకూరు నియోజకవర్గానికి, రాళ్లపాడుకి వచ్చేట్లుగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, కృష్ణా బేసిన్‌లో, మహారాష్ట్ర కర్ణాటకలో ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడం వల్ల సుమారు 600 నుంచి 700టిఎంసిలు మనం శ్రీశైలంకి, నాగార్జున సాగర్‌కి వస్తాయని ఆశించాం. ఈ సంవత్సరం catchement areaలో కేవలం ఆల్మట్టి నుంచి చుక్క నీళ్ళు రాలేదు. తుంగభద్ర నుంచి ఒక చుక్క రాలేదు. కేవలం catchement areaలో శ్రీశైలం దగ్గర 66టిఎంసిలు వస్తే, ఆ 66టిఎంసిలు కూడా రాయలసీమ ప్రాంతం, అట్లాగే కృష్ణా గుంటూరు, ప్రకాశం, అట్లాగే ఇటు నల్గొండ, ఖమ్మం, కృష్ణా, మెట్ట ప్రాంతం ఇవన్నీ కూడా హైదరాబాదు కోటిమంది ప్రజలు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వచ్చిన కేవలం 66టిఎంసిలలో రేపు వచ్చే జూన్ వర్షాల వరకు కాపాడుకోవలసిన బాధ్యత ఉంది. దాని మీద కృష్ణా రివర్ వాటర్ మెనేజ్‌మెంట్ బోర్డు ఎప్పటికప్పుడు సమీక్షించి ఈ నీరు విడుదల చెయ్యడం జరుగుతుంది. ప్రత్యేకంగా మీకు కూడా ధన్యవాదాలు తెలియజెయ్యాలి.

మొన్న కోటప్పకొండకు లక్షలాది మంది భక్తులు వస్తే గతంలో ఇరిగేషన్ మంత్రిగా మీరు పనిచేసిన అనుభవం, అట్లాగే మా డిపార్ట్‌మెంట్ అందరితో co-ordinate చేసుకొని ఆ రెండున్నర టిఎంసిల్లో, ఒకటి ఒకటిన్నర టిఎంసి ఆ కోటప్పకొండ లక్షలాది మంది భక్తులను ఆరోజు మంచి నీళ్లు ఇచ్చి ఆ ప్రాంతంలో కాపాడటం జరిగింది. అట్లాగే ప్రకాశం జిల్లాలో గౌరవ సభ్యులు సురేష్‌గారు గానీ, సాంబశివరావుగారు గానీ, రవి గానీ, రామారావు గారు గానీ, జనార్ధన్ గారు, నిన్న మంత్రిగారు కూడా మండుటెండల్లో 100కిలోమీటర్లు కాలువల మధ్య తిరిగారు.

**ఉ.10.30(10)**

అధ్యక్షా, టిఎమ్‌సీల లెక్క పక్కన పెట్టి చిట్టచివరి ప్రాంతాలలోని చెరువులకు కూడా నీరు వెళ్లాలి. అదేవిధంగా 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిట్టచివరి ప్రాంతమైన రామతీర్థానికి కూడా నీరు వెళ్లాలి. అలా వెళితే దాని చుట్టుపక్కల ప్రాంతాలలోని చెరువులకు, గౌరవ సభ్యులు చెప్పిన గ్రామాలకు కూడా నీరు వెళ్లి తద్వారా 15 లక్షల మంది ప్రజలకు లబ్ది చేకూరుతుంది. నిన్ననే ఇద్దరు సీనియర్ అధికారులను కాలవల మీద పనులకు డెప్యూట్ చేయటం జరిగింది. ప్రతి చెరువు కూడా నిండాలన్న ఉద్దేశంతో మా ప్రిన్సిపల్ సెక్రటరీని కూడా కాలవల మీదకు పంపిస్తాను. పంపు, మోటారు మొదలైనవి ఎక్కడ ఏ అవసరమొచ్చినా పెట్టుకోమని ఆదేశాలు కూడా ఇవ్వటం జరిగింది. రాబోయే జూన్ నెలలో వర్షాలు వచ్చేలోపు మనం ఈ నీటిని ప్రకాశం జిల్లాలోని చిట్టచివరి ప్రాంతాలు, అదేవిధంగా గుంటూరు జిల్లాలోని చిట్టచివరి మెట్టప్రాంతాలైన నరసరావు పేట, చిలకలూరిపేట కనిగిరి తదితర ప్రాంతాలు ఏవైతే గౌరవ సభ్యులు చెప్పారో ఆ ప్రాంతాలన్నింటికీ ప్రభుత్వం బాధ్యత తీసుకొని జిల్లా కలెక్టర్ల మీద బాధ్యత పెట్టటం జరిగింది. రెవిన్యూ, ఇరిగేషన్ డిపార్టుమెంట్లు ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతిరాజ్ డిపార్టుమెంట్లతో మరియు మునిసిపాలిటీలతో, మునిసిపల్ కార్పోరేషన్లతో కోఆర్డినేట్ చేసుకుని మంచినీటి కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విలువైన సలహాలూ, సూచనలు కూడా పరిగణనలోకి తీసుకొని ప్రకాశం జిల్లాలో కాని, గుంటూరు జిల్లాలో కాని మంచినీటియెద్దడి రాకుండా ఈ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది.

MR.SPEAKER: Question Hour is over. Now, we will take up Government Bills.

**GOVERNMENT BILLS**

**1. The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2010:**

SRI K. ATCHENNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT (ON BEHALF OF THE DEPUTY CHIEF MINISTER FOR REVENUE) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016.

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

2**. The Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016.**

SRI K. ATCHENNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT (ON BEHALF OF THE CHIEF ) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016.

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

3.**Damodaram Sanjeevayya National Law University (Amendment) Bill, 2016**

SRI K. ATCHENNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT (ON BEHALF OF THE CHIEF ) Sir, I beg to move:

"That leave be granted to introduce Damodaram Sanjeevayya National Law University (Amendment) Bill, 2016.

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce Damodaram Sanjeevayya National Law University (Amendment) Bill, 2016.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

**ANNOUNCEMENT**

"I am to announce to the House that the following Bills will be taken up by the Assembly on 28th March, 2016 and the amendments to the Bills will be received upto 2.00 P.M. today i.e. 26th March, 2016.

1. The Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 (L.A.Bill.No.1 of 2016).
2. The Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 (L.A. Bill No.2 of 2016).
3. The Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 (L.A. Bill No.3 of 2016).

4. Damodaram Sanjeevayya National Law University (Amendment) Bill, 2016(L.A.Bill Nol.5 of 2016).

5. The Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 (L.A.Bill No. 5 of 2016).

6. The Andhra Pradesh Rights in Land Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 (L.A. Bill No.6 of 2016).

MR.SPEAKER: Now, let us take up the Demands for Grants.

**<u>DEMANDS FOR GRANTS:</u>**

B SRI P.NARAYANA, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4728,94,74,000/- UNDER Demand No.XVII (17) – Municipal Administration and Urban Development"."

SMT. K.MRUNALINI, MINISTER FOR RURAL DEVELOPMENT, HOUSING, SANITATION) : (ON BEHALF OF MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL WATER SUPPLY, NREGS) : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.57,53,89,56,000 /- under Demand No.XxxI (31) – Panchayat Raj".

SRI K. ATCHENNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS, SKILL DEVELOPMENT AND ENTREPRENEURSHIP, (ON BEHALF OF THE DEPUTY CHIEF MINSITER IN-CHARGE OF REVENUE, STAMPS AND REGISTRATION) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2292,49,68,000 /- under Demand No.V (5) – Revenue; Registration and Relief".

SMT. K.MRUNALINI, (MINISTER FOR RURAL DEVELOPMENT, HOUSING, SANITATION) : Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.10434,76,77,000/- under Demand No. XXXII (32) – Rural Development”.

SRI KOLLU RAVINDRA, (MINISTER FOR B.C. WELFARE & EMPLOYMENT, HANDLOOM & EXCISE): Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.378,30,03,000/- under Demand No.VI (6) (32) – Excise Administration”.

SRI K. ATCHENNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS, SKILL DEVELOPMENT AND ENTREPRENEURSHIP, (ON BEHALF OF THE MINSITER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS) Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.383,92,65,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration”.

SRI SIDDA RAGHAVA RAO, (MINISTER FOR TRANSPORT, ROADS & BUILDINGS) Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.150,77,64,000/- under Demand No.VIII (8) – Transport Administration”.

SRI N.CHINA RAJAPPA, (DEPUTY CHIEF MINISTER FOR HOME, DISASTER MANAGEMENT): Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs. 4785,40,87,000/- under Demand No.X (10) – Home Administration.

MR, SPEAKER: Demands moved.

**Cut Motions from 111 to 136 are deemed to have been moved**.

**(Ref. Annexure 1)**

**MR.SPEAKER: Now, we will go into the Zero Hour.**

## జీరో అవర్

**శ్రీ కొరముట్ల శ్రీనివాసులుః** అధ్యక్షా, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మా జిల్లాలోని రైతులు వేసుకున్న పంట తీవ్రంగా నష్టపోయింది. అదేవిధంగా గత రెండేళ్లుగా వచ్చిన తుపానులు, వరదలు తదితర ప్రకృతివైపరీత్యాల కారణంగా కూడా నా నియోజకవర్గంలోని ఐదు మండలాలలోనూ పంటనష్టం తీవ్రంగా జరిగింది. మాది కడప జిల్లా అయినప్పటికీ కోస్టల్ బెల్ట్ అంటారు. మా దగ్గర ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయి, నిమ్మ, మామిడి తదితర హార్టికల్చర్ పంటలు వేల ఎకరాలలో వేసివున్నారు. గత నవంబర్ నెలలో కురిసిన వర్షాల కారణంగా ఓబులవారిపల్లిలో దాదాపు 240 మంది రైతులు వేసుకున్న తమలపాకుల పంట పూర్తిగా నేలమట్టమైంది. అయినా ఎక్కడా కాంపెన్సేషన్ కింద రూపాయి కూడా చేతికొచ్చే పరిస్థితి లేకుండాపోయింది.

**ఉ.10.40 (11)**

అదే విధంగా అక్కడ అరటి సాగు ఎక్కువగా ఉంది. చిట్వేల్, ఓలేరుపల్లి, కోడూరు మండలాలలో రైతులు అరటి పంట సాగు చేస్తే వేలాది ఎకరాలలో పంట దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ గురించి మా ద్వారా జిల్లా కలెక్టరుకు పంపించాం. కానీ వారికి ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదు. లేఖల ద్వారా జిల్లా కలెక్టరుకు కూడా విన్నవించాం. కానీ ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా పరిహారం అందలేదు. మీ ద్వారా మేం అడిగేదేమంటే పంటను నష్టపోయిన రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఉంది. సాగుచేసిన రైతులందరూ కూడా ప్రకృతి వైపరీత్యాలవలన తీవ్రంగా నష్టపోయారు. రైతులు బాగుంటేనే ఈ రాష్ట్రం బాగుంటుంది. రైతులు నష్టపోయిన పంటకు పరిహారం ప్రభుత్వం చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ తలారి ఆదిత్య(సత్యవేడు) :** అధ్యక్షా, ధన్యవాదాలు. సత్యవేడు నియోజకవర్గంలో అటవీ భూమి చాలా ఎక్కువ ఉండడంతో గిరిజన జనాభా కూడా ఎక్కువగా ఉంది. గిరిజనులు అత్యంత

పేదరికంలో ఉన్నందున వారికి గతంలో భూములు కేటాయించినా కూడా వారికి ఆ భూములు ఎక్కడున్నాయో కూడా కనీసం చూపించి అందజేయలేదు. ఈ విషయం తెలియజేయగానే గౌరవ మంత్రి గోపాలకృష్ణారెడ్డి గారు ప్రత్యేకంగా మా నియోజకవర్గానికి వచ్చి రెవెన్యూ అధికారులను ఆదేశించినప్పటికీ ఆ ప్రాంత డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి సంయుక్త సర్వే చేస్తే తప్ప వారి భూములు ఎక్కడున్నాయో తెలిసే పరిస్థితి లేదు. అదే విధంగా గిరిజనులకు తాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. అదే విధంగా వారికి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో చాలా సమస్యలు వారికి ఉన్నాయి. గిరిజనుల సమస్యల పట్ల అటవీ శాఖ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మా నియోజకవర్గం జిల్లాకు దూరంగా చెన్నైకు దగ్గర కావడంతో ట్రాన్సిషన్ పీరియడ్‌లో ఉండడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి వారిని అభివృద్ధి చేయడానికి కొంత నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(శ్రీకాళహస్తి)ః** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకొంటాను.

**డా.బి.జయనాగేశ్వరరెడ్డి(ఎమ్మిగనూరు)ః** అధ్యక్షా, ధన్యవాదాలు. పూర్వ ప్రభుత్వాలు సాగునీటి రంగంమీద ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం మీద ఎటువంటి నిర్లక్ష్యం చూపించాయో అందరూ చూశారు. ఉదాహరణకు మా కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పులికన్ను ప్రాజెక్టు గురించి ఈ సభలో రెండోసారి ప్రస్తావిస్తున్నాను. ముఖ్యంగా గత సమావేశంలో నేను ప్రస్తావించిన విషయానికి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదంతో గౌరవ జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారి ఆశీర్వాదంతో పులికన్ను ప్రాజెక్టు మొదటి దశ అనుమతులు వచ్చాయి. రెండో దశ పనులు కూడా వెంటనే పూర్తి చేస్తే ఎమ్మిగనూరు నియోజకవర్గంతోబాటు మంత్రాలయం నియోజకవర్గంలో వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. తక్షణమే దానికి మిగిలిన చర్యలు కూడా తీసుకొంటే రాయలసీమ రైతాంగానికి పెద్ద మేలు చేసినవారవుతారని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకొంటాను.

**శ్రీ వై.సాయిప్రసాద్ రెడ్డి(ఆదోని):** అధ్యక్షా, నా నియోజకవర్గంలోని మండలాలలో గ్రామీణ రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. లింక్ రోడ్లు, అప్రోచ్ రోడ్లు కూడా చాలా అధ్వాన్న పరిస్థితులలో ప్రజలు ఆటోలలో కూడా తిరగలేని పరిస్థితి ఉంది. ఈ విషయంలో మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా మా నియోజకవర్గంలో కరవు వలన పశువులకు తాగేందుకు కూడా నీరు లేక ఇబ్బంది ఉంది. కాబట్టి మా నియోజకవర్గంలోని నీటి సమస్య మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టి నీటి సమస్యను తీర్చాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం):** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకొంటాం.

**శ్రీ పి.జి.వి.ఆర్.నాయుడు(విశాఖపట్నం పశ్చిమం):** అధ్యక్షా, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం మా విశాఖపట్నం నగరం. ఎన్ఎడి క్రాస్ రోడ్డుకు, బీఆర్‌టిఎస్ 100 అ.ల రోడ్డుకు, జాతీయ రహదారి అయిన ఎన్‌హెచ్-5కు ఉన్న కూడలి ఆ జంక్షన్. విశాఖపట్నం నగరంలోకి వచ్చే ప్రతి వాహనం ఈ జంక్షన్ నుంచే వెళ్లాలి. అలాంటి సెంటర్‌లో ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలని గతంనుంచే ప్రతిపాదన ఉంది. జాతీయ రహదారికి ఆల్టర్నేటివ్‌గా అనకాపల్లి నుంచి ఆనందవరం వరకు రహదారిని కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ హైవేగా డిక్లేర్ చేసిన తరవాత, ఆ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని జివిఎంసీకి బదిలీ చేసి మెట్రో ప్రాజెక్టుకు ప్రతిపాదించారు. మెట్రో ప్రాజెక్టులో హైవే కూడా ఇన్‌క్లూడ్ అయి ఉంటుందని భావించాం. కానీ అందులో ఆ ఫ్లైఓవర్ లేకపోవడం చాలా బాధాకరం. ఆ జంక్షన్ చాలా బిజీ జంక్షన్ కావడంతో ఒకవైపు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో ఎల్లప్పుడూ రద్దీగా ఉంటుంది. పరీక్షల సమయంలో ఆ జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్ కావడంతో 5, 10 నిమిషాలు కూడా ఆలస్యమవుతున్నది. విశాఖ నగరంలో చాలా ముఖ్యమైన, రద్దీ కలిగిన జంక్షన్. ఎయిర్‌పోర్టుకు వెళ్లేవారికి కూడా ఇక్కడ ట్రాఫిక్ జామ్ కావడంతో ఫ్లైట్స్ మిస్ అవుతున్నాయి. గౌరవ మునిసిపల్ పరిపాలన శాఖామాత్యులు ఇపుడు సభలో ఉన్నారు కాబట్టి వారు కాస్త శ్రద్ధ చూపించి ఎన్ఎడి ఇంక్షన్‌లో ఫ్లైఓవర్‌ను వెంటనే నిర్మించాల్సిన అవసరముంది. ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉన్నారు కాబట్టి అధికారులనుంచి ప్రతిపాదనలు తెప్పించుకొని త్వరితగతిన పరిష్కరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పి.నారాయణః** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వెంటనే తగు చర్యలు తీసుకుంటాను.

**SRI PHILLIP C.TOCHER:** Hon'ble Speaker Sir, Greetings to you Sir, I am bringing to your notice an issue for which urgent action is required to be taken up in Vijayawada City.

Yesterday, I have received about 200 telephone calls from Christians residing in Vijayawada city, stating that the sentiments of Christians are being put to shame in our Society by digging up the graves in Vijayawada city, to put up a new Fly over, at Bhavanipuram.

I would like to bring to your notice that if our Government will provide alternative sites and stop digging the graves, Christians are willing to shift the remains of their dead to new sites, with necessary prayers and Religious rituals.

Sir, I request you to kindly inform the Officers to kindly stop the work which is being executed on the site right now. I request you to kindly help the Christian Community and let the dead rest in peace. Thank you Sir.

**SRI PALLE RAGHUNATHA REDDY:** I have noted the contents. I will issue instructions to the concerned Officer immediately.

**శ్రీ జి.జయరాం(ఆలూరు)**ః అధ్యక్షా, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని గవర్నర్‌గారి ప్రసంగంలో చేర్చారు. ఇంతకు ముందు వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు అధికారంలో ఉండగా శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఆయన చనిపోయిన తర్వాత ఆ ప్రక్రియ మధ్యలో ఆగిపోయింది. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు జిల్లాలలో పర్యటించినపుడు వాల్మీకులను, రజకులను, వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పారు. గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పిన తరువాత కూడా కేంద్రానికి సిఫారసు చేస్తామంటున్నారు. ఇది చాలా అన్యాయం. త్వరలోనే కేంద్రంపై వత్తిడి తెచ్చి మా వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ రావెల కిశోర్ బాబు(ప్రత్తిపాడు)** ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకొని తెలియజేస్తాం.

**శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు(విశాఖపట్నం తూర్పు)**ః అధ్యక్షా, విశాఖ తూర్పు నియోజకవర్గంలో మినీ స్టేడియం కావాలని మంత్రి అచ్చెన్నాయుడుగారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తేది.12.03.2016న తూర్పు నియోజకవర్గంలోని ఆరిలోవ ప్రాంతంలోని పశుసంవర్థక శాఖకు చెందిన భూమి, సింహాచల

దేవస్థానం భూమితోబాటు జీవిఎంసి భూములు కూడా ఉన్నాయి కాబట్టి మినీ స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు ప్రతిపాదనలు పంపమని జిల్లా కలెక్టర్‌గారికి లేఖ కూడా రాశారు. కానీ ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ నుంచి స్పందన రాలేదు. దయచేసి వెంటనే ఈ విషయంలో తగు తీసుకోవాలని గౌరవ మంత్రి అచ్చెన్నాయుడుగారిని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె.అచ్చెన్నాయుడుః** అధ్యక్షా, గౌరవసభ్యులు రామకృష్ణబాబు గారు చెప్పిన విషయంపై వెంటనే చర్యలు తీసుకొని ఆ కార్యక్రమం పూర్తి చేస్తాం.

**శ్రీ బెందాళం అశోక్(ఇచ్ఛాపురం)ః** అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని ఏకైక చక్కెర కర్మాగారాన్ని 2003వ సంవత్సరంలో ప్రైవేటైజేషన్ చేశారు. అందుకు వ్యతిరేకంగా రైతులు ప్రైవేటైజేషన్ మీద హైకోర్టుకు వెళ్లగా ఇటీవలే ఆ కేసులో తీర్పు వెలువడింది. ఆ చక్కెర కర్మాగారాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రైవేట్‌పరం చేయడానికి వీలులేదని చెప్పింది. 2003లో ఆ కర్మాగారాన్ని పొందినవారు కూడా తాము ప్రభుత్వానికి చెల్లించిన మొత్తంతోబాటు దానిపై వడ్డీ కూడా తిరిగి చెల్లించినచో ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి తాము సిద్ధమని కూడా చెప్పారు. కాబట్టి ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వం పరిశీలించి, రైతుల తరపున ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకొని ఆ ప్రాంత రైతులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డి(కర్నూలు)ః** అధ్యక్షా,  ధన్యవాదాలు. కర్నూలు నగరంలో సుమారు ఏడు లక్షల జనాభా ఉంది. కర్నూలు నగరానికి సుంకేశుల బ్యారేజ్ చాలా ముఖ్యమైనది. ప్రస్తుతం ఆ బ్యారేజ్‌లో 0.4 టీఎంసీ నీరు మాత్రమే ఉంది. ఆ నీరు కేవలం ఒకటిన్నర నెలకు మాత్రమే సరిపోతుందని అంటున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లోని నీరు చూస్తే నెల రోజులు మాత్రమే వస్తుంది.

**10.50 am (12)**

తుంగభద్ర డ్యాము నుంచి ఇంకా మన రాష్ట్రానికి ఒక టిఎంసీ వాటర్ రావాలి. నేను గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే ఆ టిఎంసీ వాటర్‌ని ఎల్ఎల్‌సీ ద్వారా తీసుకు వచ్చి గాలిదిన్నె ప్రాజెక్టులో పెట్టి కర్నూలు

నగరానికి మంచినీటిని తెచ్చేలాగా మంత్రివర్యులు చర్య తీసుకోవాలని తమరిద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః** అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తప్పకుండా మంచినీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటాము.

**శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడి(కావలి)ః** సభకు నమస్కారం. అధ్యక్షా, కావలి పట్టణంలో పెదపవనిలో ఒక బ్రిడ్జిని రెండు సంవత్సరాల క్రితం మొదలు పెట్టడం జరిగింది. అది రైల్వే క్రాసింగ్ బ్రిడ్జి. వాస్తవానికి అక్కడ ప్రజలందరూ అండర్ పాస్ కావాలని అడుగుతున్నారు. కానీ తొందర తొందరగా బ్రిడ్జి పనులు మొదలు పెట్టి పనులు మధ్యలో ఆపేశారు. మొదలు పెట్టిన తరువాత పనులు ఆపేసి రెండు సంవత్సరాలైంది. కానీ అడిగితే డిజైను లోపమని చెబుతున్నారు. అది పూర్తి చేస్తే ప్రజలందరికీ రైల్వే క్రాసింగ్ వలన ఇబ్బంది లేకుండా ఉంటుంది.  అల్లూరు పట్టణంలో 5 సంవత్సరాల క్రితం ఆర్ అండ్ బీ వాళ్లు కాంక్రీటు రోడ్డు వేశారు. కానీ అక్కడ రెండు, మూడు ఇళ్లు అడ్డం ఉన్నాయని పూర్తి చేసిన రోడ్డుని కూడా ఉపయోగించకుండా ఒకవైపే ఉపయోగిస్తున్నారు. ఆరోడ్డుని పూర్తి చేయాలని చాలాసార్లు విజ్ఞప్తులు వస్తున్నా అది ఇంత వరకూ పూర్తి చేయలేదు. దానిని వెంటనే పూర్తి చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఆ రెండు విషయాలు కూడా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుంది.

**శ్రీ అత్తర్ చాంద్ బాషా(కదిరి)ః** ధన్యవాదాలు అధ్యక్ష. అనంతపురం జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు అనేది దక్షిణ భారతదేశంలోనే వెయ్యి మెగావాట్లతో చేస్తున్నారు. అందు కొరకు మా నియోజక వర్గంలో గుంటలు తవ్వుతున్నారు. అక్కడ రైతుల దగ్గరి నుంచి దాదాపు 7000 ఎకరాలు పట్టా భూములు, అసైన్డ్ భూములు తీసుకున్నారు. కానీ పట్టా భూముల్లో కొంత మందికి మాత్రమే డబ్బులిచ్చారు. ఇంకా 167 పాస్ బుక్‌లకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌లో పొందుపరచిన వారికే ఇంత వరకూ డబ్బు చెల్లించలేదు. అదే విధంగా సాగు రైతులు కూడా రోజూ ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే ప్రభుత్వం 1156 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఎన్‌టిపిసి ఇచ్చిన డబ్బులను బ్యాంకులో వేశారు. అది కూడా ప్రభుత్వం ఇంత వరకూ రైతులకు చెల్లించలేదు. దానితో వచ్చే వడ్డీ కూడా ప్రభుత్వం తీసుకుంటున్నది గానీ కేంద్రం నుంచి ఎన్‌టిపిసి చెల్లించిన డబ్బులు మాత్రం ఈ రాష్ట్రంలో

రైతులకు చెల్లించలేదు. రైతులు చాలా ఆందోళన చేస్తున్నారు. ప్రతీ రోజూ ఎంఆర్ఓ ఆఫీసు చుట్టూ, కలెక్టర్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం ఏదైతే ఎన్‌టీపీసీ తీసుకున్న పట్టా భూములకు డబ్బులు చెల్లించాలో వెంటనే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఎన్‌టిపిసిలో 100 మెగావాట్లు ఇచ్చిన తరువాత అక్కడ నిరుద్యోగులకు ఎక్కడా ఉద్యోగావకాశాలు లేకుండా పోతున్నాయి. ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు ఈ పరిశ్రమ 7000 ఎకరాలు తీసుకుంటున్నప్పుడు దాదాపుగా ఈ నియోజక వర్గానికి 10,000 మందికి ఉపాధి కలగాలని చెబితే ఒక మెగావాట్‌కు 5 మందిని తీసుకుంటామని చెప్పారు. ఇప్పుడు చూస్తే ఎన్‌టిపిసి ద్వారా రిక్రూట్‌మెంటు లేదు. ప్రైవేటు సంస్థలంటున్నారు. ప్రైవేటు సంస్థలు ఇష్టారాజ్యంగా నాణ్యత లేకుండా పనులు చేసుకుంటున్నారు. ఎక్కడికక్కడ ప్రైవేటు సంస్థలు పనిచేసుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు రైతులకు చెల్లించకుండా ఎన్‌టిపిసి ఇచ్చిన డబ్బులు కూడా రైతులకు ఇవ్వలేని పరిస్థితుల్లో రైతులందరూ పెద్ద యెత్తున ఆందోళన చేస్తున్నారు. కాబట్టి దయచేసి మీద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. రైతులు చాలా బాధల్లో, కష్టాల్లో ఉన్నారు. 70, 80 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములన్నీ వాళ్ల దగ్గరి నుంచి తీసుకుని వాళ్లకు డబ్బులు చెల్లించలేని పరిస్థితుల్లో రాష్ట్రం ఉంది. కాబట్టి వెంటనే వాళ్లకు డబ్బులు చెల్లించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కె.అచ్చెన్నాయుడుః** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం ఇప్పటికే ప్రభుత్వ దృష్టిలో ఉంది. తప్పనిసరిగా వీలైనంత తొందరగా సమస్యను పరిష్కారం చేస్తాం.

**శ్రీ బి.చిరంజీవులు(పార్వతీపురం)ః** ధన్యవాదాలు అధ్యక్ష. మా విజయనగరం జిల్లాలోని పార్వతీపురం డివిజన్‌కు ఒక ప్రత్యేకత ఉంది. మా నియోజక వర్గంలో పార్వతీపురం మునిసిపాలిటీ కూడా ఉంది. ఈ మునిసిపాలిటీలో ప్రజలు సుమారు లక్ష మంది ఉంటారు. గతంలో నిర్మించిన మంచినీటి పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. మా మునిసిపాలిటీ తరపున గతంలో కూడా కేంద్ర మంత్రి గారికి, మునిసిపల్ శాఖామాత్యులకు మంచినీటి సమస్య పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశాం. కాబట్టి దయచేసి ప్రభుత్వం పార్వతీపురం మునిసిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కారం కొరకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పి.నారాయణః** అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

**డా.నిమ్మల రామానాయుడు(పాలకొల్లు)**: ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు పాలకొల్లు పట్టణమంటే కళలకు, కళాకారులకు పుట్టినిల్లు. అల్లు రామలింగయ్య గారు గానీ, దాసరి నారాయణరావు గారు గానీ, కోడి రామకృష్ణ, రవిరాజా పినిశెట్టి, రేలంగి నరసింహారావు గారు గానీ, గజల్ శ్రీనివాస్, చేగొండి అనంత శ్రీరామ్ ఈ విధంగా ఎంతో మంది కళాకారులకు పుట్టినిల్లు పాలకొల్లు. ఇటువంటి ఎంతో మంది కళాకారులందరికీ ఆరోజు ఓనమాలు దిద్దింది పాలకొల్లు పట్టణంలో ఉన్న కొండాడ వెంకట రాజు రమణ గుప్త ఓపెన్ ఎయిర్ థియేటర్. అటువంటి కళాకారులందరికీ ఓనమాలు దిద్దిన ఓపెన్ ఎయిర్ థియేటర్ నేడు శిథిలావస్థకు చేరుకోవడం ద్వారా ఆ కళాపరిషత్తులు గానీ, కళా రంగాలకు తీవ్రమైన ఆటంకం, అవరోధం ఏర్పడుతుండటం వలన గత పుష్కరాల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి 15 మంది శాసన సభ్యులు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఆయనకు లేఖ ఇచ్చిన మీదట ముఖ్యమంత్రి గారు కూడా కలెక్టర్ గారికి స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. పాలకొల్లు పట్టణానికి కళల పట్ల ఉన్న ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని ఆ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ని ఎన్‌టిఆర్ కళాక్షేత్రంగా అభివృద్ధి చేయమని ఆదేశాలివ్వడం జరిగింది. ఆ ఆదేశాల మీద గౌరవ మంత్రివర్యులు కూడా సానుకూలంగా ఉన్నప్పటికీ సమయం ఎక్కువ అవుతోంది కాబట్టి దయవుంచి మీద్వారా ఎన్‌టిఆర్ కళాక్షేత్రాన్ని త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి**: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాం.

**శ్రీమతి వి.రాజేశ్వరి(రంపచోడవరం)**: ధన్యవాదాలు అధ్యక్ష. మా రంపచోడవరం నియోజక వర్గంలో ఏరియా ఆసుపత్రి ఉంది. అందులో లేడీ స్పెషలిస్టును వేస్తామని చెప్పారు. కానీ ఈరోజు వరకు కూడా వేయలేదు. చాలా అవసరం. కాబట్టి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా, నాకు ఈ అవకాశం ఇచ్చారు కాబట్టి ఒక్క నిమిషం. అధ్యక్ష.

**మిస్టర్ స్పీకర్**: జీరో అవర్‌లో ఒక సబ్జెక్ట్ గురించి మాత్రమే చెప్పాలి.

**శ్రీమతి వి.రాజేశ్వరి**: నా నియోజక వర్గంలో చాలా గ్రామాలున్నాయి. వాటికి తారు రోడ్లు వేశారు. కానీ ఫారెస్టు ఏరియాలో కొంచెం ఉండిపోవడం వలన ఫారెస్టు క్లియరెన్సు లేనందున అవి ఈరోజుకి కూడా పూర్తి కాలేదు. ఇప్పటికే మంత్రి గారికి కూడా చెప్పడం జరిగింది. కాబట్టి వెంటనే ఫారెస్టు క్లియరెన్స్ ఇప్పించి రోడ్లు పూర్తి చేసి మా గిరిజనులకు న్యాయం చేస్తారని మీద్వారా కోరుతున్నాను.

**డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు)**: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. మా శాఖ గురించి మాత్రమే కాకుండా రోడ్ల గురించి కూడా చెప్పారు. తప్పకుండా సంబంధిత మంత్రి గారికి కూడా తెలియచేసి తగు చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER: Now. The House is adjourned for tea break for 15 minutes.

**(Then the House adjourned at 10.59 a.m. for tea break for 15 minutes).**

**11.30 AM (13)**

**(విరామనంతరం సభ ఉదయం 11.30 లకు మరల సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR.SPEAKER: Discussion on Demands. Smt.Meesala Geetha.

**శ్రీమతి మీసాల గీత (విజయనగరం)**: ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్ల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్** : ఇప్పుడు ప్రవేశ పెట్టిన డిమాండ్స్ మాత్రమే కాదు ఇంతకు ముందు ప్రవేశపెట్టిన డిమాండ్స్ మీద కూడా మీరు మాట్లాడొచ్చు, సంబంధిత శాఖామంత్రిగారు సమాధానమిస్తారు.

**శ్రీమతి మీసాల గీత** : అధ్యక్షా, మహిళా సంక్షేమం సాధికారత స్వావలంబన ప్రభుత్వ మౌలిక సిద్ధాంతంగా మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న పరిపాలనలో భాగంగా మేము కూడా ఉన్నందుకు ఒక మహిళగా గర్విస్తూ మరి ఆనాడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, ఆంధ్రుల ఆత్మాభిమానం, ఆత్మగౌరవమైతే, ముఖ్యంగా కీర్తి శేషులు అన్న నందమూరి తారక రామారావు గారు, మన మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రుల ఆడపడుచులందరినీ అభిమానంగా, నోరారా పిలుస్తూ కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా,

ఆస్తిలో సగం హక్కును ఇప్పించడమే కాకుండా, వాళ్లు చిన్నప్పటి నుంచి చదువుకున్నట్లయితే చక్కగా అన్ని రంగాల్లో రాణిస్తారు, వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడతారు, ఏదైతే ఆకాశంలో సగం ఆస్తిలో సగమని చెప్పుకుంటున్నామో, అవన్నీ  నెరవేరగలగాలంటే విద్య చాలా అవసరమని ఆనాడే గుర్తించి, శ్రీమతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చేసి, ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో భరోసాగా ధైర్యంగా ముందుకు వెళ్లడానికి అంకురార్పణ చేసిన ఆ మహానుభావుడికి మహిళాలోకం తరఫున ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. నాటి నుండి కూడా తెలుగుదేశం పార్టీ, చిన్నప్పటి నుంచి చదువుకోవాలనే ఉద్దేశంతోనే ఆనాడు నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు బాలికల విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, కిలో మీటర్ల దూరం నడకతో వెళ్లడం ఇబ్బంది కాబట్టి, ఎంతో మంది మధ్యలో చదువు మానేస్తున్నారని, ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి బాలికల విద్యను ప్రోత్సహించడం జరిగింది. ఆ తర్వాత మళ్లీ నిర్లక్ష్యం కాబడిన బాలికల విద్యను  లేక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేవనే ఉద్దేశంతో ఆడ పిల్లలు స్కూలుకు రాకుండా మానేస్తున్న నేపథ్యంలో, ఇప్పటికీ వార్తా పత్రికల్లో చదువుతున్నవన్నీ ప్రభుత్వం సుమోటాగా తీసుకొని, అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఉండే విధంగా ఏర్పాటు చేసి, బాలికలు ఆనందంగా చదువుకోవడానికి, స్కూల్‌కు వెళ్లడానికి ఏర్పాటు చేస్తున్న విషయాన్ని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. అంతేకాకుండా ఈరోజు పుట్టుక ముందు నుంచి కూడా, పుట్టే ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండాలి, తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలి, గర్భిణీ స్త్రీలకు వారి ఆరోగ్యం మీద పూర్తి అవగాహన ఉండాలి, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 77శాతం వరకు పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలను చేయించడం గానీ పౌష్టికాహారాన్ని పూర్తి స్థాయిలో అందించడం గానీ, అన్న అమృతహస్తం పథకాన్ని తీసుకొచ్చి తద్వారా 3 లక్షల 45 వేల మంది గర్భిణీలకు పూర్తిగా ఒక భోజనాన్ని ఇవ్వగలగడమనేది మన ప్రభుత్వానికి మహిళల పట్ల స్త్రీ శిశు సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

ఇవే కాకుండా ఐసిడిఎస్ ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం, వాళ్ల ఆరోగ్య పరిస్థితిని బట్టి వాళ్లకు పూర్తిగా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటూ, తల్లిపాల వారోత్సవాలతోబాటు ఇప్పటికీ మూడు లక్షల మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలను ఏర్పాటు చేసి, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల వారి కుటుంబ సభ్యులకు అవగాహనను కల్పిస్తూ, చిన్నారుల పట్ల, తల్లిపిల్లల ఆరోగ్యంగా ఉండటం పట్ల అవగాహనను కల్పిస్తూ, 108 అంబులెన్స్ ద్వారా గర్భిణీ స్త్రీలను ఇంటి దగ్గర నుండి ఆసుపత్రికి తీసుకెళ్లడం, ఆసుపత్రిలో ప్రసవం జరిగిన తర్వాత తల్లిబిడ్డ కూడా చక్కగా ఆరోగ్యంగా ఉన్నారా అనేది చూసుకొని, దానిని బట్టి మళ్లీ వాళ్లను ఇంటి దగ్గర దింపడానికి అనుకూలంగా తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్‌ని

తీసుకువచ్చి, వాళ్లకి పౌష్టికాహార లోపం రాకుండా చూసుకునే నిమిత్తం వారు ఇంటికెళ్లేటప్పుడు రూ.1000లను అందజేస్తూ, అంతేకాకుండా 102 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఏ క్షణంలో ఎటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే చెప్పగలిగే విధంగా ఏర్పాటు చేసి, వాళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేసి, ఈరోజు 96 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లో జరిగే విధంగా చర్యలు తీసుకొని, ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు కూడా గర్భిణీ స్త్రీలకు, శిశువులకు, వృద్ధులకు, వికలాంగులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం ఉన్నదంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని మేము ఘనంగా చెప్పుకోగలిగేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా ఎవరైతే చిన్నారులు ఉన్నారో, స్కూల్‌కి, అంగన్‌వాడీ సెంటర్లకు వెళ్లినప్పటి నుంచి సాయంత్రం వరకు వాళ్లని చూసుకోవడానికి, మన ఇంటి దగ్గర ఇచ్చే దానికంటే కూడా, ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలు కూడా చాలా మంది ఉన్నారు, కాబట్టి అక్కడ ఉండే పిల్లలందరికీ కూడా చక్కటి ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటూ, అంగన్‌వాడీలుగా ఉండే వర్కర్లు, హెల్పర్లు, టీచర్ల తాలుకు జీతాలను కూడా పెంచుతూ, రూ.4000 ఉన్న జీతాన్ని రూ.7100లకు, అదే విధంగా రూ.2200 మరియు రూ.2900 ఉన్న జీతం ఉన్న హెల్పర్లుకు మినీ అంగన్ వాడీ హెల్పర్లకు రూ.4500 వరకు జీతాన్ని పెంచుతూ, వారికి కూడా ఉద్యోగ భద్రతను కల్పిస్తూ, ఇది పూర్తిగా మహిళలు మాత్రమే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో, ఐసిడిఎస్‌లో పూర్తి స్థాయిలో వీటన్నింటినీ బలోపేతం చేసిన ప్రభుత్వం మన ప్రభుత్వమని చెప్పుకోవడానికి నిజంగా సంతోషిస్తున్నాం.

ఇవి మాత్రమే కాకుండా ఎంఎంఆర్, ఐఎంఆర్ రేటును తగ్గేవిధంగా చర్యలు తీసుకోవడం, మహిళా దినోత్సవం రోజున ఏవైతే అసుపత్రుల్లో ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయో వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశంతో 200 మంది గైనకాలజిస్టులను, 100 మంది పీడియాట్రిషన్లను, 100 మంది అనస్తీషియన్లను, ఒక వెయ్యి మంది నర్సింగ్ సిబ్బందిని ఒక బృందం లాగా ఏర్పాటు చేసి చక్కటి ఆరోగ్యం ఉండే విధంగా వైద్య సేవలను అందించే విధంగా వాళ్లను ఏర్పాటు చేయడానికి మన ప్రభుత్వం కృషి చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆరోజు అనౌన్స్ చేశారనే విషయాన్ని తమరి ద్వారా ప్రజలకు అలాగే మన సభ్యులకు కూడా తెలియజేస్తున్నాను.

వీటిని ఏర్పాటు చేయడమే కాకుండా సామాజిక భద్రత భరోసా ఉండే విధంగా ఏర్పాటు చేయడానికి ఈరోజు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి, ఎవరైతే వృద్ధులు ఉన్నారో, చాలా మంది వాళ్ల పిల్లలు వారికి ఇద్దామన్నా వారి ఆర్థిక పరిస్థితుల వలన ఇవ్వలేని పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్నారని, ఇటు తల్లిదండ్రులు అటు పిల్లలు బాధపడుతున్న తరుణంలో, ప్రతి ఇంటికి ఒక పెద్దన్నగా పెద్ద కొడుకుగా ఈరోజు చంద్రబాబు నాయుడు గారు, ఈరోజు వితంతువులకు, వృద్ధులకు రూ.200 ఉండే పెన్షన్‌ను రూ.1000 లకు పెంచి సామాజిక భద్రత భరోసాను కల్పించారు. అలాగే వికలాంగులకు రూ.500గా ఉన్న పెన్షన్‌ను వెయ్యి పదిహేను వందలకు పెంచి ఇస్తున్న విషయాన్ని తమరికి తెలియజేస్తున్నాను.

అన్ని రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఇవ్వాలనే చిత్తశుద్ధితో వాళ్లందరికీ, అన్ని వర్గాల వారికి న్యాయం చేకూర్చడానికి, ఒక మంచి పరిపాలనను అందించడానికి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషిని మనందరం అభినందించాలనే విషయాన్ని తమరికి తెలియజేస్తున్నాను. వీటితోబాటు డ్వాక్రా సంఘాలనేవి ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారే మొట్టమొదటగా రూపాయి రూపాయి చొప్పున కూడబెట్టి మహిళలందరూ పొదుపు చేయాలనే కార్యక్రమాన్ని మొదలుపెట్టించి, ఆనాటి నుండి ఈనాటి వరకు రూపాయితో మొదలై ఈనాడు లక్షలాది రూపాయలను సంపాదించే విధంగా, లక్షలాది రూపాయలను మహిళలు పొదుపు చేసుకునే విధంగా, ఋణాలను తీసుకునే విధంగా చేసి, రూ.10 వేల చొప్పున పెట్టుబడి నిధి ఏదైతే ఉందో ఇప్పటికే రూ.3000 అందులోనే అందించడం జరిగింది. ఋణమాఫీ కంటే కూడా, ఋణమాఫీ చేస్తే మొత్తంగా వచ్చే అమౌంటు రూ.8500 కోట్లు అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలు ఎవరైతే ఉన్నారో, వాళ్లందరూ పూర్తి స్థాయిలో ఋణాలను పొందలేదు కాబట్టి, అందరికీ ఒకేలాగా ఇవ్వాలనే ఉద్దేశంతో ఈరోజు రూ.8866 కోట్లను అందరికీ పెట్టుబడి నిధి క్రింద ఇస్తూ, ఇచ్చిన రూ.3000 లకు బ్యాంకుల నుంచి నాలుగు రెట్లు ఆరు రెట్లు ఋణ సదుపాయాన్ని పొందే విధంగా చేసేలాగా ఇవాళ ప్రభుత్వం కృషి చేస్తోందనే విషయాన్ని తెలియజేస్తున్నాను

**ఉ. 11.40, (14)**

అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ క్రింద కేవలం రూ.270.00 కోట్లు విడుదల చేయగా, ఈరోజున మన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం ఒకే ఒక సంవత్సర

కాలంలోనే అందు నిమిత్తం ఇచ్చిన మొత్తం రూ.3వేల కోట్లతో పాటు వడ్డీ మాఫీ క్రింద మరో రూ.1,310.00 కోట్లు కలిపి మొత్తం రూ. 3,970.00 కోట్లు ఇవ్వడం జరిగిందనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డ్వాక్రా మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు ఈనాడు రేషన్ కార్డు ఇస్తే, మహిళల పేరుతో ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది. అలాగే ఇంటి లోన్ ఇస్తే, మహిళలపేరున, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా మహిళల పేరుమీదనే ఇవ్వడం జరుగుతోంది. మహిళలే వాటిని నిర్వహించడం వల్ల వారికి ఆర్థిక స్వావలంబన కల్గించే దిశగా ప్రభుత్వం నడిపిస్తుండటం జరుగుతోంది. మహిళలకు ఇండ్లను ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ద్వారా మంజూరుచేస్తే, మహిళల పేరునే వాటిని మంజూరు చేయడం జరుగుతోంది. ఇవాళ ప్రభుత్వం రేషన్ షాపు దుకాణాలను కూడా మహిళల పేరునే మంజూరు చేయడం జరుగుతోంది. అన్నింటిలో మహిళలకు అవకాశం కల్పిస్తూ, ఆర్థికంగా మహిళలు బాగునప్పుడే, మహిళలు విద్యాపరంగా ముందుకు వెళ్లినప్పుడే, మహిళలు అన్ని రంగాల్లో ముందుకువెళ్తారని ప్రభుత్వం భావించి, అన్ని విషయాల్లో, అన్ని రంగాల్లో ప్రభుత్వం మహిళలకు తోడ్పాటునందించడం జరుగుతోంది. గతంలో కంటే, ఈసారి చంద్రన్న సంక్రాంతి కానుక గానీ, రంజాన్ తోఫా గానీ హిందూ, క్రైస్తవ, ముస్లిమ్ మతాలకు ప్రభుత్వం తరఫున సరసమైన ధరలకే నిత్యావసర వస్తువులను, సరకులను ప్రభుత్వం అందించడం జరిగింది. తద్వారా ఆయా మతాలకు చెందిన ప్రజానీకం పండుగల సమయంలో సంతోషంగా కుటుంబసభ్యులందరూ కలిసి సుఖసంతోషాలతో పర్వదినాలను జరుపుకోవాలని ప్రభుత్వం భావించింది. ముఖ్యంగా మహిళా తల్లులు సంతోషంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావించి ప్రభుత్వం తరఫున చేయూతనివ్వడం జరుగుతోంది. ఈరోజున ప్రజల సంక్షేమాన్ని ఆశించి చిత్తశుద్ధితో చేయగల్గిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని, అందుకు నిదర్శనం ఈనాటి ప్రభుత్వమేననే విషయాన్ని, పేదప్రజానీకం సంక్షేమం కోసమే మన ప్రభుత్వ పరిపాలన జరుగుతోందనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈనాడు ఎవరైతే ఆదరణ లేకుండా ఉంటారో, ఎవరైతే సమాజంలో అనుకోని పరిస్థితుల్లో కష్టనష్టాలకు, నిరాదరణకు గురి అవుతుంటారో, అలాగే ఎవరైతే అనాథలుగా ఉంటారో, అటువంటి వారి కోసం ప్రభుత్వం ఈరోజు శిశువిహార్‌లు గానీ, బాలవిహార్‌లు గానీ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ఆశ్రమాలు గానీ తదితరవన్ని పూర్తి స్థాయిలో నడిచేట్టుగా చేస్తూ, ప్రభుత్వం అక్కున చేర్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఈరోజున రాష్ట్రంలోని మొత్తం పదమూడు జిల్లాల్లో డొమెస్టిక్ హోంలను ప్రభుత్వం ఏర్పాటుచేసి, చిన్న పిల్లల దగ్గర్నుంచి వయో వృద్ధుల సంక్షేమం కోసం

ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తోంది. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండేట్టుగా అన్ని విషయాల్లో తోడ్పాటునందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మహిళా లోకం ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ప్రభుత్వం ఈరోజున ప్రవేశపెట్టిన బిల్లులకు సంబంధించి, ప్రభుత్వం తరఫున గౌరవ ఆర్థిక శాఖామాత్యులు అన్ని శాఖలకు సముచితంగా బడ్జెట్ కేటాయింపులను చేసినందుకుగాను, అన్నింటిని బలపరుస్తూ, బడ్జెట్ పద్దులపైన ప్రసంగించే అవకాశం ఇచ్చిన మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

**MR SPEAKER:** Eswari garu, ten minutes only........

**శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు):** అధ్యక్షా, ఈరోజు ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో వారికి అందుతున్న వైద్యం చూసుకుంటే, ఏదైతే I.M.R. (Infant Mortality Rate) ఉందో, అది ప్రతి వెయ్యి మందికి 299 మంది వరకు మాతా శిశు మరణాలు జరుగుతున్న విషయం తమరికి తెలిసే ఉంటుంది. ముఖ్యంగా మీ ద్వారా నేను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామాత్యుల వారికి ఒకటి చెప్పదలిచాను. గతం నుంచి కూడా గిరిజన ప్రాంతాలలో ఏవైతే సి.హెచ్.సి.లు, పి.హెచ్.సి.లున్నాయో వాటిల్లో కచ్చితంగా రెగ్యులర్ డాక్టర్స్‌ను, నర్సులను, ఎ.ఎన్.ఎం.లను తదితర సిబ్బందిని ఏర్పాటు చేయాలని గతంలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ, మేమేదైతే ప్రభుత్వం దృష్టికి గతం నుంచి చెబుతున్నామో, ఈనాటికి కూడా ప్రధానమైన సి.హెచ్.సి.ల్లో, పి.హెచ్.సి.ల్లో Gynecologists గానీ, Pediatricians గానీ, Anesthetists గానీ ఎవరూ ఏర్పాటు కాబడలేదు. ముఖ్యంగా మా గిరిజన ప్రాంతాల్లో ఏదైనా సరే ప్రమాదం గానీ, జబ్బున కాని పడిన రోగికి సత్వర వైద్యం అందాలన్నా అక్కడ క్షేత్ర స్థాయిలో కాకుండా మాకు దిగువ ప్రాంతాలైన విశాఖపట్టణానికో, విజయనగరానికో, శ్రీకాకుళంలోని ప్రధాన ప్రభుత్వాసుపత్రులకు రోగులను వైద్యం నిమిత్తం తరలించాల్సి వస్తోంది. కానీ, ఆ విషయంలో గిరిజనులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం ఇచ్చిన వెంటనే 108 వాహనంలో తీసుకువెళ్లి ప్రభుత్వాసుపత్రుల్లో రోగులను దింపి వస్తారు కానీ, అక్కడ కూడా ఒక్కొసారి సరైన వైద్యసదుపాయం అందకపోవడం వల్ల చాలా అవస్థలు గిరిజన ప్రజానీకం పడుతున్నారు. చాలా బాధలు గిరిజన ప్రజానీకం పడుతోంది. మేం ఇంకో విషయాన్ని చెబుతున్నాం. ఇప్పుడిప్పుడే, గిరిజన ప్రాంతాలలో epidemic season మొదలుకాబోతోంది. ఎందుకంటే, వర్షాకాలానికి, వేసవి కాలానికి మధ్యన వచ్చే ఈ epidemic season లో గిరిజనులు మలేరియా, డయేరియా వంటి వ్యాధులతో బాధలు పడుతుంటారు.

ఆ సమయంలో మాత్రమే డాక్టర్లను గానీ, సిబ్బందిని గానీ డిప్యుటేషన్ పద్ధతిలో  ప్రభుత్వం ఆయా ఆసుపత్రులకు తీసుకువస్తోంది. తద్వారా ఆయా డాక్టర్లు గానీ, సిబ్బంది గానీ ఒకచోట పర్మనెంట్‌గా పనిచేయకపోవడం వల్ల గానీ, డిప్యుటేషన్ కాలపరిమితి అయిపోయాక ఆయా సిబ్బంది వారి మాతృ సంస్థకు వెళ్లిపోవడం వల్ల మళ్లీ మామూలు స్థితికి ప్రభుత్వ వైద్యశాలలన్నీ చేరుకుంటున్నాయి. పైగా అంబులెన్స్‌లు ఇంకా ఎక్కువ  సంఖ్యలో ప్రభుత్వాసుపత్రులకు ఇవ్వమని కూడా మేం గతంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

వైద్య, ఆరోగ్య శాఖామాత్యుల వారికి మీ ద్వారా ఒక మాట చెప్పదలిచాను.  సార్, ఇప్పటికి మనం గెలిచి రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. మా గిరిజన ప్రాంతాల్లో తమరు ఎప్పుడు కూడా పర్యటించిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాం. దయచేసి మా గిరిజన ప్రజానీకం మీద వివక్ష చూపించకుండా మీరు మా ప్రాంతాలలో పర్యటించి, మా గిరిజనులకు అందించాల్సిన వైద్యాన్ని, ఆసుపత్రులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత మీపైన ఉందని  ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.  అలాగే ఆరోగ్యశ్రీ పథకం క్రింద కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిన ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లుల చెల్లింపుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నాయనేది అందరికి కూడా తెలిసిందే. ఉదాహరణకు కురుపాం నియోజకవర్గం  పరిధిలో ఒక నెల రోజుల వయస్సు కల్గిన బేబి గుండెకు చిల్లుపడితే, ఆరోగ్యశ్రీ పథకం క్రింద వైద్యం చేయించుకునే నిమిత్తం కేర్ ఆసుపత్రి చుట్టూ గత నాలుగు నెలలుగా ఆ బేబి తల్లిదండ్రులు తిరుగుతున్నారు. కానీ, అక్కడ బిల్లుల చెల్లింపులేదనే నెపంతో వాళ్లను అలాగా నిత్యం నడిపిస్తూనే ఉన్నారు. ఇలాంటి కేసులు చాలానే ఉన్నాయి. దయచేసి వాటి మీద  దృష్టిసారించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా నిధులున్నప్పటికి కూడా వాటిని సక్రమ పద్ధతుల్లో ఉపయోగించుకోలేకపోవడం వల్ల కూడా మాకు  వైద్యం అనేది అందని ద్రాక్షలాగా ఉండిపోతోంది.

అదే విధంగా  విద్య విషయానికొచ్చేసరికి, పాఠశాల విద్య అనేది నిజంగా ఎంత బాధాకరమంటే, గతంలో ఒక కిలోమీటర్ దూరానికి ఒకటి చొప్పున ప్రక్క ప్రక్కనే ప్రభుత్వ పాఠశాలలను ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, మొన్న జరిగినటువంటి  positive consolidation పద్ధతిలో  ఏ పాఠశాలలోనైతే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నారనే నెపంతో మైదాన ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ నియమ నిబంధనలు వర్తించినట్టుగానే గిరిజన ప్రాంతాలలో కూడా వాటిని

వర్తింపజేసి, ఈరోజు ఐదారు కిలోమీటర్లున్న దూర ప్రాంతాల్లోని పాఠశాలలకు వాగు, వంకలను దాటుకుంటూ వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులను ఈరోజున ఏవైతే రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి పాఠశాలలకు merge చేయడమనేది చాలా బాధాకరం. తద్వారా చదువుకునే విద్యార్థులందరూ ఈనాడు dropouts గా ఉండిపోతున్నారు. అదే విధంగా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి యూనిఫార్మ్స్ అన్ని దళారీలకు ఇవ్వడం వల్ల, వాస్తవంగా నాణ్యతను కోల్పోయి, ఒక ఉతుక్కే ఆ యూనిఫార్మ్ పాడైపోయే పరిస్థితి కనబడుతోంది. అదే విధంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన విషయానికొస్తే ఇప్పటికి కూడా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో టాయ్‌లెట్స్ అందుబాటులో విద్యార్థులకు లేవు. ఉన్న టాయ్‌లెట్స్ పేరుకు మాత్రమే ఉంటున్నాయి. వాటిల్లో running water లేకపోవడం వల్ల, toilets maintenance సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవంగా చెప్పాలంటే, పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ ఉదాసీనత చాలా స్పష్టంగా కనబడుతోంది. మొన్నీమధ్య నుంచి జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ గురించి పత్రికల్లో చదివాం. జిల్లా విద్యాశాఖాధికారి తదితర అధికారులందరూ చెప్పారు. మంత్రివర్యులు కూడా చెప్పారు. ప్రతి విద్యార్థి బల్ల పైనే పరీక్ష వ్రాయవల్సి ఉంటుందని పదవ తరగతి విద్యార్థుల నుద్దేశించి అందరూ చెప్పారు. నిజంగా మా గిరిజన ప్రాంతాలు చేసుకున్న దౌర్భాగ్యమేమిటంటే, అక్కడ రోజువారీగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నా ఆయా గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఎక్కడ కూడా బల్లలుండవు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా అక్కడ ఉండవు. అన్నింటిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ప్రత్యేకించి గిరిజన సంక్షేమ శాఖ నుంచి మా గిరిజన ప్రాంతాలకు ఇస్తున్న సబ్‌ప్లాన్ నిధులున్నాయో వాటిని గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించి ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరముంది.

అదే విధంగా బాలికల వసతి గృహాల నిర్వహణకు సంబంధించి ఒక విషయం చెప్పాల్సిఉంది. చాలా బాలికల వసతి గృహాలకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఎక్కడ కూడా ప్రహరి గోడ నిర్మాణం చేపట్టలేదు. అలాగే ఏకలవ్య పాఠశాలల పేరిట ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటుచేయడం జరిగింది. రూ.12.00 కోట్లు ఖర్చు పెట్టి భవనాలు కట్టిస్తామని చెప్పారు. చాలా నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు ఏకలవ్య పాఠశాలలను కూడా ఏర్పాటుచేయలేదు. భవన నిర్మాణాలు ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు. అలాగే మాడల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ విధానాలు మారుతున్నాయి, పరిస్థితులు మారుతున్నాయి కానీ, మా గిరిజన ప్రాంతాల్లో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులకు సరైన విద్యను ప్రభుత్వాలు అందించలేకపోతున్నాయి. అందుకు గల ప్రధాన కారణం

ఏమిటంటే, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్‌లను భర్తీ చేయకపోవడమే. ఈరోజున చాలా పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్స్ పోస్ట్‌లు గానీ, ఎస్.జి.టి. పోస్ట్‌లు గానీ చాలా ఖాళీలున్నాయి. కానీ, ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్స్ పోస్ట్‌లను ప్రభుత్వం భర్తీ చేయకుండా ఈరోజున సి.ఆర్.టి. పద్ధతిలో విద్యా వాలంటీర్లను ఏర్పాటుచేసి పాఠశాలలను నడిపించే పరిస్థితి దాపురించింది. పోనీ సి.ఆర్.టి.లకైనా కనీస వేతనాలను ప్రభుత్వం ఇస్తోందా అంటే, కేవలం ఐదు వేల రూపాయల వేతనం వాళ్లకిస్తూ పాఠశాలలను నడిపించడం జరుగుతోంది. ఇదే సి.ఆర్.టి.లు రోజంత కూడా పాపం గిరిజన పాఠశాలల్లో చాకిరి చేస్తూ, ఐదు వేల రూపాయల వేతనం చాలడం లేదని చాలా కాలంగా ధర్నాలు, దీక్షలు చేసినా ప్రయోజనం చేకూరలేదు. రూ.1,500/- లు వేతనం పెంచడం జరుగుతుందని ప్రభుత్వం చెప్పినప్పటికి కూడా ఆచరణకు ఇంతవరకు నోచుకోలేదు. కనీసం ఇంతవరకు ప్రభుత్వ పరిగణనలోకే రాలేదనే విషయాన్ని దయచేసి గమనించాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయం గురించి మనం మాట్లాడుకోవాలి. గతంలో ఏ ఉద్యోగి అయినా సరే, ఉద్యోగం చేస్తున్నాడంటే, పదవీ విరమణానంతరం పెన్షన్ వస్తుందని చెప్పి చాలా ఆశ పడటం సహజం.

**11.50AM, (15)**

ఉద్యోగ, ఉపాధ్యాయల విషయానికి వస్తే, ఏ ఉద్యోగి అయినా కూడా ఉద్యోగం చేస్తున్నాడు అంటే, తాను రిటైర్‌మెంట్ అయిన తరువాత పెన్షన్ వస్తుందని చాలా ఆశపడతారు. కానీ ఈరోజు పెన్షన్ కాదు కదా, ఈనాటి సిపిఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత లేదు. ఎందుకంటే ఒకవేళ వారికేదైనా జబ్బుచేసినా, ప్రమాదాలు సంభవించినా వారు దాచుకున్న సొమ్ము వారికి పెన్షన్ రూపంలో ఇవ్వలేనటువంటి పరిస్థితి ఉంది. తమిళనాడు రాష్ట్రంలో కూడా ఈ సిపిఎస్ పద్ధతిని అమెండ్‌మెంట్ చేసి, తిరిగి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగిస్తున్నారు. దయచేసి దీనిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఈపిఎస్ విధానం స్థానంలో పాతపద్ధతి విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు కల్పించాల్సిందిగా తమద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా రూ.398.00 జీతంతో 1984వ సంవత్సరంలో స్పెషల్ టీచర్స్‌గా ఎంపికయి వారు రెగ్యులరైజ్ అయిననాటికి వారందరికీ నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాల్సి ఉంది. కానీ ఈనాటి వరకు నోషనల్ ఇంక్రిమెంట్ కోసం వారు ఎన్నో ఉద్యమాలు చేస్తున్నారు. దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు గతంలో వారికి నోషనల్ ఇంక్రిమెంట్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కాని కాలం చిన్నచూపు చూసి వారు దివంగతులు కావడం, తరువాత శ్రీ కె.రోశయ్య గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నోషనల్ ఇంక్రిమెంట్ ఇస్తానని

చెప్పడం జరిగింది. తరువాత శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి గారు ఆ ఫైల్‌ను మూవ్ చేయడం జరిగింది. ఇక దౌర్భాగ్యం ఏమిటంటే శ్రీ ఎన్.చంద్రాబు నాయుడు గారు ఈరోజు వరకు ఏదైతే రూ.398.00 జీతంతో నోషనల్ ఇంక్రిమెట్ ఇవ్వాల్సిన ఫైల్‌ను కూడా మూవ్ చేయనటువంటి పరిస్థితి ఉంది. దయచేసి అప్పట్లో స్పెషల్ టీచర్స్‌గా పనిచేసినటువంటి వారికి కచ్చితంగా  నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాల్సిందిగా తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఇప్పుడు ఉన్న విద్యార్థులందరూ సమానమే. గతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఒక తరహాలో, ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు ఒక తరహాలో చూస్తున్నారు. మండలపరిషత్తులో చదువుకునే పిల్లలకు కూడా నోట్‌పుస్తకాలు, పెన్స్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం. గిరిజన ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి ఎంత ఉందో మీకు తెలుసు. ఆ విషయం గతంలో మా శాసనసభ్యులు చెప్పడం జరిగింది. గతంలో ఎన్‌టిఆర్ జల స్రవంతి అనిచెప్పి, అక్టోబర్ 02వతేది, 2014న ఓపెనింగ్ చేశారు. అది ఇప్పుడు ఎక్కడుందో మాకు కనుచూపు మేర కూడా కనిపించని పరిస్థితి ఉంది.

గ్రావిటీ సిస్టంను కాంట్రాక్టర్లుకు ఇస్తున్నారు. ఆ కాంట్రాక్టర్లు నాణ్యత లేకుండా కడుతున్నారు. పైగా ఏదైతే బోర్‌వెల్స్ తీస్తున్నారో ఆబోర్‌వెల్స్‌లో అప్పుడు మాత్రం వాటర్ పడుతుంది, తరువాత వాటర్ అడుగంటి పోతుంది. ఏదైతే గ్రావిటీ పెట్టారో ఆ గ్రావిటీ నిరుపయోగం అవుతుంది. ముఖ్యంగా రోడ్ల విషయం చూస్తే  నిన్న నేను రైలుబండిలో ప్రయాణం చేస్తుంటే, ఒక పెద్దాయన నా ప్రక్కన వచ్చి కూర్చున్నారు. నిజంగా ఆయనకు నేను ఎంఎల్‌ఏను అని తెలియదు. కాని వచ్చి కూర్చొని నాతో ఒక మాటన్నారు. అమ్మా నేను అరకు పాడేరులను పర్యాటక కేంద్రమని చూసేందుకు వెళ్లాను. ఆరోడ్లు చూస్తే చాలా బాధ అనిపించింది, చూడగానే అది అసలు రోడ్డా అని అనిపించింది. పర్యాటక కేంద్రంలోని రోడ్స్ అలాగా ఉంటే,  లోపల  గిరిజన ప్రాంతాల్లోని రోడ్లు ఎలా ఉంటాయని అన్నారు. అక్కడకు వెళ్లే వాహనాల్లో ఒక్కొక్క వాహనంలో ప్రయాణికులు ఉండవలసిన సంఖ్య కన్నా అధికంగా, అంటే ఒక్కొక్క జీపులో 30-40మంది ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులున్నాయని, వీటిని ఎవరు బాగుచేస్తారని అన్నారు. కాబట్టి  గిరిజన ప్రాంతాలపై దృష్టిసారించాలని కోరుతున్నాను.

గిరిజన సలహామండలి కనుక మాకు ఏర్పాటు చేసి ఉండి ఉంటే  మాకు న్యాయం జరిగివుండేది. ఎక్కువ మంది గిరిజన శాసనసభ్యులు వైఎస్‌ఆర్ పార్టీ సభ్యులుగా ఉన్న కారణంగానే మాకు ఈరోజు వరకు గిరిజన సలహామండలి ఏర్పాటు చేయలేదు. అలాగే గిరిజన మంత్రి పదవిని కూడా మా గిరిజనునికి

ఇవ్వలేదు. ఇవన్నీ ఎందుకు అడుగుతున్నామంటే, ఏదైతే అత్యంత విలువైన బాక్సైట్ ఖనిజం మా ప్రాంతంలో ఉందో దానికి సంబంధించి జిఓ నం.97 ప్రభుత్వం ఇచ్చిందో ఈరోజు నేను తమద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నదేమంటే ఆరోజు సభలో జిఓ.నం.222 ను రద్దు చేశామని చెప్పారు. జిఓ నం.97ను కూడా రద్దుచేసి రాబోయే కాలంలో ఏ ప్రభుత్వాలు కూడా మా ప్రాంతంలో బాక్సైట్ త్రవ్వకాలు జరుపబోమని, పర్యావరణాన్ని కాపాడుతామని, గిరిజనుల పక్షాన నిలబడతామని ఈ సభలో తీర్మానం చేయాలని తమద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

ఎన్నికల మ్యానిఫెస్టోలో 50సంవత్సరాలకు పింఛను అని పొందుపరిచారు, కాని అది పిటిసీలకే పరిమితం చేశారు. అలాగే గిరిపుత్రిక కళ్యాణ పథకం ద్వారా రూ.50000/- ప్రోత్సాహకం ఎవరైతే యువతులు పెళ్లి చేసుకుంటున్నారో వారికి ఇస్తామన్నారు అది కూడా ఆచరణలో లేదు. గిరిజనులైన రైతులు, యువతకు, మహిళలకు, ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నాను.

**శ్రీ కె. అప్పలనాయుడు(గజపతినగరం):** డిమాండ్స్‌పై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ప్రతిపౌరునికి ఆరోగ్య సంరక్షణతో వైద్యసేవలు అందుబాటులో ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఎంచుకుంది. ఆరోగ్యం, పారిశుద్ధ్యంకు ప్రాధాన్యతనిస్తూ, జీవన ప్రమాణాలను పెంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అయిదు కాంపెయిన్ మోడ్‌లలో ఆరోగ్యం, పరిశుభ్రతలను కూడా చేపట్టడం జరిగింది. మన ముఖ్యమంత్రి గారు, ఆర్థికశాఖామంత్రి గారు కూడా వైద్యశాఖకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈ బడ్జెట్‌లో రూ.6,103కోట్లు కేటాయించారు. ఒక్కసారి చూసుకుంటే, బడ్జెట్‌లో ఈ మొత్తం 4.5శాతం గా ఉంది. ఈవిధంగా ఆరోగ్యశాఖకు నిధులు ఇచ్చి ఈ శాఖను బలోపేతం చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్‌టీఆర్ వైద్యసేవలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో సుమారు 1,044 వ్యాధులను ఎన్‌టిఆర్ వైద్యసేవల కిందకు తీసుకొని పేదప్రజలను ఆదుకోవడం జరుగుతోంది. ఎవరైతే అనారోగ్యంతో బాధపడుతున్నారో వారికి రూ.2.5లక్షల ఖర్చుతో వైద్యసేవలు అందజేయడం ద్వారా పేదప్రజలను ఆదుకోవడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో డా.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఆరోగ్యశ్రీ అని ఒక పథకం తీసుకువచ్చారు. ఆరోజు 938 రకాల వ్యాధులకు మాత్రమే ఆరోగ్యశ్రీలో అవకాశం కల్పించారు. ఇందులో చూస్తే, వృత్తిరీత్యా ఆనాడు నేను కూడా ఒక డాక్టరునే. ఆనాడు ఆరోగ్యశ్రీ రాకముందు ప్రైవేట్ ఆసుపత్రులన్నీ కూడా మూతపడే

పరిస్థితుల్లో ఉంటే ఏదైతే రాజశేఖరరెడ్డి గారు ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చారో ఈ ఆరోగ్యశ్రీ పథకం కార్పోరేట్ అసుపత్రులకు ఒక వరంగా లభించింది. లక్షల కోట్ల రూపాయల ప్రజల డబ్బును అక్రమంగా కార్పోరేట్ సెక్టార్ వారికి ఆరోజుల్లో ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఒకసారి చూస్తే ఆరోగ్యశ్రీ పెట్టినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కరెంట్ లేక సరైన సమయాల్లో డాక్టర్లు లేక, పేదప్రజలు ఎన్నో అవస్థలు పడుతుండేవారు.

ఈనాటి ప్రభుత్వం, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు ఒక మెసేజ్ ఇవ్వదలచుకుంది. ఒకసారి మన దక్షిణాది రాష్ట్రాల్లో ఒకటైన కేరళ రాష్ట్రాన్ని చూసుకుంటే, అక్కడుండే ప్రజాప్రతినిధులు అందరూ ప్రభుత్వ అసుపత్రికే వెళ్లి వారి వైద్య చికిత్సలు చేయించుకోవడం జరుగుతోంది.

**12.00 pm (16)**

ఎందుకనంటే గత ప్రభుత్వాలు ఏదైతే కార్పోరేట్ హాస్పిటల్స్‌కి బలోపేతం చేయడం కోసం అండగా నిలిచిన పరిస్థితుల్లో, పూర్తిగా ప్రభుత్వ వైద్యాన్ని నిర్లక్ష్యం చేసిన తరుణంలో ఈరోజు మనం ప్రజలకు ఒక భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టే, ఒక రోల్ మోడల్‌గా ఉండాలని చెప్పి మన రాష్ట్రంలో మన కేంద్రమంత్రి వర్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజుగారు తనకు Tennis elbow ఒక ఇబ్బంది వస్తే, మా విజయనగరం జిల్లా ఆసుపత్రిలోనే ఆపరేషన్ చేయించుకొని అక్కడున్న జిల్లా ప్రజానీకానికి అందరికీ ఒక మెసేజ్ ఇవ్వడం జరిగింది. అలాగే మన వైద్య శాఖామాత్యులు డా. కామినేని శ్రీనివాస్‌గారు ఆయన మోకాలికి సమస్య వస్తే total knee సర్జరీని కూడా గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చేసుకొని అక్కడి ప్రజలందరికీ కూడా ఒక message oriented గా నిలిచారు. అలాగే గౌరవ మంత్రివర్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు కూడా వాళ్ల జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసుకుని, ఈ ప్రభుత్వ ఆసుపత్రులన్నీ కూడా ప్రజలకు ఒక నమ్మకం కలిగేలాగ చేయాల్సిన పరిస్థితి ఏర్పడి ఇవన్నీ చేయడం జరిగింది.

అలాగే ఈరోజు బడ్జెట్‌లో NTR వైద్య సేవకు రూ.578 కోట్లు నిధులు కేటాయించడం, అలాగే జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద రూ.1,166 కోట్లు కేటాయించడం, అలాగే 108 సర్వీసులకు రూ.53 కోట్లు, 104 సర్వీసులకు రూ.45 కోట్లు కేటాయించడం జరిగింది. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులు మందులు కొనడానికి రూ.260 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. అలాగే హాస్పిటల్ ఎక్విప్‌మెంట్

కోసం రూ.80 కోట్లు ఈరోజు నిధులు కేటాయించడం జరిగింది. ఇవి ఈరోజు మన ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు చేస్తున్న పనులు. అయితే, గత ప్రభుత్వాలలో ఒకసారి చూసుకుంటే NIMS Hospital లో స్టంట్లు కొనుగోలు, ఆరోగ్య శ్రీ అని చెప్పి, పేద ప్రజలకు వేసే స్టంట్స్‌లో కోట్లాది రూపాయల కుంభకోణాలు చేసిన ఘనత ఆ ప్రభుత్వానిది అయితే, ఈరోజు పేద ప్రజలకు ఆరోగ్యం చేరువగా ఉండి, వాళ్ల ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణాల్ని పెంచడానికే మన ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు కృషి చేస్తున్నారని మీకు తెలియజేసుకొంటున్నాను.

అలాగే ఈరోజు రిటైర్ అయిన ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులు ఉన్నారు. ఈరోజు వాళ్లకి Health Cards ఇచ్చి, వాళ్ల ఆరోగ్యం కూడా మెరుగుపడాలని చెప్పి రూ.200 కోట్లు కూడా ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అలాగే ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆసుపత్రులలో గత 10 సంవత్సరాల నిర్లక్ష్యం వల్ల ఈ పారిశుధ్యం, అన్ని ఇబ్బందులూ అవుతున్నాయని చెప్పి, మన ప్రభుత్వం సుమారు రూ.90 కోట్లు కేటాయించడం జరిగింది.

అలాగే ముఖ్యంగా ఈరోజు చూసుకుంటే, ఏ disease వచ్చినా సరే, వైద్య పరీక్షలు చేసుకోవాలంటే కొన్ని వేల రూపాయలు అవుతూ ఉంటే, ఈరోజు మన ప్రభుత్వం మన గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు (బెల్) ఈ పేద ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని అన్ని వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తామన్నారు. అలాగే PHC లలో గాని, CHC లలో గాని జిల్లా కేంద్ర ఆసుపత్రులలో కూడా diagnosis services అన్నీ పేద ప్రజలకు ఉచితంగా చేసి, ప్రజలకు అండగా నిలిచింది. ఇటీవలే మనం మహిళా దినోత్సవం కూడా జరుపుకున్నాం. ఆరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు కర్నూలులో అనౌన్స్ చేశారు. Antenatal checkups లో scanning అన్నీ కూడా ఉచితంగా చేస్తామని ఆరోజు అనౌన్స్‌మెంట్ చేశారని మీద్వారా తెలియజేసుకొంటున్నాను. (బెల్)

అధ్యక్షా, ఈరోజు Tele Radio Pathi ఉంది. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల 130 PHCs లో x-ray Units అన్నీ కూడా పనిచేయకుండా ఉంటే, ఈరోజు Tele Radio Pathi తీసుకొచ్చి 130 PHCs లో కూడా Tele Radio Pathi ద్వారా ఈ x-ray సదుపాయాన్ని కూడా పేద ప్రజలకు అంద చేయడం జరుగుతోంది.

MR SPEAKER: Please...

**డా.కె. అప్పలనాయుడుః** ముఖ్యంగా ఈ రెండు సంవత్సరాల్లో చూసుకుంటే IMR  గాని MMR గాని చాలా తగ్గుముఖం పట్టింది.  కానీ ఇంకా తగ్గాల్సిన అవసరం ఉంది.  మన ప్రియతమ వైద్య శాఖామాత్యుల వారు అన్ని ఏరియా ఆసుపత్రులలో తిరుగుతూ, దాని వలన ఆయన చేసిన కృషి ఫలితం వల్లే IMR   MMR  ఈ రాష్ట్రంలో తగ్గిందని చెప్పక తప్పదు.

అలాగే ఇవాళ మన గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు చాలా ఎక్కువమంది ఉన్నారు.  వాళ్లకి మందులు రాస్తే కొనుక్కోవడానికి కొంచెం ఇబ్బందవుతుందని (బెల్) జనరిక్ మందుల షాపులు కూడా పెట్టి వాళ్లందర్నీ కూడా ఆదుకోవడం జరుగుతుంది.  అలాగే ముఖ్యంగా మా ఉత్తరాంధ్ర జిల్లాలలో చూసుకుంటే హుదుద్ తుపాన్ గురించి ఒకసారి మాట్లాడుకోవాలి.  అదొక ప్రళయంలా వచ్చింది. అలాంటి ప్రళయంలో కూడా ఎక్కడా  అంటువ్యాధులు రాకుండా మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఎన్నో చర్యలు తీసుకొని అవన్నీ కూడా అక్కడ  అమలు జరపటం జరిగింది.  అలాగే రాష్ట్ర విభజన తర్వాత మనం చాలా Institution ను  పోగొట్టుకున్నాం.

**MR SPEKER:** Please conclude.

**డా.కె. అప్పలనాయుడుః** మరలా మన ప్రభుత్వ కృషి ద్వారా NIMS Hospital ను మంగళగిరిలో, NIMS వంటి Institutions అన్నీ విశాఖపట్నంలో తీసుకొచ్చి ప్రజలకు అండగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని  మీద్వారా తెలియజేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ః** చరితా రెడ్డిగారు. 8 నిమిషాలు.

**శ్రీమతి గౌరు చరితా రెడ్డి(పాణ్యం)ః** ధన్యవాదాలు అధ్యక్షా.  ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు మూడవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతంలో రెండవ బడ్జెట్‌లోనే మహిళలకు న్యాయం జరుగుతుందని ఆశించాము.  కానీ రెండవ బడ్జెట్‌లో న్యాయం జరగలేదు.  కనీసం ఈసారి అయినా న్యాయం జరుగుతుంది, నిధులు కేటాయిస్తారని ఆశించాము. కానీ ఈసారి కూడా మహిళలకు నిరాశే మిగిలింది.  ఎన్నికల మ్యానిఫెస్టో చూసుకున్నట్లయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేస్తామని ఆరోజు హామీ ఇవ్వడం జరిగింది.  ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.  మహిళా రుణాలన్నీ మాఫీ అవుతాయన్న ఆశతో మహిళలంతా రుణాలు కట్టకుండా ఎదురు చూశారు. సకాలంలో రుణాలు చెల్లించనందున, ఈరోజు వాళ్లకి వడ్డీ పెరిగిపోయి, దానితోపాటు అపరాధ వడ్డీ కూడా పెరిగిపోయి, ఈరోజు వాళ్లు బ్యాంకులలో మొండి బకాయిదారులుగా

ఉన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చే నాటికి మన రాష్ట్రంలో రూ.14,204 కోట్లు రుణాలు ఉన్నాయి. దాంట్లో 84 లక్షల మంది మహిళలు రుణాలు మాఫీ అవుతాయని భావించారు. రెండు సంవత్సరాలు పూర్తయింది. అంతేగాకుండా మొత్తం రుణాలన్నిటినీ మళ్లీ కుదించారు. లక్ష రూపాయలే మాఫీ చేస్తామని చెప్పారు. మళ్లీ తర్వాత, దీనిని తగ్గించి సంఘానికి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారు. అలా కాకుండా ఒక్కో సభ్యురాలికి రూ.3,000 లు మాత్రమే మాఫీ చేస్తున్నారు. రుణాలను మాఫీ చేస్తామని చెప్పి, ఆ హామీనే అధికారపక్షం వాళ్లు మాఫీ చేశారు. ఈరోజు డ్వాక్రా సంఘాలు రుణాలు కట్టనందున బ్యాంకులు డబ్బులు చెల్లించమని నోటీసులు వస్తున్నాయి. మహిళల ఖాతాలలో ఉన్న పొదుపు మొత్తాలను కూడా బ్యాంకులు లాగేసుకొంటున్నాయి. మనము మొన్ననే చూశాము. మా దగ్గర నోటీసులు వచ్చిన పేపర్లు కూడా ఉన్నాయి. బ్యాంకు అధికారులు ఈ సంఘాలను రోడ్డుకి ఈడుస్తూ ఉన్నారు. అంతేగాకుండా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మేమే ఈ గ్రూపులను పుట్టించాము, మేమే ఉద్ధరించామని చెబుతున్నారు. కానీ వాళ్లు చేసిన సాయం మాత్రం ఏమీ లేదు. అధ్యక్షా, మనం మొన్న బడ్జెట్‌లో చూసినట్లయితే ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 84లక్షల మంది డ్వాక్రా గ్రూపుల్లో రుణాలు తీసుకున్నారు. అంటే 2014-15 సంవత్సరానికి 32 లక్షల మంది మాత్రమే " స్త్రీ నిధి " ద్వారా బ్యాంకు రుణాలు తీసుకున్నారు. 2015-16 సంవత్సరానికి 46 లక్షల మంది మాత్రమే రుణాలు తీసుకున్నారు. మిగిలిన వారు అనగా 38 లక్షల మంది వరకు రుణాలు తీసుకోని వారు ఉన్నట్లు మీ లెక్కలే చెబుతున్నాయి. అధికార పక్షం వాళ్లే చూపిస్తున్నారు. మిగిలిన వాళ్లంతా వడ్డీ కట్టుకోలేక డీగ్రేడులుగా మిగిలిపోయారు. మేము ఒకటే చెబుతున్నాము. SERP Rating website ప్రకారం A-grade 12 per cent మంది ఉన్నారు, అదేవిధంగా D-grade 52.3 per cent ఉన్నారు. అంటే అధ్యక్షా, వీళ్లు 2015-16 లో SHGలకు మూలధన నిధి నుండి రూ.10,000లు ఇవ్వాల్సి ఉంది. అధికార పక్షం వాళ్లు రూ.3,000లు మాత్రమే ఇచ్చారు. మంజూరు చేసిన నిధులు రూ.3,998.88 కోట్లు. విడుదల చేసిన నిధులు రూ.3,879.73 కోట్లు. వినియోగించిన నిధులు రూ.3,776.29 కోట్లు. అంటే అధ్యక్షా, నేను ఒక్కటే చెప్పదలుచుకున్నాను.

**12.10PM (17)**

అధ్యక్షా, 84 లక్షల మంది పొదుపు మహిళలున్నారు. అంటే, ఒక్కొక్కరికీ 3 వేల రూపాయల ప్రకారం చూస్తే, రూ.2500కోట్లు అవుతుంది. కానీ, బడ్జెట్‌లో కేవలం వెయ్యికోట్లు మాత్రమే కేటాయించారు. రూ.1500 కోట్లు ఎగనామం పెట్టారు. కాబట్టి, రుణమాఫీ కాకపోవడంతో, మహిళలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు.

అంతేకాకుండా, అధికారంలోకి రాగానే బెల్ట్‌షాపులన్నీ రద్దు చేస్తామని ఆరోజు హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే రెండవ ఫైలుగా సంతకం చేస్తామని కూడా హామీ ఇచ్చారు. కానీ, బెల్ట్‌షాపులను రద్దు చేయకపోగా, గ్రామ గ్రామానా ఈ బెల్ట్‌షాపులు చాలా ఎక్కువైపోయాయి. ఈరోజున double digit growth సాధించామని గొప్పగా చెప్పుకుంటున్నారు. అది కేవలం మద్యం అమ్మకంలో మాత్రమే. ఈ మద్యం అమ్మకాల వల్ల కార్యకర్తలకు మేలు జరుగుతోంది. ఇంకా చాలా గ్రామాల్లో కొనసాగుతోంది. అంతేకాకుండా ప్రతీ జిల్లాలో డీ-అడిక్షన్ సెంటర్స్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ కూడా నిలబెట్టుకోలేదు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, శ్రీనిధి బ్యాంకు ద్వారా పొదుపు లక్ష్మి సంఘాలకు, మహిళలకు రుణాలిస్తున్నారు. ఇవి వడ్డీ లేని రుణాలని చెప్తూ, బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ వసూలు చేస్తున్నారు. ఇది గమనించాల్సిన విషయం.

మహిళా సాధికారత కోసం మహిళా వ్యాపారస్తులను ప్రోత్సహిస్తున్నామని ఈ ప్రభుత్వం చెప్తోంది. కానీ, వాల్‌మార్ట్ లాంటి వ్యాపారసంస్థలతో ఈ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోవడం వల్ల గ్రామాల్లోని పేద మహిళా గ్రూపులకు ఎలాంటి ఉపయోగం లేదు. కాబట్టి, రైతుల కొరకు గ్రామాల్లో పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లైతే, మహిళా సంఘాల ద్వారానే ఏర్పాటు చేయండి. దీనివల్ల అటు రైతులకు, ఇటు మహిళలకు లబ్ది కలిగేలా ఉంటుంది.

'గతంలో పండంటి బిడ్డ' అనే పథకం అమలులో ఉండేది. బిడ్డ పుట్టిన వెంటనే 10వేల రూపాయలు బ్యాంకులో వేస్తామన్నారు. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అది కూడా అమలులోకి రాలేదు. గతంలో 'బంగారు తల్లి' అనే పథకం కూడా ఉండేది. కిరణ్ కుమార్ గారి ప్రభుత్వంలో 'మా ఇంటి మహాలక్ష్మి'గా పేరు మార్చారు. అంటే ఒకే ఆడబిడ్డ పుట్టినప్పుడు, ఆ అమ్మాయి పెళ్ళీడు వచ్చేసరికి లక్ష రూపాయలు చేస్తామన్నారు. ఇద్దరు ఆడపిల్లలైతే 30వేల రూపాయలు లాగా, పెళ్ళీడు వచ్చేసరికి ఆ అమ్మాయిలకు రెండు లక్షలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ, దీనికి బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించలేదు.

అంగన్‌వాడీలో చాలా సమస్యలున్నాయి. మేము ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌ను విజిట్ చేస్తుంటాం. మాది చాలా స్లమ్ ఏరియా. వెయ్యి మంది జనాభాకు ఒక అంగన్‌వాడీ సెంటర్ అని అన్నారు. చాలా చోట్ల అంగన్‌వాడీ సెంటర్ల అవసరం ఎంతో ఉంది. మేము ఎన్నో చోట్ల కావాలని ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది. ఒక్కటి కూడా sanction కాలేదు. చాలా చోట్ల అద్దె భవనాల్లోనే అంగన్‌వాడీ సెంటర్లు నడుస్తూ ఉన్నాయి. (బెల్) కొన్ని sanction అయినా, వాటికి ఆరున్నర లక్షల రూపాయలిచ్చారు. ఆ మొత్తంలో మూడు గదులు రావాలంటే, రాని పరిస్థితి ఉంది. అవి కూడా పూర్తికాక నిరుపయోగంగా ఉన్నాయి. కాబట్టి, వాటికి అదనంగా ఇంకా ఒకటిన్నర లక్ష రూపాయలు కేటాయిస్తే గానీ, అంగన్‌వాడీ భవనాలు హ్యాండోవర్ కాని పరిస్థితి ఉంది.

అంతేకాకుండా, drop out అయిన అమ్మాయిలకు మహిళా ప్రాంగణం ద్వారా training centres like Computer, Tailoring ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ, రెండేళ్ళ నుండి దానికి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. ఇంకా ఇతర డిపార్ట్‌మెంట్స్ పనులన్నీ ఈ అంగన్‌వాడీ సెంటర్స్‌కే అప్పజెపుతున్నారు.

**MR.SPEAKER :** yes....

**శ్రీమతి గౌరు చరితా రెడ్డి :** దానివల్ల వాళ్ళు అంగన్‌వాడీ సమస్యలను తీర్చలేకపోతున్నారు. కాబట్టి, వాళ్ళకు ఇతర డిపార్ట్‌మెంట్‌ల పనులను తగ్గించాలని కోరుతున్నాం. (బెల్) అధ్యక్షా, మహిళా భద్రతపై ఈ ప్రభుత్వం చాలా చెప్పింది. ప్రత్యేకంగా మహిళల భద్రత కోసం పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. మన హోం మినిస్టరు గారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, ప్రత్యేకంగా మహిళల కోసం టోల్‌ఫ్రీ నెంబరును ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా, ఎస్పీ స్థాయి, ఐ.జి. స్థాయి అధికారులను మహిళల కోసం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కానీ, ఎక్కడా ఒక్క అధికారినైనా నియమించడం గానీ, ఆ విధంగా చర్యలు తీసుకోవడం గానీ లేదు. మొన్ననే మనమంతా చూశాం. విజయవాడ వంటి నగరాల్లో కాల్‌మనీ వ్యవహారంలో మహిళల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వాళ్లను వ్యభిచారంలోకి దించడం మొన్ననే మనమంతా చూశాం. కాబట్టి, మహిళలకు సరైన రక్షణ లేదు. కాబట్టి, మహిళల భద్రత కొరకు రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

అంతేకాకుండా, వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, దేశంలోనే ఎక్కడా లేని విధంగా పావలా వడ్డీకే రుణాలిచ్చి, మహిళలను ఆదుకోవడం జరిగింది. అప్పుడు తీసుకున్న రుణాలను

వారు సక్రమంగా చెల్లించారు కాబట్టి, మహిళలపై బ్యాంకులకు అపారమైన నమ్మకం కలిగి, రుణాలు కూడా ఎక్కువ ఇచ్చారు.

**MR.SPEAKER :** O.K.

**శ్రీమతి గౌరు చరితా రెడ్డి :** ఈ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలిస్తామని హామీ ఇచ్చింది. కానీ, వడ్డీ లేని రుణాల మాటే ఎత్తడం లేదు. అంతేకాకుండా, దివంగత నేత, వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, గ్యాస్ పైన 50 రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరించి మహిళలపై భారం పడకుండా చేసింది. ఈ ప్రభుత్వం 12 సిలెండర్లు నూరు రూపాయల సబ్సిడీతో అందజేస్తామని చెప్పింది కానీ, ఎక్కడా ఇవ్వలేదు. కాబట్టి, మేము కోరేదొక్కటే, మహిళలు ముందుకు రావాలంటే, వాళ్లు ఆర్థికంగా ఎదగాలి, చైతన్యవంతులు కావాలి. అప్పుడే వాళ్ళు ముందుకు వెళ్ళగలుగుతారు. మహిళలు, బాలికలు, వయోవృద్ధులు, వికలాంగులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. కాబట్టి, ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** ఎస్. చిరంజీవులు గారూ. 10 minutes.

**శ్రీ బి.చిరంజీవులు(పార్వతీపురం):** ధన్యవాదాలు అధ్యక్షా. సంక్షేమం గురించి మాట్లాడేప్పుడు మొట్టమొదటి సారిగా రాజ్యాంగ నిర్మాత, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారిని తలంచక తప్పదు. ఆయన చేసిన రాజ్యాంగ రచన వలన ఈరోజు మాలాంటి బలహీన వర్గాల నుండి వచ్చిన వారం అసెంబ్లీలోకి రాగలుగుతున్నామంటే, ఆయన రాజ్యాంగ రచనలూ, మరీ ముఖ్యంగా మా పార్టీ పెద్దలు, గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతోంది. అయితే, ముఖ్యంగా, 1982లో మా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, గౌరవనీయులు, యుగపురుషుడు కీర్తిశేషులు శ్రీనందమూరి తారక రామారావు గారి పరిపాలనా కాలంలో అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఆయన కాలంలోనే ఎస్సీ, ఎస్టీ, బిసీ వర్గాల వారికి విద్య అందించడం కోసం ప్రతీ ప్రాతంలో కూడా ఎస్సీ, ఎస్టీలకు రెసిడెన్షియల్ స్కూల్స్, అదేవిధంగా బిసి వర్గాల వారికి రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశ పెట్టడం జరిగింది. అటువంటి యుగపురుషుడి తాలూకు నేతృత్వం ఉన్నటువంటి ఈ పార్టీ, మా ముఖ్యమంత్రి, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఈ సంవత్సరం షెడ్యూల్డు కులాలకు ప్రత్యేకంగా సామాజిక న్యాయం కోసం పాటుపడుతున్నటువంటి మా ముఖ్యమంత్రి నేటి కేబినెట్‌లో మా పెద్దలు గౌరవనీయులు సాంఘిక

సంక్షేమ శాఖామంత్రి గారు శ్రీ రావెల కిశోర్‌బాబు గారికి, సోదరి పీతల సుజాత గారికి కూడా అవకాశం కల్పించి మమ్మల్ని ఆదుకున్నారు.

అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను ప్రత్యేకంగా గత ప్రభుత్వం కంటే మా ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టింది. అందులో భాగంగానే ముఖ్యంగా ఎస్సీ సబ్‌ప్లాన్‌కు రూ.8724కోట్లు, , ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.3100కోట్లు, బిసీ సబ్‌ప్లాన్‌కు ప్రత్యేకంగా రూ.8832 కోట్లు కేటాయింపబడినవి. అయితే, ప్రత్యేకంగా చెప్పవలసింది, గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో, ఇద్దరి మంత్రుల ఆధ్వర్యంలో.., బిసి మంత్రిగారు పెద్దలు కొల్లు రవీంద్ర గారి నేతృత్వంలో ప్రత్యేకమైన సంక్షేమం అనేది మూడు పువ్వులూ, ఆరు కాయలుగా నడుస్తుందని చెప్పడానికి ఎటువంటి సందేహమూ లేదు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసీ విద్యార్థుల విద్య ఉన్నతి కోసం, ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా ఐఏఎస్, ఐపిఎస్‌కు వెళ్ళాలంటే, దానికోసం 5కోట్లు కేటాయించిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానికి ఉంది.

12.20 PM (18)

అంతేకాకుండా రూ.2,000 కోట్లతో చంద్రన్న దళితబాట అని ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో కూడా ప్రత్యేకంగా రోడ్లు వేయించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులు గానీ నిరుద్యోగ సమస్యలతో బాధపడకుండా వారిని వ్యాపార వర్గాలలో గానీ, ఉన్నత స్థాయిలో ఉంచాలని మా ప్రభుత్వం రూ.430కోట్లు కేటాయించిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా మహాత్మ జ్యోతిరావు ఫూలే ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలను నెలకొల్పడం, 2015-16 సంవత్సరంలో 6,49,573 మందికి ఉపకారవేతనాలు ఇవ్వడం, అంతేకాకుండా ప్రత్యేకంగా అన్ని కులాల వారికి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఆయా సబ్‌ప్లాన్స్ ద్వారా వారిని ఆదుకొన్న ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

కేవలం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు గుణాత్మక విద్య కోసం రూ.921 కోట్లు కేటాయించిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి, మా ముఖ్యమంత్రి గారికి ఉందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను. మరీ ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు శ్రీ నందమూరి తారక రామారావు గారి ఆధ్వర్యంలో 1989వ సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ వారికి శిక్షణ లేకుండా Untrained

Teachers ఉద్యోగాలు కల్పించిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుతం మా ముఖ్యమంత్రి 2002లో కూడా Special Teachers ను నియమించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా గత పది సంవత్సరాలలో ఎప్పుడూ లేనివిధంగా ఎస్సీ కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి పెద్దలు శ్రీ జూపూడి ప్రభాకర్ గారిని చైర్మన్‌గా నియమించిన ఘనత కూడా మా తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా శాసనసభలో ఏమైనా సమస్యలు ఉంటే, సమస్యలను పరిష్కరించడం కోసం Privilege Committee ని వేసి సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావును నియమించిన ఘనత, సామాజిక న్యాయం కోసం అందరినీ ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.

అంతేకాకుండా బీసీ వర్గాలు, స్వర్ణకారులు, చేనేతలకు, మొదలైన వర్గాలకు చేనేత, ఆదరణ, ముందగుడు అనే పథకాల ద్వారా గతంలో మా ముఖ్యమంత్రి గారు ఏవిధంగా చేశారో అదే పద్ధతిలో నేడు కూడా అవే పథకాలను అమలు చేస్తున్నారన్న విషయాన్ని ఈ సభ ద్వారా మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా గిరిజన ప్రాంతాలలో గిరిగోరుముద్దలు పథకం పెట్టి గిరిజనులను ఆదుకోవడం, గిరి కళ్యాణం అని గిరిజన ప్రాంతాలను ఆదుకోవడం జరుగుతోంది.

కీర్తిశేషులు బాలయోగి గారిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి రామారావు గారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను. అలాగే సోదరి శ్రీమతి ప్రతిభా భారతిని కూడా గతంలో శాసనసభ స్పీకర్‌గా చేసిన ఘనత మా పార్టీకి ఉందని మనవిచేసుకుంటూ, మా ప్రభుత్వం అన్నివేళలా బడుగు, బలహీనవర్గాల కోసం పాటుపడుతుందని తెలియజేస్తున్నాను.

ఏదైతే రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారో ఆ పద్ధతిలో పరిపాలన చేస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ ఉందని తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

**MR.SPEAKER :** Muthyala Naidu garu, 7 minutes.

**శ్రీ బూడి ముత్యాల నాయుడు (మాడుగుల)ః** అధ్యక్షా, మాట్లాడడానికి అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు. ఈరోజు చర్చ జరుగుతున్న డిమాండ్స్‌లో బీసీల కేటాయింపుల గురించి మాట్లాడే అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు. ఈ ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు కావస్తుంది. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ మూడవ బడ్జెట్.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర జనాభాలోనే సుమారుగా 52శాతం జనాభా కలిగిన బీసీ వర్గాలకు మేలు చేస్తామని చెప్పారు. బీసీలను అన్ని విధాలా కూడా అభివృద్ధి చేయడానికి ప్రతి ఏడాది కూడా బడ్జెట్‌లో రూ.10,000 కోట్ల చొప్పున కేటాయింపులు చేస్తామని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

ఏ బీసీలనైతే గతంలో ఆదరించి,అభిమానించినందుకు ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారో, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఏడాది బీసీలకు రూ.10,000 కోట్లు నిధులు కేటాయిస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందో, ప్రతి ఏడాది రూ.10,000 కోట్ల చొప్పున ఈ మూడు సంవత్సరాల బడ్జెట్లను కలిపి రూ.30,000 కోట్లు బీసీ సంక్షేమం కోసం ఖర్చుచేయాల్సిన అవసరం ఉంది.

అయితే 2015-16 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ కేటాయింపులలో రూ.6,400కోట్లు చూపించారు. నిజంగా బీసీలందరు కూడా పోనీ, రూ.10,000కోట్లు కాకపోతే రూ.6,400కోట్లు కేటాయించారని, అదైనా పూర్తిస్థాయిలో న్యాయం చేయమని ఎదురుచూశాం. తీరా విడుదల చేసింది మాత్రం రూ.4,120కోట్లు రిలీజ్ చేశారు. అదైనా ఖర్చు చేస్తారా అనుకుంటే ఆ ఖర్చు చేసింది Revised Estimates లో రూ.3,975కోట్లుగా చూపించారు. ఈ లెక్కలన్నీ కూడా ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు.

ఈ ఏడాది చూసుకున్నట్లైతే రూ.8,832కోట్లు ఖర్చు చేస్తామని బడ్జెట్‌లో కేటాయింపులు చూపించారు. ఇది ఈ సంవత్సరాంతానికి పూర్తి అయిన నాటికి ఎంత విడుదల చేస్తారు, ఎంత ఖర్చు చేస్తారు, గత సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా మోసం చేస్తారా అనే ఆందోళన కూడా కలుగుతోంది. అంతేకాకుండా అధికారంలో రావడానికి కేవలం మా బీసీ తాలూకు ఓట్లు వేయించుకోడానికి ఎన్నో మోసపూరిత మాటలు చెప్పారు.

విద్యార్థులకు సంబంధించి విద్య కొరకు, ఉద్యోగాలల్లో అవకాశం కల్పించేటప్పుడు ఉద్యోగాల్లోనూ, ఇప్పుడున్న రిజర్వేషన్ల కాకుండా దానితో కలిపి $33^1/_3$ శాతానికి పెంచుతామని చెప్పడం జరిగింది. ఇవి నేను మాట్లాడే మాటలు కావు, మేనిఫెస్టోలో ఉన్నాయి అధ్యక్షా.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను చూపారు)

ఈ మేనిఫెస్టోలో ఈవిధంగా చూపించి, ఈరోజు ఏమి మాట్లాడుతున్నారంటే కేంద్రానికి సిఫార్సు చేస్తాం, అసెంబ్లీలో తీర్మానం పెట్టి తీర్మానం కేంద్రానికి పంపిస్తామని అంటున్నారు. ఇటువంటి తీర్మానాలు గత శాసనసభలో అనేకం కేంద్రానికి పంపబడ్డాయి. చేస్తామని చెప్పడానికి, చర్చిస్తామన్న దానికి తేడా తెలియక మేనిఫెస్టోలో పెట్టారా? వారు (అధికారపక్షంను ఉద్దేశించి) మాట్లాడేటప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉందని ఈ మాట ఎన్నికల మేనిఫెస్టోను తయారుచేసేటప్పుడు వీరికి (అధికారపక్షంను ఉద్దేశించి) ఆ ఆలోచన రాలేదా? ప్రతి ఒక్కరూ మాట్లాడేటప్పుడు మా ముఖ్యమంత్రి గారు మా చంద్రబాబునాయుడు గారు, 9సంవత్సరాలు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి అని చెప్పి పదే పదే మాట్లాడుతున్నారు. అంత అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్రం విడిపోతుందని, ఈ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉంటుందని అన్నీ తెలిసిన తరువాత కూడా ఎందుకు ఈ మాట చెప్పాల్సి వస్తుందని అడుగుతున్నాను. రెండు మేనిఫెస్టోలు విడుదల చేశారు. ఈ రాష్ట్రం కలిసి ఉండాలనుకుంటే ఒకే మేనిఫెస్టోను తయారు చేసేవారు. కానీ తెలంగాణ మేనిఫెస్టోను విడుదల చేశారు అలాగే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన మేనిఫెస్టోను కూడా విడుదల చేశారు.

రాష్ట్రం విడిపోతుందని స్పష్టంగా తెలిసిన తరువాత మాత్రమే ఇటువంటి కార్యక్రమాలు చేసి మా బీసీలను మోసం చేసే పరిస్థితిని చూశాం.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

**12.30PM. (19)**

అంతేకాకుండా 1999 ఎన్నికల సమయంలో ఎన్నికలకు ముందు అప్పుడు కూడా ఈ విధంగానే బి.సి.ల తాలూకు ఓట్లు కొల్లగొట్టేదానికి ఆదరణ పథకం అని ఒక పథకాన్ని పెట్టారు.(బెల్) ఆదరణ పథకంలో చేతివృత్తులవారికి, కులవృత్తుల వారికి, వారికి సంబంధించినటువంటి మెటీరియల్స్ ఇచ్చి వాళ్లను

ప్రోత్సహిస్తామని చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఆదరణ నిరాదరణ అయ్యింది. అంతేకాకుండా చేనేత వర్గాల వారు వీళ్లు కూడా మా బి.సి.లు. చేనేత కార్మికులకు రూ.1000కోట్లతో ప్రత్యేక నిధి (బెల్) మరియు బడ్జెట్‌లో ప్రతీ సంవత్సరం కూడా రూ.1000కోట్లు కేటాయిస్తామని చెప్పారు. ఇవన్నీ కూడా ఎక్కడ చేశారు. కేవలం మోసపూరితమైన మాటలు, ఆశలు కల్పించి ఓట్లు వేయించుకున్న తరువాత ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసే రకంగా తయారు అయ్యింది. రజకులను దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాలలో ఎస్సీలుగా గుర్తించిఉన్నందున మన రాష్ట్రంలో కూడా ఎస్సీలుగా గుర్తించేటట్లు చర్యలు తీసేసుకుంటామన్నారు. ఏమిటి అధ్యక్షా ఇది? ఈ రెండు సంవత్సరాలలో ఏమైనా తీసుకున్నారా? అంతేకాకుండా గాండ్ల వారిని పెరికలను బి.సి-బి నుండి ఎస్సీలుగా పరిగణించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కురుబ, కురుమ, కురువ వీరిని బి.సి-బి నుండి ఎస్టీలుగా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వాల్మీకి, బోయలను, రాష్ట్రంలోని వాల్మీకులందరినీ ఎస్టీలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. (బెల్) ఇలా అనేకవిధాలుగా ప్రతీ కులాన్ని కూడా, ఉపకులాన్ని కూడా మోసం చేసుకుంటూ పోయారు.

ఇక విద్యార్థులకి 2008లో saturation పద్ధతిలో రాజశేఖర్‌రెడ్డిగారు ఫీజు రాయితీలు ప్రకటించడంతో ప్రతీ ఏడాది కూడా 26లక్షలమంది బి.సి.విద్యార్థులకు ఉన్నత విద్య పొందే అవకాశం కలిగించారు. అంతేకాకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ అప్పటివరకూ చంద్రబాబునాయుడిగారి టైమ్‌లో రూ.67కోట్లు చేస్తే, రాజశేఖర్‌రెడ్డిగారు రూ. 662కోట్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెంచడం జరిగింది.

MR.SPEAKER: Please conclude.

ఇలాగా అనేకమైనటువంటి కార్యక్రమాలలో మా బి.సి.లకు అన్యాయం చేసుకుంటూ తెలుగుదేశం ప్రభుత్వం పోతూనే ఉంది. మొన్నే మా సోదరుడు, మా దక్షిణ శాసనసభ్యుడు ఒక గడ్డికథ చెప్పాడు. నిజంగానే గడ్డి కథ అయినటువంటిది మళ్లీ చెప్పుకోవాలి, అందరూ కూడా ఆలోచన చెయ్యాలి. అది 1999 వ సంవత్సరం ఒక రోడ్డు ప్రక్కన మా బి.సి. పేద కుటుంబం గడ్డి నిజంగా తింటూ ఉంది. ఈలోగా కాన్వాయ్ వస్తోంది. ఆ సమయంలో ఈ కుటుంబం గడ్డి తినడం చూసి అందులో నుంచి నాయకుడు దిగాడు. ఏమిటి మీరు గడ్డి తింటున్నారు అని అడిగితే ఇంతకీ మీరు ఎవరు బాబూ, మా మీద అత్యంత అభిమానంతో, ప్రేమతో అడుగుతున్నారు అంటే ఏమిటయ్యా తెలియదా నేను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అని చెప్పారు.(బెల్) కంక్లూడ్ చేస్తాను అధ్యక్షా.

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

బాబూ, మీరా ఆ మహానుభావుడు ఎన్టీరామారావుగారి చిన్న అల్లుడుగారాండీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రా అని అడిగారు.

**మిస్టర్ స్పీకర్ః** ప్లీజ్.

(నాయుడు గారు కూర్చోండి అని అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

అంటే నిజమేనండీ ఎన్టీరామారావుగారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత మేము మూడు పూట్ల కూడా వరి అన్నం తినేవాళ్లం కానీ మీ మామగారిని మీరు వెన్నుపోటు పొడిచి ఆ గద్దె మీద నుంచి కిందకు దింపిన తరువాత మేము నిజంగా గడ్డే తింటున్నాం. (మైకు కట్ చేయబడింది)

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

**మిస్టర్ స్పీకర్ః** విష్ణుకుమార్ రాజుగారూ.8 minutes please.

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం ఉత్తరం)ః** అధ్యక్షా, మన రాష్ట్ర అభివృద్ధికి రెండు రంగాలు చాలా ముఖ్యం. ఒకటి విద్యారంగం. రెండవది వైద్యరంగం. ఈ రెండు రంగాలని కూడా మన గౌరవముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు అట్లాగే సంబంధిత మంత్రివర్గంలో ఉన్న మంత్రులు అందరూ కూడా దానిని ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడానికి పూర్తిగా దోహదపడుతున్నారు.

(అధికార మరియు ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్ః** ప్లీజ్.

దానికి నిజంగా రాష్ట్ర ప్రజలందరూ కూడా సంతోషించవలసిన అవసరముంది. ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు నుంచి కూడా ప్రధానమంత్రి స్వస్థా సురక్షా యోజన కింద సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ రెండు శాంక్షన్ చెయ్యడం జరిగింది. ఒకటి అనంతపూర్, రెండవది విజయవాడ. ఒకొక్కటి రూ.150కోట్లు. ఆల్‌రెడీ టెండర్ ప్రాసెస్‌లో ఉన్నాయని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాం. ఇదొక్కటే కాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రప్రభుత్వానికి ఏదైతే అయిదు ప్రపోజల్స్ పంపించారో ఒకొక్క సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి రూ.150కోట్లు చొప్పున అది కర్నూలు, కాకినాడ, శ్రీకాకుళం, వైజాగ్,

గుంటూరు. ఇవి కూడా యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉన్నాయని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాం. అది ఎప్పుడైనా సరే శాంక్షన్ అయ్యి వచ్చే అవకాశం ఉంది. అది కాకుండా కర్నూలులో రూ.120కోట్లతో స్టేట్ లెవల్ క్యాన్సర్ సెంటర్ ఆల్‌రెడీ శాంక్షన్ అయిపోయింది. ఇది ఒక్కటే కాకుండా tertiaries cancer centre నెల్లూరులో ఒకటి రూ.45కోట్లతో కేంద్రప్రభుత్వం శాంక్షన్ చెయ్యడం జరిగింది. ఇదొకటే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు ఏదైతే జనవరి 1, 2016 నుంచి మొత్తం టెస్ట్‌లన్నీ కూడా ఫ్రీగా చెయ్యాలని ఆదేశించడంతో మొత్తం ఆంధ్రరాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో పి.హెచ్.సిల్లో 20టెస్ట్‌లు చేస్తున్నారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అట్లాగే సి.హెచ్.సిలో 40టెస్ట్‌లు ఫ్రీగా చెయ్యడం జరుగుతుంది. అట్లాగే ఏరియా తరువాత జిల్లా ఆసుపత్రులలో 62టెస్ట్‌లు చెయ్యడం జరుగుతుంది. ఈ 62 టెస్ట్‌లు అంతా చేయడానికి కూడా మనకి కేంద్రప్రభుత్వం నుంచి నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా డబ్బుల సదుపాయం కూడా ఇవ్వడం జరుగుతుంది. ఎప్పుడైతే రాష్ట్రప్రభుత్వం మంచి మంచి కార్యక్రమాలు చేపడుతుందో, తప్పనిసరిగా కేంద్రప్రభుత్వం కూడా పూర్తి మద్దతు ఇస్తుందని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాం. ఇదొక్కటే కాకుండా టోటల్‌గా 86 పి.హెచ్.సిలు కావాలని మన రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో ఈ రూ.120కోట్లతో 86 పి.హెచ్.సిలు కూడా కేవలం వారం క్రితమే శాంక్షన్ చెయ్యడం జరిగింది. ఇటువంటి మంచి ప్రపోజల్స్ ఏది ఉన్నా సరే కేంద్రప్రభుత్వం పూర్తి సహాయసహకారాలను అందిస్తుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాం.

మా మంత్రివర్యులు కామినేని శ్రీనివాస్ గారు. వారి గురించి అందరికీ తెలిసిన విషయం ఏమంటే హాస్పిటల్స్‌ని అభివృద్ధి చెయ్యడానికి ఎంతో కష్టపడి ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఒక కీలక వ్యక్తిగా ఉండి, రాష్ట్ర ప్రజలని ఆదుకోవడానికి పూర్తి ప్రయత్నం చేస్తున్నారు. ఆయన ఒక ఉదాహరణ మొన్న సెట్ చేశారు. గుంటూరులో ఆయన సొంతకాలుకి ఆపరేషన్ చేసుకున్నా సరే ఇక్కడ మా గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యి, ఒక మంచి మోడల్‌గా మాత్రం నిలిచిపోయారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. అట్లాగే రాష్ట్రప్రభుత్వం ఈసారి బడ్జెట్ కేటాయింపులో రూ.6,103కోట్లు గత సంవత్సరం కంటె 5.5శాతం ఎక్కువ కేటాయించడం అనేది చాలా మంచి విషయం. అదొక్కటే కాకుండా ఇదివరకూ ఏదైతే ఆరోగ్యబీమా రూ.2లక్షలు ఉండేదో ఈ సంవత్సరం నుంచి రూ.2.50లక్షలు చెయ్యడం జరిగింది. ఇది కూడా చాలా అభినందనీయం. సుమారు

100వ్యాధులను కూడా add చేసి, ఇప్పుడు మన ఆంధ్రరాష్ట్రంలో 1038వ్యాధులు అవన్నీ కూడా ఎన్టీఆర్ ఆరోగ్య సేవా పథకం ద్వారా మన ప్రజలందరికీ అందుతోంది.

అధ్యక్షా, ఇక్కడ చిన్న విషయం తమరికి సూచించవలసిన అవసరం ఉంది. ఏమౌతుందంటే మన రాష్ట్రంలో వైట్‌కార్డ్స్ చాలా ఉన్నాయి. అవి రకరకాల కార్డ్స్ ఉన్నాయి. 1. WAP Card, RAP Card, YAP Card అని ఉన్నాయి. JAP Card అని రీసెంట్‌గా ఇవ్వడం జరిగింది. ఇదికాకుండా AAP Card అని ఇంకొకటి కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్డులు ఉన్నవాళ్లందరూ కూడా ఎన్టీఆర్ భరోసా క్రింద వైద్య సేవలు తీసుకునే దానికి పూర్తి అర్హత ఉంది. కానీ వాస్తవంగా జరుగతున్నది ఏమిటంటే only WAP cards ఉన్నవాళ్లకే ఎన్టీఆర్ వైద్యసేవలు డైరక్ట్‌గా అందించడం జరుగుతుంది. మిగిలిన వాళ్లకి కూడా అందిస్తున్నారు కానీ కొంత ప్రొసీజర్, టైమ్ ఫాలో అవ్వాల్సి వస్తోంది. ఆ ప్రొసీజర్, టైమ్ ఏమిటంటే ఎవరన్నా ఒక యాక్సిడెంట్ అయ్యి ప్రైవేటు హాస్పిటల్‌కి కనుక వెళితే, ఫస్ట్ దెబ్బతిన్నవాళ్లకి WAP Card లేదు కాబట్టి సర్జరీ వెంటనే చెయ్యడం లేదు. ఇది వాస్తవం.

**12.40pm (20)**

అప్పుడు ఏమి చేస్తున్నారంటే, ఈకార్డు ఉన్నవాళ్లు ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్ నుంచి ఒక లెటర్ తీసుకొని, ఆ లెటర్‌ను ఎమ్మార్వో ఆఫీసు దగ్గరకు వెళ్లాలి. ఎమ్మార్వోగారు అవన్నీ వెరిఫై చేసి, కార్డు కరెక్టుగానే ఉందనీ, వీళ్లకు కార్డు ఇచ్చారని చెప్పడం జరుగుతుంది. మళ్లీ ఎన్టీఆర్ వైద్య సేవ స్టాఫ్ దగ్గరకు ఈ పేపర్‌ను తీసుకొని వెళ్లాలి. మళ్లీ కలెక్టర్ గారి దగ్గరకు వెళ్లాలి. టోటల్ ప్రాసెస్ అయ్యేసరికి వారం రోజులవుతుంది. ఈ one week వరకు ఎవరైతే యాక్సిడెంట్ అయ్యి దెబ్బలు తగిలిన వాళ్లకు ప్రైవేటు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ జరగడం లేదు. దయచేసి ప్రభుత్వాన్ని మీ ద్వారా మేము కోరేదేమిటంటే, ఎవరైతే ఈ వైద్య సేవలు తీసుకోవాల్సిన అవసరం ఉందో, వారందరికీ కూడా తెల్లకార్డు ఉన్నవాళ్లకు తప్పనిసరిగా వైద్య సేవలు అందించవలసిందిగా కోరుతున్నాం. ఇందాక మంత్రిగారిని అడిగితే తెల్లకార్డులు ఉన్నవారు చాలా ఎక్కువ మంది ఉన్నారు. మంచి కార్లు ఉండి, బిల్డింగులు ఉన్న వాళ్లకు కూడా తెల్లకార్డులు ఉన్నాయి. మళ్లీ వెరిఫికేషన్‌కి కూడా ఆలస్యం అవుతుందని మా మంత్రివర్యులు చెప్పడం జరిగింది. నేను ఒక సజెషన్ చేస్తున్నాను. అసలు ఎన్టీఆర్ వైద్య సేవ భరోసా కింద ఎవరైతే వైద్యం చేయించుకుంటున్నారో, వాళ్లందరినీ కూడా ఒకసారి రివ్యూ చేసి టోటల్‌గా ఫ్రెష్‌గా ఒక కార్డు ఇస్తే ప్రభుత్వానికి కొంత డబ్బు వృథా అయినప్పటికీ కూడా మనకు ఎంతో మేలు జరుగుతుందని తమరి

ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను.  అలాగే, విద్య అనేది చాలా ముఖ్యమైనది. ఇంకా పది నిమిషాలు ఉందా సార్?

మిస్టర్ స్పీకర్ః రెండు నిమిషాలు ఉంది. ప్లీజ్ కో ఆపరేట్.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, 7,8 నిమిషాల్లో ముగిస్తాను సార్.

మిస్టర్ స్పీకర్ః నో నో ప్లీజ్..  ఒకటి, రెండు నిమిషాల్లో ముగించండి.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, విద్య చాలా ముఖ్యం. ఇది అందరికీ తెలిసిన విషయం. మా మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు గారు పూర్తిగా దాని మీద concentration చేసి, ఎంతో అభివృద్ధి చేద్దామని తాపత్రయం పడుతున్నప్పటికీ  స్కూల్ బిల్డింగ్‌లకు వచ్చేసరికి, వాస్తవానికి కొంచెం ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం.

అట్లాగే కేంద్రప్రభుత్వం కూడా విద్య విషయంలో ఏమాత్రం సందేహం లేకుండా ఏమాత్రం సంకోచించకుండా ఆంధ్ర రాష్ట్రానికి కావలసినవన్నీ కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది. తమరు సమయం తక్కువ ఇచ్చారు కాబట్టి నేను అన్ని డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. మీ ద్వారా మా గౌరవ మంత్రివర్యులకు తెలియజేసేది ఏమంటే,  మున్సిపల్ స్కూల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు కావలసిన రీతిలో లేవని చెప్పడం మాత్రం వాస్తవం. కావాలంటే ఒక ఎంక్వైరీ గానీ, ఒక కమిటీ పెట్టి గానీ, మున్సిపల్ స్కూల్స్‌కు ఒకసారి వెళ్లి దయచేసి ఒకసారి వెరిఫై చేయవలసిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను. తరువాత క్లాస్ రూమ్స్ కూడా సరిపోవడం లేదు. T&P రెషియోస్ గురించి చూస్తే, క్లాస్ రూమ్‌లు కూడా సరిపోవడం లేదు. టేబుల్స్, బెంచ్‌లు మాత్రం ఇప్పుడు కొంత మెరుగైన సదుపాయాలు వస్తున్నాయి. అట్లాగే టాయిలెట్ సదుపాయాలు కూడా అన్ని స్కూల్స్‌కు పూర్తిగా అవ్వలేదు.  మున్సిపల్ స్కూల్స్ చుట్టుపక్కల శానిటేషన్ కూడా సరిగ్గా ఉండటం లేదు. అలాగే కాంపౌండ్ వాల్స్ కూడా స్కూల్స్‌కి లేవు. దయచేసి కాంపౌండ్ వాల్స్ కట్టవలసిందిగా మీ ద్వారా నేను మా గౌరవ మంత్రిగారిని కోరుకుంటున్నాను. (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః బొండా ఉమామహేశ్వరరావుగారు. దయచేసి పది నిమిషాలు మాట్లాడండి.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్)ః అధ్యక్షా, విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోజున నూతన రాష్ట్ర ప్రస్థానం మొదలైనప్పుడు ఏవిధంగా ఈరాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయో, ఆ పరిస్థితులు ఏంటో ఒకసారి గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నూతన రాష్ట్ర ప్రస్థానం ఇరవై రెండున్నర మిలియన్ యూనిట్ల లోటుతో మొదలైనటువంటి ప్రస్థానం. ఇవాళ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో విద్యుత్ సంస్కరణలను చేపట్టినటువంటి సమర్థత, అనుభవంతో 45రోజుల్లోనే కరెంట్ కోతలు లేనటువంటి ఆంధ్రప్రదేశ్‌గా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. (చప్పట్లు) గతంలో తొమ్మిది సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఈ రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. డిస్ట్రిబ్యూషన్ లాసెస్ లేకుండా, ఉత్పత్తి మీద దృష్టి పెట్టడం గానీ అనేక రకాలుగా సంస్కరణలను తీసుకురావడం వలన ట్రాన్స్‌కో నుంచి నాలుగు డిస్ట్రిబ్యూషన్ డిస్కంలు ఏర్పాటు చేయడం గానీ, ఇవన్నీ చేయడం వలన ఈరాష్ట్రంలో ఆరోజున 1995-2003వ సంవత్సరం వరకు ఎక్కడా ఈరాష్ట్రంలో కరెంట్ కోతలు లేనటువంటి పరిస్థితి చూశాం. మళ్లీ 2004వ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ as usual గా అత్యంత ప్రాధాన్యం కలిగినటువంటి విద్యుత్ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం, ఆరోజు ఆ నిర్లక్ష్యానికి గురవడం వలన పది సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలు భూమి మీదే నరకం చూసినటువంటి పరిస్థితి. అటు వ్యవసాయం రంగానికి గానీ, ఇటు పారిశ్రామిక రంగానికి గానీ, గృహ అవసరాలకు గానీ, అలాగే ఏ కమర్షియల్ అవసరాలకు కూడా కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియనటువంటిరీతిలో అంధకార ఆంధ్రప్రదేశ్‌గా చేసినటువంటి గత పాలకుల నుంచి ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈరాష్ట్రంలో 45రోజుల్లోనే విద్యుత్ కొరత లేనటువంటి రాష్ట్రంగా తీసుకురావడం జరిగినటువంటి పరిస్థితి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇవాళ అనేకమైనటువంటి విద్యుత్ లోటుల నుంచి ఈరోజు surplus గా తీసుకురావడమే కాకుండా వ్యవసాయ రంగానికి నాణ్యమైనటువంటి కరెంటు ఒక టైమ్ మెయిన్‌టెయిన్ చేసి ఆ షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఏడు గంటలు ఇస్తున్నాం, అవసరమైతే తొమ్మిది గంటలు ఇస్తున్నాం. పూర్తి స్థాయిలో విద్యుత్ రంగంలో రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్క నిమిషం కూడా కరెంటు కోతలు లేకుండా చేసిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని ఇవాళ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. (చప్పట్లు) ఎందుకంటే, కనీసం గ్రామాల్లో అయితే, భూమి మీద నరకాలుగా చేసినటువంటి గ్రామ స్థాయి వ్యవస్థ గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం చేసినటువంటి వ్యవహారం. ఆరోజు తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో CRISIL అనే సంస్థ మొదటి ర్యాంక్ దేశంలోనే ఇస్తే, పది సంవత్సరాల కాంగ్రెస్

పాలనలో మళ్లీ ఆ రేటింగ్స్ అన్ని పడిపోయి అన్ని వ్యవస్థలు భ్రష్టు పట్టి ఇటు ఉత్పత్తి సామర్థ్యం పోయింది. అట్లాగే డిస్ట్రిబ్యూషన్‌లో కూడా సామర్థ్యం తగ్గిపోయింది.

కరెంటు కోతలతో ప్రజలందరూ నరకం చూశారు. ఈ ఇరవై నెలల కాలంల్లోనే ఈ భారతదేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, 29 రాష్ట్రాల్లో భారతదేశానికే ఇవాళ ఒక ఆదర్శవంతమైనటువంటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోనే ఈ ప్రభుత్వం అటువంటి ఘనత సాధించడం కచ్చితంగా దానికి నిదర్శనం. దేశ స్థాయిలో బ్రహ్మాండమైనటువంటి అవార్డ్స్ రావడం జరిగింది. భారతదేశ స్థాయిలో ఇవాళ ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి విద్యుత్ సంస్కరణలు వల్ల గానీ, విద్యుత్ మీద ఈ ప్రభుత్వం పెట్టినటువంటి దృష్టి గానీ, దాని మీద బ్రహ్మాండమైన భారతదేశ స్థాయిలో ఐదు అవార్డ్స్ మన రాష్ట్రానికే రావడం కూడా ఇవాళ ఈ ప్రభుత్వం సాధించిన ఘనత. ఇవాళ ఒక రంగం కాదు. గతంలో ముఖ్యమైనటువంటి పారిశ్రామిక రంగానికి పవర్ హాలిడే ప్రకటించి 40శాతం కోతలు ప్రకటించడం వల్ల పారిశ్రామిక రంగమంతా కుంటుపడిపోయింది. కంప్లీట్‌గా పరిశ్రమలు మూసేటువంటి పరిస్థితుల నుంచి ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అనుభవం సమర్థత వల్ల ఇవాళ విద్యుత్ రంగం మీద ప్రత్యేక దృష్టి కేటాయించడం వల్ల దానికి నిధులు కేటాయించడం గానీ, దానిని day to day monitor చేయడం వల్ల దానికి విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోజున ఒక జీవో ద్వారానే మనకు అనేక విధాలుగా నష్టం జరిగింది.

**మ.12.50 (21)**

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్‌రంగం మొట్టమొదటిస్థానానికి వచ్చిందంటే అనేకమైన సంస్కరణలు తీసుకువచ్చిన కారణంగానే అది సాధ్యమైంది. అందులో భాగంగానే పారిశ్రామిక అవసరాల కోసం ప్రత్యేక ఫీడర్లను తీసుకురావటం జరిగింది. ఎనర్జీ మీటరింగ్, ఆడిటింగ్ చేయటం జరుగుతున్నది. బిల్లులను అక్కడికక్కడే ఇచ్చేందుకు స్పాట్ బిల్లింగ్ విధానం తీసుకురావటం జరిగింది. ఈ విధంగా అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకురావటం వల్ల ప్రజల మీద భారం పడకుండా నాణ్యమైన మరియు కోతలు లేని కరెంటు ఇవ్వటం జరుగుతున్నది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం నుండి దిగిపోయేటప్పుడు వినియోగదారులకు యూనిట్ విద్యుత్ కాస్ట్ రూ.2.50పైసలు ఉంటే గత పాలకుల పది సంవత్సరాల కాలంలో అనగా రాజశేఖర రెడ్డి గారి ఆరు సంవత్సరాల కాలంలో కాని ఆతరువాత నాలుగు సంవత్సరాల కాంగ్రెస్

పాలనలో కాని 2014వ సంవత్సరం వచ్చేసరికి యూనిట్ విద్యుత్ కాస్ట్ రూ.5.50పైసలకి వచ్చింది. ఆ విధంగా యూనిట్ కాస్ట్ పెంచడమే కాకుండా గత కాంగ్రెస్ పార్టీ పాలనలో కాని ఆనాటి పెద్దల పాలనలో కాని అదనంగా రూ.28 వేల కోట్ల సర్ఛార్జ్ భారం కూడా వేసి ప్రజల రక్తాన్ని పీల్చిన పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. అటు ఉత్పత్తి సామర్థ్యంలో కూడా ఇష్టారీతిన వ్యవహరించారు బొగ్గు కుంభకోణంలో కాని, పవర్ప్లాంట్ల యజమానుల నుంచి కమీషన్లు తీసుకోవటంలో కాని, పిపిఏలలో కమీషన్లు కొట్టటంలో కాని కొన్ని కేసులు కూడా వచ్చాయి.తాను ఏయే కేసుల్లో ఉన్నానన్న విషయం, ఆ కేసుల వివరాలు మాత్రం జగన్మోహన్ రెడ్డి గారే చెప్పాలి. బొగ్గు దిగుమతుల్లో కాని కొనుగోళ్లలో కాని, పిపిఎల్లో కాని ఆఖరుకు పోలవరం ప్రాజెక్టు కింద వచ్చిన పవర్ ప్రాజెక్టు విషయంలో జగన్మోహన్ రెడ్డి గారు వాళ్ల నాన్న గారి మీద ఆ రోజున ఒత్తిడి తీసుకొచ్చిన కారణంగానే ఆ ప్రాజెక్టు ఆలస్యం కావటం మరియు ఆగిపోవటం జరిగింది. ఈ ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ మరియు ఆడిట్ సిస్టం అంటే మాట్స్ తీసుకురావటం జరిగింది. అలాగే కన్స్యూమర్ అనాలిసిస్ టూల్ అంటే క్యాట్ తీసుకురావటం జరిగింది. అట్లాగే బుక్ కన్సాలిడేషన్ మాడ్యులేషన్ బిసిఎమ్ తీసుకురావటం జరిగింది. ఈ విధంగా విద్యుత్ రంగంలో అన్ని రకాల సంస్కరణలు తీసుకొచ్చి విద్యుత్ రంగం మీద ప్రత్యేక దృష్టి పెట్టడం వలన ఇవ్వాళ మన ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉందని చెప్పవచ్చును. ఇవాళ ఏ రాష్ట్రానికైనా, దేశానికైనా విద్యుత్ అనేది అత్యంత ప్రధానమైన రంగంగా పేర్కొనవచ్చును. విద్యుత్ లేకపోతే అభివృద్ధి ఉండదు సరికదా పూర్తిగా వెనుకబడిపోయే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఆ రంగంపై అన్ని విధాలుగా దృష్టి పెట్టటం వలన ఇటు మౌలిక వసతులు పెరగటంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు వస్తాయి. ట్రాన్స్ఫార్మర్లను భద్రపరిచే వ్యవస్థ అంటే టీమ్స్ వస్తాయి. అట్లాగే మన ప్రభుత్వం కాని అధికారులు కాని విద్యుత్ రంగం మీద పూర్తిగా దృష్టి కేంద్రీకరించినందువల్ల మనకు అనేక జాతీయ అవార్డులొచ్చాయి. గతంలో 1994వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు మన విద్యుత్ రంగ సామర్థ్యాన్ని కూడా ఒకసారి గమనంలోకి తీసుకోవాలి. 5,634 మెగావాట్ల నుంచి 10,695 మెగావాట్లకు తీసుకొచ్చిన ప్రభుత్వం ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. మరియు ఉత్పాదనా సామర్థ్యాన్ని 90శాతానికి పెంచిన ప్రభుత్వం కూడా ఆనాటి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఇవన్నీ రికార్డ్సు అధ్యక్షా. ఏవీ కూడా ఎగ్జాజరేట్‌గా చెబుతున్నవి కాదు. నేను చెబుతున్న ఫిగర్స్ అన్నీ కూడా రికార్డులలో ఉన్న ఫిగర్స్ మాత్రమే. (బెల్) తరువాత 2004వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో ఉత్పత్తి సామర్థ్యం 56 శాతానికి పడిపోయింది. కాని మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ చూసినట్లయితే వీటీపీఎస్ కాని ఆర్టీపీపి కాని, కేటీపిఎస్‌లో కాని పిఎల్ఎఫ్ చూసినట్లయితే పూర్తిస్థాయి సామర్థ్యంతో

పనిచేసిన పరిస్థితి ఉంది. ఆరోజున విద్యుత్ రంగంలో అన్ని విధాలుగా దృష్టి పెట్టిన ఫలితంగానే విద్యుత్ కోతలు లేకుండా చేయగలిగిన పరిస్థితి ఉంది. మళ్లా ఈరోజున అలాంటి పరిస్థితి ఉంది. మొన్న ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు సిటీలలో కాని మెగాసిటీలలో కాని, పట్టణాలలో కాని, గ్రామాలలో కాని విద్యుత్ కోతల కారణంగా మనం ఈ భూమి మీదనే ప్రత్యక్ష నరకాన్ని చూసిన పరిస్థితి ఉండేది.

ఇవాళ ప్రభుత్వం మారగానే తన సమర్థత, విశేష అనుభవంతో 45రోజుల్లోనే కరెంటు కోతలు లేకుండా చేసిన పరిస్థితిని మనం చూస్తున్నాం. ఈ ఫిగర్స్ అన్నీ కూడా జగన్మోహన్ రెడ్డి గారికి కూడా పవర్ ప్లాంట్స్ ఉన్నాయి కాబట్టి ఒప్పుకోవాలి. ఈ ప్రభుత్వం చేసిన నిర్ణయాల వల్ల, తీసుకున్న చర్యల వల్ల ఇవ్వాళ మన రాష్ట్రం అంధాంధ్రప్రదేశ్ నుంచి వెలుగాంధ్ర ప్రదేశ్‌గా రూపుదిద్దుకున్నదంటే, ఇవాళ రాష్ట్రంలో నిరంతరాయంగా కరెంటు సప్లై చేస్తున్న పరిస్థితి ఉందంటే అందుకు ఈ ప్రభుత్వం విద్యుత్ రంగం మీద కేంద్రీకరించిన దృష్టి, చేసిన కృషి మరియు తీసుకున్న సరియైన చర్యలే కారణమని నేను తెలియజేస్తున్నాను.

అట్లాగే గత పాలకులు ఈ రంగానికి ఇష్టారీతిన చేసిన ఆర్థిక కేటాయింపుల కారణంగా విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన కారణంగా అప్పుల భారం పెరిగిపోయిన పరిస్థితి ఉండేది. 2014 మార్చి నాటికి రూ.17,200కోట్ల మేరకు విద్యుత్ రంగం నష్టాల్లో కూరుకుపోయి ఉన్న పరిస్థితుల్లో మనమొచ్చాక అటు కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకున్నాం. ఇటు విద్యుత్ రంగానికి బడ్జెట్‌ను కూడా పెంచుకోవటం వల్ల అలాంటి దుస్థితి నుంచి ఆ నష్టాల నుంచి బయటపడగలిగాం. అట్లాగే ఇవాళ వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందునుంచే బయట మార్కెట్లో కన్జంప్షన్ ఎలా వుంది, మన ప్రొడక్షన్ కెపాసిటీ ఎలా ఉంది, మనకు అవసరమైన విద్యుత్‌ను బయటి రాష్ట్రాలకు సంబంధించిన కారిడార్ల నుంచి తీసుకోవలసివుంటుంది కాబట్టి ముందు చూపుతోనే ఏయే రాష్ట్రాల కారిడార్లలో విద్యుత్ అందుబాటులో ఉంది, ఏయే రాష్ట్రాల కారిడార్ల నుంచి కొనుగోలు చేయటం ద్వారా మన విద్యుత్ లోటును భర్తీ చేసుకోవాలన్న విషయాలపై ముందుగానే ఒక పద్ధతి ప్రకారం మనకున్న అవగాహనతో అనుభవాలతో ఆయా కారిడార్లను బుక్ చేసుకోవటంలో తగిన నిర్ణయం తీసుకోకపోతే అటు తమిళనాడు కాని, కర్నాటక గాని, ఇటు తెలంగాణా కాని లేదా అటు పైరాష్ట్రాలు లేదా ఇటు పక్క రాష్ట్రాలు బుక్ చేసుకుంటే మనకు బయటి రాష్ట్రాల నుంచి కాని నేషనల్ గ్రిడ్ నుంచి కాని కరెంట్ కొనుక్కునే పరిస్థితి ఉండదు. కనుక గౌరవ ముఖ్యమంత్రి గారు వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందుచూపుతో ఎప్పటికప్పుడు అధికారులతో రెవ్యూ చేస్తూ ఈ సమ్మర్‌లో ఎంత ప్రొడక్షన్ ఉంటుంది, ఎంత లోటులో ఉంటుంది, ఎంత కోల్ షార్టేజ్

ఉంటుంది, ఐడిల్‌పవర్‌లో ప్రాబ్లమ్స్ ఏమున్నాయి, మొదలైన వాటన్నింటిపై దృష్టి పెట్టి ముందుగానే కారిడార్లను బుక్ చేసుకుని గ్రామాల్లో కాని, వ్యవసాయానికి కాని పరిశ్రమలకు కానిఎక్కడైనా సరే ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా కరెంటు పోకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరాను మనమివ్వగలిగే పరిస్థితి ఉందంటే దానికి కారణం ఈ ప్రభుత్వానికున్న అన్నిరకాలైన అనుభవ సామర్థ్యమేనని చెప్పవచ్చును.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్‌కన్ క్లూడ్..... ప్లీజ్ కోఆపరేట్.....

శ్రీ బొండా ఉమా మహేశ్వర రావుః అధ్యక్షా, కాబట్టి ఈ ప్రభుత్వం విద్యుత్ సరఫరా విషయంలో ముందుచూపుతోవ్యవహరించి అన్ని రకాలైన చర్యలు తీసుకున్నఫలితంగా జాతీయ స్థాయిలో ఐదు అవార్డులను సాధించగలిగింది. ఇవాళ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలిచింది. విద్యుత్ రంగంలో మన రాష్ట్రం బ్రహ్మాండంగా ఉందని అటు ప్రజల నుంచే కాక ఇటు పరిశ్రమల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి. సోలార్ పవర్ విషయంలో కాని, విండ్ పవర్ విషయంలో కాని, ఐడిల్ పవర్ విషయంలో కాని, థర్మల్ పవర్ విషయంలో కాని ఏ సదుపాయాలున్నాయో ఆ సదుపాయాలన్నిటిమీదా మనం పూర్తి స్థాయిలో దృష్టిసారించి విద్యుదుత్పత్తిని ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవటం జరిగింది.(మైకు ఆగిపోయింది. ప్రతిపక్షనాయకునికి మైకు ఇవ్వబడింది.)

మిస్టర్ స్పీకర్ః ఫిఫ్టీన్ మినిట్స్ ఓన్లీ ప్లీజ్.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, విద్యుత్తుకు సంబంధించి 2015-16 సంవత్సరంలో 16 వేల మిలియన్ యూనిట్ల స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు ఆర్డర్లిచ్చారు. 2015-16లోనే ఎపిఈఆర్‌సి16 వేల మిలియన్ యూనిట్ల స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు ఆర్డర్లు వద్దు కేవలం 757 మిలియన్ యునిట్లకే పరిమితం కావాలని సూచించింది.

**మ.1.00 (22)**

ఏపీఈఆర్సీ సూచించినప్పటికీ 15,262 మి.యూ.లను 2015–16కు సంబంధించి స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు ఒప్పందాలు చేసుకుంది. విద్యుత్‌ను చూపించి, కరెంట్ కోత అన్నది లేకుండా చేయాలన్న కారణం చూపించి ఏరకంగా చేశారంటే యూనిట్ రూ.5.11పైసలు చొప్పున కొనుగోలు చేశారు.

ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ఏపీఈఆర్సీకి కామెంట్స్ రూపంలో ఒక నోట్ అందజేసింది. 2015–16కు సంబంధించి డిస్కంలు ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ కార్పోరేషన్ ద్వారా రౌండ్ ది క్లాక్ రూ.3.77పైసలు చొప్పున అందుబాటులో ఉందని, రాత్రి పూట రూ.2.72పైసలు చొప్పున అందుబాటులో ఉండి దొరుకుతున్నా కూడా చివరకు 2015 డిసెంబర్నాటికి రౌండ్ ది క్లాక్ విద్యుత్ రూ..2.710పైసలకు అందుబాటులో ఉన్నా, రాత్రి పూట రూ.1.90పై.లకు అందుబాటులో ఉన్నా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన డిస్కంలు రూ.5.11పై.లకు కొనుగోలు చేస్తున్నాయని ఆక్షేపణలు తెలుపుతూ ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ రాసిన లేఖలో ఉన్నాయి. చివరకు 2016–17 అనగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 64,706 మి.యూ. డిస్కంలు కొనుగోలు చేయాలని నిర్ణయించాయి. ఇందులో ఎపిజెన్కో ప్రాజెక్టుల ద్వారా, కేంద్ర ప్రభుత్వ విద్యుదుత్పత్తి సంస్థలు, ఎపిజిపిసిఎల్ వాటాద్వారా 39,420 మి.యూ. లభిస్తుంది. దీనికోసం రూ.15,983 కోట్లు జెన్కో ఖర్చు చేసింది. జెన్కో, కేంద్ర ప్రభుత్వ విద్యుదుత్పత్తి సంస్థలు, ఎపిజిపిసిఎల్ వాటాద్వారా ఆయా ప్రాజెక్టుల నుంచి 64,706 మి.యూ.లలో 39,420 మి.యూ. తీసివేస్తే 25,286 మి.యూ. కొనుగోలు చేయాలని 2016–17లో నిర్ణయించిందని పేర్కొంటున్నారు. దీనికోసం రూ.11వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ రెండూ కలిపితే రూ.26,378 కోట్లు అవుతుందని ఇండియన్ ఎనర్జీ ఎక్ఛేంజ్ పేర్కొంది. ఇండియన్ ఎనర్జీ ఎక్ఛేంజ్ రాసిన కామెంట్స్ రెండు పేరాలు చదువుతాను. "The Petitioner (Discoms) has estimated the Power Purchase cost of RS.26,378 crores without any consideration to cheaper electricity available on power exchanges." అంటే పవర్ ఎక్ఛేంజ్లో తక్కువ రేటుకు పవర్ దొరుకుతున్నా కూడా డిస్కంలు రూ.26,378కోట్లు విద్యుత్ కొనుగోలుకు సంబంధించి చేయాలని నిర్ధారణకు వచ్చాయి. అని దాని ట్రాన్స్లేషన్. ఇంకొక పేరాగ్రాఫ్ చూస్తే... " There exists any anomaly that the Discoms continue to buy costlier long term power, despite, cheaper power available in short term/ exchange/ based markets. The Indian Electricity Grid Code IEGC) specifies, that Power Procurement should be on the basis of merit order dispatch." అంటే ఈ పేరాగ్రాఫ్ అర్థం ఏమిటంటే, ఇక్కడ అనామలీ ఒకటుంది, సరిగా లేదని, డిస్కంలు ఆ ధరలో పవర్ను కొంటున్నారని, inspite of the fact that, despite the fact that అక్కడ తక్కువ రేటుకే పవర్ అందుబాటులో ఉన్నా కూడా ఏపీఈఆర్సీకి ఇండియన్ ఎనర్జీ ఎక్ఛేంజ్ రాస్తున్నప్పటి లెక్కలు. ఇక్కడ యావరేజ్ పవర్ 2016–17కు సంబంధించి మీరు కొనుగోలు చేస్తున్న విద్యుత్ చూస్తే మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న అన్నీ కలిపితే యావరేజ్ పవర్ రూ.4.08 పైసలు అవుతుంది. ఆనీ ఈ విధంగా పవర్ ఎక్ఛేంజ్ ద్వారా కొంటే రూ.2.40పై. మాత్రమే దొరకుతుందని చెబుతున్నారు. అంటే ఇంత పెద్ద తేడా ఉందని కూడా చెప్పింది. ఒకవైపు సగటున రూ.2.71పైసలకు 24 గంటలూ విద్యుత్ దొరకుతుంది. రాత్రి పూట రూ.1.90పై.లకే

అందుబాటులోకి వస్తుందని సగటున విద్యుత్ రూ.2.40పై.లకే దొరకుతుంటే వీరు విద్యుత్ కొరత అనే కారణం, సాకు, షాకు చూపించి పిపిఏలతో వీరు కొంటున్నారు. అంటే విద్యుత్ కొరత సాకుతో స్కాములు జరుగుతున్నాయి. రూ.5.11పైసల చొప్పున విద్యుత్ కొనుగోలును ఇండియన్ ఎనర్జీ ఎక్ఛేంజ్ తప్పుపడుతూ లేఖ రాసింది. ఈ విషయాలు నేను చెబుతున్నవి కాదు. ఇండియన్ ఎనర్జీ ఎక్ఛేంజ్ ఏపీఈఆర్సీకి రాసినలేఖలో చెప్పింది. కావాలంటే చూడండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, ఈ రోజు ప్రతిపక్ష సభ్యులు విద్యుత్ మీద మాట్లాడుతూ విమర్శిస్తుండడాన్ని ఆయన విజ్ఞతకే వదలివేస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలుసు. మేం అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో 22 మి.యూ. విద్యుత్ కొరత ఉంది. ఆ కొరతకు కారణం గత ప్రభుత్వాల నిర్వాకం. గత ప్రభుత్వాలు విద్యుత్ శాఖను పూర్తిగా భ్రష్టు పట్టించినందువల్ల, ఈ డిపార్టుమెంటును స్వార్థంకోసం వాడుకోవడంవల్ల ఈ పరిస్థితి వచ్చింది. గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండి ఈ సంస్థలను లాభాలలోకి తీసుకొచ్చి సిస్టమేటిక్‌గా నడిపించారు. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎంత విద్యుత్ ఉందో, అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఎంత విద్యుత్ ఉందో, పరిశ్రమలకు ఎంత సమయం విద్యుత్ అందించారో చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. విద్యుత్ సంస్థలను గాడిలో పెట్టి ఎంత సమయం విద్యుత్ వినియోగదారులకు ఇస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తూ తరవాత రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం చేతుల్లో ఈ సంస్థలను పెట్టాం. ఆ తరవాత పది సంవత్సరాల కాలంలో ఈ సంస్థలను పూర్తిగా కూలదోశారు. ఈ విషయాలు నేనొక్కడినే చెప్పడం కాదు. శాసనసభ్యులు చాలా మంది అప్పటినుంచి సభ్యులుగా ఉన్నారు కాబట్టి వారికందరికీ తెలుసు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో విద్యుత్ సంస్థల పనితీరు ఎలా ఉందో, విద్యుత్‌ను ఏవిధంగా అందుబాటులో ఉంచాయో మనకందరకీ తెలుసు. 2014వ సంవత్సరంలో మా పార్టీ అధికారంలోకి వచ్చినపుడు రాష్ట్రంలో చాలా విద్యుత్ కొరత ఉంది. గ్రామాలలో అయితే రోజులో 18గంటలపాటు విద్యుత్ లేదు. హాస్పిటల్స్‌లో కుడా కరెంట్ లేక రోగులు నరకయాతన పడ్డారు. రాష్ట్రంలోని పరిశ్రమలు చాలావరకు మూతపడ్డాయి. తద్వారా నిరుద్యోగ సమస్య పెరిగింది. గృహాలకు, పరిశ్రమలకు ఎప్పుడు విద్యుత్ వస్తుందో కూడా ప్రశ్నార్థకంగా చూసే పరిస్థితి మేం అధికారంలోకి వచ్చేనాటికి ఉంది. ఇది నగ్నసత్యం కాబట్టి అందరూ ఒప్పుకోవాలి. నేనొక్కడినే చెప్పడం కాదు. ఆ తరవాత గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్ విషయంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టారు. ప్రతిపక్ష పార్టీ దీనిని కూడా విమర్శిస్తున్నది. ఈరోజు బొగ్గు కొన్నారు, కుంభకోణం జరిగింది, విద్యుత్ కొన్నారు, కుంభకోణం జరిగిందని, ఒకటి, రెండు రూపాయలకే విద్యుత్ దొరకుతుంటే మీరు రూ.5లకు కొన్నారని

అంటున్నారు. ఆరోజు మీ తండ్రిగారు గౌరవ రాజశేఖరరెడ్డిగారు కానీ, ఆ తరవాత వచ్చిన ఇద్దరు ముఖ్యమంత్రులు గానీ యూనిట్ విద్యుత్‌ను రూ.13లకు కొన్నారు. ఆ విధంగా రూ.25వేల కోట్లకు విద్యుత్‌ను బయటనుంచి కొన్నారు. ఆ విధంగా రూ.25వేల కోట్లకు విద్యుత్ కొన్న తరవాత కూడా ఆంధ్రప్రదేశ్‌లో రోజుకు 18గంటలు గ్రామాలలో కరెంట్ లేదు, పరిశ్రమలకు కరెంట్ లేదు, రైతులకు వ్యవసాయానికి కరెంట్ లేదు. ఆ పరిస్థితి గత ప్రభుత్వాల కాలంలో ఉంటే మేం అధికారంలోకి వచ్చిన తరవాత దానిని స్ట్రీమ్‌లైన్ చేసి మొదట వారు చెప్పినట్లుగా రూ.5.20పై.లకు యూనిట్ చొప్పున కొన్నాం. అప్పటి పరిస్థితి అలా ఉంది. థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలలో గత ప్రభుత్వాల కాలంలో ఒక రోజుకు మాత్రమే సరిపడే బొగ్గు నిల్వ మాత్రమే ఉండేది. చంద్రబాబు నాయుడుగారి గత ప్రభుత్వంలోనూ, ప్రస్తుతం కూడా ఆ కేంద్రాలలో 30రోజులకు సరిపడే బొగ్గు నిల్వచేసేవారు.

మ.1.10 (23)

మీరు ఒకే ఒక్క రోజుకి బొగ్గును స్టాక్ చేసి మొత్తం జెన్‌కోలో తయారైనటు వంటి ఉత్పత్తులన్నీ నిలుపుదల చేశారు. ఈరోజు మేము ముందుచూపుతో, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పవర్‌లో ఈ దేశానికి ఒక రోల్ మోడల్ లాగా ఉండాలి, ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు వచ్చినా, ఎటువంటి అవాంతరాలు వచ్చినా సరే ఒక్క నిమిషం కూడా రాష్ట్రంలో పవర్ పోకూడదని ముందుచూపుతో వెళ్లడం జరిగింది. ఈరోజు ఎవరో ఒకరు రూ.2.75పైసలకు అమ్ముతున్నారు, మీరెందుకు 5రూపాయలకు కొన్నారని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నేను స్పష్టంగా చెబుతున్నాను. నీకు కూడా పవర్ ప్లాంట్స్ ఉన్నాయి (ప్రతిపక్ష నాయకుడినుద్దేశించి). దీని బాధలు, ఇబ్బందులు నీకు కూడా తెలుసు. ఆ రేటుకి ఇస్తామంటే చెప్పండి. మాకేమీ అభ్యంతరం లేదు. తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఈరోజు మిగులు విద్యుత్ ఉన్నది. ఈరోజు ఇవన్నీ సరిచేస్తున్నాం. గతంలో కూడా పరిస్థితులు దారుణంగా ఉంటాయని భావించి కొన్ని విద్యుత్ సంస్థలతో అగ్రిమెంటు కూడా చేసుకున్నాం. కృష్ణపట్నం, మరో రెండు, మూడు ప్రాజెక్టులతో పవర్ కొనడానికి అగ్రిమెంటు కూడా చేశాం. ఎప్పుడైతే జెన్‌కోలో ఉత్పత్తి బాగా వచ్చిందో, ఎప్పుడైతే స్ట్రీమ్‌లైన్ చేశామో మరలా రేపు ఇబ్బందులు వస్తాయని వారితో అగ్రిమెంట్లు వదులుకోవడం వలన కూడా ఐదారు వేల కోట్ల రూపాయలు మన రాష్ట్ర ప్రభుత్వానికి, జెన్‌కోకు, ట్రాన్స్‌కోకు ఆదాయం కూడా వచ్చింది.

నేను జగన్మోహన్ రెడ్డి గారిని ఈ సందర్భంగా ఒక విషయం అడుగుతున్నాను. ప్రతీ దానిమీద విమర్శిస్తున్నారు. కానీ విద్యుత్ వ్యవస్థను ఇట్లా గాడిలో పెట్టినందుకు కనీసం అభినందించాలి. ఎంత

కర్కోటకులైనా సరే, రాజకీయంగా బద్ధశత్రువైనా సరే ఈ డిపార్ట్‌మెంటును, ముఖ్యమంత్రి గారిని అభినందించాలి. ఈరోజు Times of India పేపరు చూస్తే ఎల్ఇడి బల్బుల గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఈ దేశంలో ఒక రోల్ మోడల్‌గా ఉంది అని చెప్పింది. సభ ద్వారా ప్రజలకు ఒక విషయం తెలియచేస్తున్నాను. ఎప్పుడైనా సరే పవర్ ఛార్జెస్ పెరుగుతుంటాయి. కానీ మన రాష్ట్రంలో ఎఫిషియన్సీ పెంచుకుని పవర్ ఛార్జెస్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఎల్ఇడి బల్బుల వలన మనకు 30 నుంచి 35 శాతం పవర్ ఆదా అవుతుంది. దీని వలన లబ్ధిదారుడికి ఆదా అవుతుందనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక టీముని పంపించి దీనిని దేశమంతటా అమలు చేయాలని ప్రయత్నం చేస్తుంటే అటువంటి విషయాలన్నీ మరచిపోయి, ఈరోజు ఇందులో కూడా అవినీతి జరిగిందని చెబుతున్నారు. ఒక్క విషయం అడుగుతున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరెంటు ఛార్జీలు పెంచలేదని చాలా మంది అంటుంటారు. రూ.25,000 కోట్లు సర్‌ఛార్జీలు గానీ, రేట్లు గానీ పెంచారు. ఇవన్నీ అచ్చెన్నాయుడు తయారు చేసింది కాదు. డిపార్ట్‌మెంటులో సర్‌ఛార్జీల పేరు మీద, రేట్ల పేరు మీద రూ.25,000 కోట్లు పెంచి 18గంటలు పవర్ లేకుండా చేసిన ఘనత మీది. ఈరోజు మేము సిస్టమేటిక్‌గా కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. ఇంకా ప్రభుత్వానికి ఒక పైసా లాభమొస్తుందంటే ఈరకంగా మీరు చేయండి, ప్రభుత్వానికి మేలు జరుగుతుందని అంటే ఆ సలహాలు తీసుకుని అమలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఈరాష్ట్రంలో ఏదో ఉపయోగించుకుని ఏదో అవినీతి చేయాలనే కర్మ ఈ ప్రభుత్వానికి గానీ, ముఖ్యమంత్రి గారికి గానీ పట్టలేదు. ముఖ్యమంత్రి గారు రాత్రింబగళ్లు ఒక తపనతో పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఉన్నంత వరకూ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ పౌరుడూ చంద్రబాబు నాయుడు గారనే పేరు చిరస్థాయిగా ప్రతీ ఒక్కరి గుండెల్లో ఉండాలనే తాపత్రయంతో పనిచేస్తుంటే మీరు ప్రతీ దానికీ అవినీతి జరిగిందని, ప్రతీ దాంట్లో కమీషన్లు కొట్టారంటున్నారు. ప్రతీ దాంట్లో ఆ రకంగా ఈ ప్రభుత్వం చేసిందని మీరు భావించడం మంచి విధానం కాదని ప్రతిపక్ష నాయకుడికి చెబుతున్నాను. దీంట్లో దాపరికం లేదు. మొత్తం వెబ్‌సైటులో పెట్టాం.

మొన్న సోలార్ పవర్ మీద చాలా దారుణంగా, చాలా అవినీతి జరిగిందన్నారు. సోలార్ పవర్ టెండర్లు పిలిచాం. ఎన్‌టిపిసి కూడా అనంతపూర్‌లో టెండర్లు పిలిచింది. ఎన్‌టిపిసి కంటే మనం మెరుగ్గా ఇవ్వాలని నిర్ణయించాం. ఈరోజు కొంత మంది బిడ్డింగ్ వేశారు. ఎన్‌టిపిసి బిడ్స్ ఓపెన్ చేసిన తరువాత దానికంటే ఒకవేళ రేటు ఎక్కువగా ఉంటే రద్దు చేయాలని కూడా నిర్ణయించాం. అది ఇంకా ఫైనలైజ్ కాలేదు. దాంట్లో దోపిడీ జరిగిందని ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి విధానం కాదు. ఇప్పటికే మీ నాయకత్వం మీద, మీ పార్టీ మీద మీ ఎంఎల్ఏలు చాలా అసంతృప్తితో ఉన్నారు. ఒక్కొక్కరూ

జారిపోతున్నారు. ఈరోజు చూసాం, ఎవరొచ్చారో. రేపు ఇది కూడా ఉండదు. కాబట్టి ప్రతిపక్ష నాయకుడిగా నిర్మాణాత్మకంగా సలహాలివ్వు. రాష్ట్రానికి మంచి జరగడానికి సలహాలివ్వు తప్ప ప్రభుత్వం 'ఎస్' అంటే ప్రతిపక్షంగా నేను 'నో' అనాలనే ఒకే ఒక విధానంతో మీరు వెళ్లడం మంచి విధానం కాదని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. ప్రతీ చోటా చాలా సిస్టమేటిక్‌గా, పద్ధతిగా వెళుతున్నాం. అవినీతి చేయవలసిన అవసరం గానీ, ప్రభుత్వ ధనం ఒక పైసా అదనంగా ఖర్చు చేసే విధానం ఈ ప్రభుత్వానికి ఉండదని, ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. పవర్ గురించి ప్రతిపక్ష నాయకుడు గారు అభినందిస్తారని అనుకున్నాను. చంద్రబాబు గారు రాక ముందు ఈ రాష్ట్రం అంధకారంగా ఉండేది, గ్రామాల్లో కరెంటు లేదు, పరిశ్రమలు మూతపడ్డాయి, ఆసుపత్రుల్లో చాలా ఇబ్బందులుపడిన పరిస్థితి నుంచి 24 గంటల్లో ఒక్క నిమిషం కూడా పవర్ కట్ లేని పరిస్థితి తీసుకొచ్చాం. ఈరోజు 45డిగ్రీల ఉష్ణోగ్రతలున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో గతంలో ప్రజలు ఎంత బాధలు పడేవారో నాకంటే మీకు కూడా బాగా తెలుసు. ఆ పరిస్థితి నుంచి విద్యుత్ వ్యవస్థను ఈ స్థాయికి తీసుకువచ్చినందుకు అభినందించాల్సింది పోయి దీనిని కూడా విమర్శిస్తున్నావంటే నేను ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలకే విడిచి పెడుతున్నానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నాకు తెలియదు. డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ చర్చ విషయంలో కూడా మంత్రులు ఈ రకంగా ఇన్వాల్వ్ అయి ఈ రకంగా చెబుతారని నేను ఇప్పుడే తెలుసుకుంటున్నాను. ఏదేమైనప్పటికీ మామూలుగా జరిగే స్కాములు కాదు. ఇది ఇండియన్ ఎనర్జీ ఎక్స్‌ఛేంజ్ APERC కి రాసిన కామెంట్స్ చూస్తే నోట్ ఫైలులో ఎంతటి దారుణంగా పవర్ ఎక్స్‌ఛేంజెస్‌లో పవర్ రూ.2.71 పైసలకు రౌండ్ ది క్లాక్, 24 గంటలూ దొరుకుతున్నా రాత్రిపూట ఇది ఏ రకంగా రూ.1.90 పైసలకే అందుబాటులో ఉన్నా, ఏ రకంగా వీళ్లు రూ.5.11పైసలకు ప్రైవేటు వ్యక్తుల వద్ద నుంచి ఏ రకంగా కొనుగోలు చేస్తున్నారు? యావరేజ్ ప్రైస్ అంటే జెన్‌కోకు ప్రొక్యూర్ చేసే ప్రైస్, డిస్కమ్‌లు ప్రొక్యూర్ చేసే ప్రైస్ రూ.4.08 పైసలు యావరేజ్ ప్రైస్ వర్సెస్ ఇండియన్ ఎనర్జీ ఎక్స్‌ఛేంజ్ చెప్పిన రూ.2.40 పైసలకు మధ్య తేడా దాదాపుగా రూ.1.68 పైసలు x 15,262 మిలియన్ యూనిట్లు వేసుకుంటే దాదాపుగా నాలుగైదు వేల కోట్ల రూపాయలు అవుతోంది . ఇవీ వీళ్లు చేసిన స్కాములు. ఇది నేరుగా ఇండియన్ ఎనర్జీ ఎక్స్‌ఛేంజ్ ఎపిఈఆర్‌సీకి రాసిన కామెంట్స్ ఈ లేఖలో చూపిస్తున్నా కూడా సిగ్గు లేకుండా ఎంతటి దారుణంగా వీళ్లు డిఫెండ్ చేసుకుంటున్నారంటే ఆశ్చర్యమనిపిస్తున్నది.

అధ్యక్షా, రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం విదేశీ బొగ్గు కొనుగోలుకు 2013వ సంవత్సరం మే 6వతేదీన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన పి.ఇ.సి.లిమిటెడ్, ఎంఎస్‌టిసి లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్నారు. పేరుకు ప్రభుత్వ రంగ సంస్థలు. వెనుక ఉన్నవి అదానీ, మహాలక్ష్మి సంస్థలు. తేది.06.05.2013 న కాంట్రాక్టు చేసుకున్నారు. కాంట్రాక్టు గడువు కేవలం 6 నెలలు మాత్రమే. కానీ 6 నెలల తరువాత బొగ్గు ధరలు తగ్గిన నేపథ్యంలో కొత్త టెండర్లను పిలిచి తగ్గిన రేట్లకు ఇంపోర్టెడ్ బొగ్గు కొనుగోలు చేయాల్సింది పోయి ఏ మాత్రం టెండర్లు పిలవకుండా అదే బొగ్గును, అదే కాంట్రాక్టర్‌ని 2015 సంవత్సరం వరకూ అట్లాగే కొనసాగించారు. పైగా కాంట్రాక్టు చేసుకున్న సమయంలో 12 లక్షల టన్నుల బొగ్గుకే కాంట్రాక్టు చేసుకున్నారు. కానీ కాంట్రాక్టు గడువు తీరిన తరువాత కూడా 12 లక్షల టన్నులు కాక మరో 19.25 లక్షల టన్నులు అదే పాత రేట్లకే కొనుగోలు చేశారు.

**1.20 AM (24)**

అదే పాత రేట్లకు కొనుగోలు చేశారు. ఆరోజు వాళ్లు కొనుగోలు చేసే సమయానికి బొగ్గు రేటు 69.15 డాలర్లు ఉంటే, దాని మీద ట్రాన్స్‌పోర్టు కలుపుకుంటే దాదాపు 80.15 డాలర్లు అవుతుంది. రేటు తగ్గుతూ తగ్గుతూ వచ్చి ఇవాళ మార్చికి 52.4 డాలర్లకు పడిపోయిన పరిస్థితిని మనం చూస్తున్నాం. కానీ వాళ్లు మాత్రం అదే పాత రేట్లకే బొగ్గును కొనుగోలు చేశారు. వీళ్లు ఏదైతే చెబుతున్నారో, వీళ్ల చెబుతున్నదొకటి చేస్తున్నది ఒకటి. ఇదే చంద్రబాబు నాయుడు గారిని నేను అడుగుతున్నాను. వీళ్లు రాజశేఖరరెడ్డి గారి పరిపాలన గురించి చెప్పారు. రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలో కరెంటు రేట్లను పెంచే కార్యక్రమం ఏ రోజు జరగలేదు. అయిదేళ్లు ఆయన పరిపాలించారు, ఆ అయిదు ఏళ్లలో ఒక్కరోజు కూడా ఒక్కసారి కూడా కరెంటు రేట్లు పెరగలేదు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో తొమ్మిదేళ్ల పరిపాలనలో .. (మైక్ కట్ అయ్యింది)

(అంతరాయం)

శ్రీ కె.అచ్చెన్నాయుడు : అధ్యక్షా రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలో ఒక్క పైసా కూడా పెంచలేదని ఎంత అడ్డగోలుగా మాట్లాడుతున్నారంటే అంత అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. 2004-05లో రూ.167 కోట్లు పెంచారు. 2005-06 సంవత్సరంలో రూ.188 కోట్లు పెంచారు. 2006-07లో రూ.130 కోట్లు పెంచారు. 2008-09లో సర్‌ఛార్జీల పేరు మీద రూ.3024 కోట్లను పెంచి సామాన్యుడి మీద భారం వేశారు. 2009-10లో రూ.2062 కోట్లను సర్ ఛార్జీల పేరుతో పెంచి సామాన్యుడి మీద భారం వేశారు. ఇది అచ్చెన్నాయుడు గారు చదివిందేమి కాదు, రికార్డులు ఉన్నాయి. రాజశేఖరరెడ్డిగారు

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్ ఛార్జీల పేరు మీద రూ.24 వేల కోట్లను పెంచారు. ఈరోజు ఒక విషయం అడుగుతున్నాను. ఈ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 2009-10 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఎవరున్నారో మీకు తెలుసు. 2009-10లో Highest Power Purchase, Rs.13.50 పైసలకు రాజశేఖరరెడ్డిగారు ఆరోజు పవర్ కొన్నారు. రూ.13.50పైసలకు కొని ఈరోజు మనకు నీతులు చెబుతున్నారు. ఆరోజు రూ.13.50పైసలకు కొని కూడా ఎక్కడా రాష్ట్రంలో పవర్ ఉన్న పరిస్థితి లేదు. ఇటువంటి పరిస్థితి ఉంటే దానికి విరుద్ధంగా  మాట్లాడుతున్నారు. ఈరోజు చాలా అవాస్తవాలు, ఇన్ని అవాస్తవాలను మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడి గారిని నేను స్పష్టంగా అడుగుతున్నాను, ఆరోజు మీ నాన్న గారు అధికారంలో ఉన్నప్పుడు రూ.13.50 పైసలు పెట్టి పవర్ కొన్న విషయం వాస్తవమా కాదా? రూ.13.50 పైసలు పెట్టి కొన్నారు.  కొనొచ్చు, కానీ మళ్లా గ్రామాల్లో ఎక్కడా కూడా పవర్ ఉన్న పరిస్థితి లేదు.  మేమొచ్చి రెండు సంవత్సరాలు అయ్యింది. మేమొచ్చిన తర్వాత ప్రజల మీద ఒక్క పైసా కూడా భారం మోపకుండా, మొన్ననే 5శాతం మాత్రమే అంటే  రూ.995కోట్లు పెంచాము. అంటే ఆ ఐదు శాతంలో కూడా కొన్ని సెక్షన్లకు మాత్రమే వర్తించేలా   రేట్లు పెంచాము.  మేము సర్‌ఛార్జీలేమి వేయలేదు. ఆరోజు మీ హయాంలో రూ.24వేల కోట్లు, పేరుకి సర్ ఛార్జీలని పేరు పెట్టి రూ.24 వేల కోట్ల భారాన్ని ప్రజల మీద మోపారు. పోనీ ఇంత భారం మోపారు కదా  కరెంటు ఎక్కడైనా ఉందా అంటే, ఎక్కడా లేని పరిస్థితి. ఆ పరిస్థితుల్లో నుంచి ఈరోజు సర్‌ప్లస్ స్టేజ్‌కి  మేము తీసుకొచ్చాం.  ఈరోజు ఎక్కడా ఒక్క నిమిషం కూడా పవర్ కట్ లేకుండా కార్యక్రమాలను చేస్తున్నాం.  రేపు భవిష్యత్తులో ఎఫిషియన్సీని పెంచుకొని, సోలార్ గానీ, ఎల్ఇడి విధానం గానీ ఇటువంటి నూతన విధానాలను ప్రవేశపెట్టి ఇంకా రేట్లను తగ్గించాలని మేము ప్రయత్నం చేస్తుంటే, ఈ విధంగా మాట్లాడటం చాలా బాధనిపిస్తోంది.  దీనిని ప్రజలు గమనించాలి.  పవర్ గురించి మీరు మాట్లాడితే ప్రజలు ఏ రకంగా రియాక్ట్ అవుతారో పట్టించుకోకుండా ఇన్ని అవాస్తవాలను మాట్లాడటం నాకు చాలా బాధనిపిస్తోంది.  దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా నిజంగా అచ్చెన్నాయుడుగారు పుట్టినరోజైనా కనీసం నిజాలు చెబుతారనుకుంటే, పుట్టిన రోజు కూడా అబద్ధాలు చెప్పే పరిస్థితికి వస్తుంటే నేను ఏమి చెప్పాలి? రాజశేఖరరెడ్డి గారి హయాంలో కరెంటు రేట్లు పెరగలేదన్న సంగతి అందరికీ తెలుసు.  అదేరకంగా చంద్రబాబు నాయుడు గారి హయాంలో తొమ్మిదేళ్లలో తొమ్మిదిసార్లు కరెంటు రేట్లను పెంచారనే సంగతి అందరికీ తెలుసు. అదేరకంగా కిరణ్‌కుమార్ రెడ్డి గారి, అంటే రాజశేఖరరెడ్డి గారి చనిపోయిన తర్వాత వచ్చిన గవర్నమెంటు కిరణ్‌కుమార్‌రెడ్డి గారి సర్కారు. కిరణ్‌కుమార్‌రెడ్డి గారి సర్కారు అంటే వేరే సర్కారు

కాదు. అది తెలుగు కాంగ్రెస్ సర్కారు. ఆరోజు కరెంటు ఛార్జీల మీద అవిశ్వాస తీర్మానాన్ని మేము ప్రవేశపెడితే విప్ జారీ చేసి కిరణ్‌కుమార్‌రెడ్డి గారి ప్రభుత్వాన్ని కాపాడిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారనేది ఇదే అసెంబ్లీలో చూశాం. అంటే ఆరోజు ఇదే కరెంటు ఛార్జీల మీద మేము విప్ జారీ చేసి, ఇటువంటి దారుణమైన కరెంటు ఛార్జీల మీద కరెంటు ఛార్జీలను పెంచడం అన్యాయమని చెబుతూ, అప్పటి ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానాన్ని మేము ప్రవేశపెడితే, ఆ అవిశ్వాస తీర్మానానికి సాక్షాత్తూ చంద్రబాబు నాయుడు గారు, విప్ జారీ చేసి కిరణ్‌కుమార్‌రెడ్డి గారి సర్కారును కాపాడిన పరిస్థితిని మనందరం చూశాం. నేను ఇక్కడ ఒకటి చెప్పాలి. ఇదే చంద్రబాబు నాయుడి గారి హయాంలో బషీర్‌బాగ్‌లో పిట్టల్ని కాల్చినట్లు కాల్చారు. అప్పుడు ముగ్గురు చనిపోయారు. ఆ కాల్పుల గురించి ఇవాళ్టికి కూడా మనం చెప్పుకుంటాం. చంద్రబాబు నాయుడి గారి హయాంలో కరెంటు ఛార్జీలు ఏ లెవల్లో బాదుడు బాదారంటే, ఆ బాదుడు ఇప్పటికి కూడా మర్చిపోలేని పరిస్థితి. ఇవాళ కూడా నేను ఎందుకు బాధపడుతూ చెబుతున్నానంటే, Indian Energy Exchange ఏకంగా ఏపీఇఆర్‌సీకి, ఈ మాదిరిగా లెటర్లు రాసి ఈ మాదిరిగా ఎక్కువ రేట్లకు ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ఆక్షేపణలు తెలుపుతుంటే చంద్రబాబు నాయుడు గారు తన లంచాల కోసమని ప్రైవేటు వ్యక్తులతో ఇవాళ పవర్ పర్చేజ్ చేసుకొని ఆ బాదుడు ప్రజల మీద వేస్తున్నాడు.

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః మేము బాధపడే విషయం ఒక్కటే, ఇవన్నీ కూడా రేపొద్దున కరెంటు ఛార్జీలను పెంచే నేపథ్యంలో, ప్రజల మీద ఈ భారం పడుతుందనేదే మా బాధ. ఆ బాధను అర్థం చేసుకోవాల్సిందిగా సవినయంగా కోరుతున్నాము.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం)ః అధ్యక్షా జగన్మోహన్‌రెడ్డిగారు విస్తృతమైన పవర్ ప్లాంట్లను పెట్టుకొని ఎనర్జీ మీద ఇన్ని రకాల అబద్ధాలను చెబితే అది చాలా దురదృష్టకరం. ఎవరైనా చెబుతారు ఈరోజు చంద్రబాబు నాయుడు గారి రెండు సంవత్సరాల పరిపాలనలో అద్భుతంగా విద్యుత్ రంగం అభివృద్ధి చెందిందని. ఎక్కడా కరెంటు కోతలు లేవు. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి రావడం వల్లనే 22 మిలియన్ యూనిట్ల కొరత నుండి సర్‌ప్లస్‌తో దేశమంతా ఆంధ్రప్రదేశ్‌వైపు చూస్తుంటే, జగన్మోహన్‌రెడ్డిగారు దాంట్లో కూడా తప్పులు పట్టడమనేది మాకు అర్థం కావడం లేదు. ఆ పవర్‌ప్లాంట్ల వాళ్లు జగన్మోహన్‌రెడ్డి గారు అడిగిన డబ్బులివ్వలేదేమో తెలియదు గానీ, ఆయన ఇట్లా తీసుకొచ్చి శాసనసభలో అసత్యాలను వల్లె వేయడం కరెక్టు కాదు. దయచేసి ఎనర్జీ విషయంలో విద్యుత్

రంగాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలవబోతోంది ఇది సత్యం. జగన్మోహన్‌రెడ్డి గారు అసత్యాలను మానుకొని సత్యాలు మాట్లాడటం నేర్చుకుంటే మంచిదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు): అధ్యక్షా, తమరి ద్వారా నేను సభలో ఉన్న సభ్యులందరికీ అలాగే జగన్మోహన్‌రెడ్డి గారికి కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్కడైనా రాష్ట్రంలో ఏదైనా పని చేయని వ్యవస్థ ఉందంటే తప్పకుండా దానిని బాగు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ఈ హౌసులో మనం కూర్చొని మనం చేసే డిస్కషన్ వల్ల నిజంగా పని చేస్తున్న వాళ్లను కూడా పని చేయకుండా చేసే పరిస్థితికి తీసుకొస్తున్నాం. మొత్తం 29రాష్ట్రాలు ఉన్న ఈ దేశంలో అత్యున్నతంగా, ఏపీట్రాన్స్‌కోకి మూడు అవార్డులు, ఏపీ జెన్కోకి ఎనిమిది అవార్డులు వచ్చాయి. దేశంలో ఎక్కడా ఇన్ని అవార్డులు రాలేదు. అంత కష్టపడి పని చేస్తున్నారు. Best State Design of the Agency; Best Discom, Best Urban Local Body, Best Business Model Energy. ఇన్ని అవార్డులు వచ్చాయి. ఒక్కటి నేను చెబుతున్నాను.

మ 1.30 (25)

నేను నిజంగా చెబుతున్నాను. నేను ఎక్కడ కూడా చూడలేదు. నేను హుదూద్ తుపాన్ సమయంలో ప్రత్యక్షంగా విశాఖపట్టణంలో ఉండి చూశాను. గౌరవ ముఖ్యమంత్రి గారు హుదూద్ తుపాన్ సమయంలో విశాఖపట్టణంలో ఉండి పగలు, రాత్రి అనకుండా పనిచేస్తూ, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలిస్తూ, హుదూద్ కారణంగా పడిపోయిన కరెంటు పోల్స్ సుమారు 50, 60 వేల కరెంటు పోల్స్‌ను కేవలం వారం రోజుల్లో పునరుద్ధరించి కరెంటు సరఫరా అయ్యేట్టుగా చూడటం జరిగింది. నేను ఈ సందర్భంగా చెప్పేదేమిటంటే, పనిచేసే వాళ్లను చేయనిద్దాం. మనం ఎప్పుడు కూడా మంచి పనిని చెడగొట్టడానికే ప్రయత్నిస్తాం. సక్రమంగా పనిచేస్తున్న ఎనర్జీ డిపార్ట్‌మెంట్ పైన ఈ అపనిందలేమిటి? నిజంగానే ఎంతో కష్టపడి ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌ను ఒక గాడిలో పెట్టారు. 2014 వ సంవత్సరానికి ముందు గ్రామాల్లో కరెంటు ఎప్పుడు సరఫరా అవుతుందో, ఎప్పుడు నిలిచిపోతుందో ఎవరూ చెప్పలేనటువంటి పరిస్థితి ఉండేది. ఒక్క గ్రామాల్లోనే కాదు, అర్బన్‌లో కూడా అదే పరిస్థితి గత ప్రభుత్వాల హయాంలో ఉండేది. కానీ, ఇవాళ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పవర్ కట్ అనే విషయాన్ని ప్రజలు మరచిపోయారు. ఇంకో రెండేళ్లు జరిగాక, పూర్వం ఎప్పుడో కరెంటు కోత ఉండేదనే విధంగా ప్రజలు చెప్పుకునే పరిస్థితి వస్తుంది. సక్రమంగా ప్రజలకు సేవలనందించే డిపార్ట్‌మెంట్ పైన ఈ రకంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు నిందలు మోపడం కరెక్టు కాదు. ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది వేల సబ్

స్టేషన్స్‌లో real time monitoring జరుగుతోంది. దయచేసి ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడిని కోరుతున్నాను. మిమ్మల్ని కించపర్చాలని కూడా నేను చెప్పడం లేదు. నిజంగానే వాస్తవాలు చెబుతున్నాను. కానీ, మీ మనస్సులో ఏముందో, అదే ప్రతిసారి అందరితో ఆపాదిస్తున్నారు. మీ మనస్సులో ఏముందో, ఏదైతే చేసుకుందామని మీరు ఆలోచించారో, ఆ పనిచేసుకోలేకో, ఎంత బాగా పనులు జరుగుతున్నప్పటికి కూడా మీలో నాటుకున్న భావననే వ్యక్తపరుస్తున్నారు. దయచేసి అది మీకు న్యాయం కాదు. తప్పకుండా పనిచేసే డిపార్ట్‌మెంట్లను మనం ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఆ కోణంలో చెప్పాలంటే, ఇవాళ the Electricity Department is one of the best Department in the Country. దాన్ని తీసుకువచ్చి, ఏదో జరిగిపోతుందని మీరు చెప్పడమనేది కరెక్టు కాదు. దయచేసి, పనిచేసే డిపార్ట్‌మెంట్ పైన అపవాదు వేయకండి.

మిస్టర్ స్పీకర్: ఓ.కె. ప్లీజ్ కూర్చోండి మినిస్టర్ గారు. ఈరోజు సభలో ప్రవేశపెట్టిన డిమాండ్స్ కాకుండా, గతంలో ప్రవేశపెట్టిన డిమాండ్స్ అన్నింటిపైన కూడా చర్చ జరిగింది. ఇవాళ ఎనర్జీకి సంబంధించి ఇంచార్జ్ మినిస్టర్ గారు హౌస్‌లో ఆన్సర్ చేశారు. మిగతా మినిస్టర్స్ ఎవరైనా ఆన్సర్ చెప్పాలనుకుంటే, సోమవారం రోజున జరిగే చర్చ సందర్భంగా చెప్పవచ్చు. Now, we will close it. I would like to inform the Members that Lunch has been arranged.

**Now, I request the Chief Minister to give a statement on behalf of the Government about "E Pragathi" and "A.P. Fiber Grid Project Phase-I".**

శ్రీ అత్తర్ చాంద్‌బాష (కదిరి): అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి మీరు....... Please be seated.

శ్రీ అత్తర్ చాంద్‌బాష (కదిరి): అధ్యక్షా, 12% ముస్లిం జనాభా ఉన్నారు, మైనారిటీ సంక్షేమ గురించి మాట్లాడేందుకు నాకు ఐదు నిమిషాల సమయం ఇవ్వండి. చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్ సార్.

MR.SPEAKER: Please be seated. Every subject is important. అన్నీ ఇంపార్టెంటే, దయచేసి మీరు కూర్చోండి. Now, the Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈరోజు రెండు ప్రధానమైన స్టేట్‌మెంట్లను సభలో ప్రభుత్వం ఇవ్వాల్సిన అవసరం ఉంది. రెండు స్టేట్‌మెంట్లు కూడా ప్రధానమైనవే. రెండింటిని కలిపి మనం ఆలోచించాల్సిన అవసరముంది. అందులో మొదటిది "A.P. Fiber Grid Project", రెండవది "ఈ

ప్రగతి" ప్రోగ్రామ్. ఈ రెండింటికి సంబంధించిన స్టేట్‌మెంట్స్ పైన మనం ఒకసారి ఆలోచిస్తే, రాష్ట్ర విభజనానంతరం చాలా ఇబ్బందులున్నాయి. ఆ ఇబ్బందులను ఎదుర్కొనేందుకు గాను ఒక focused approach తీసుకోవాలనే ఉద్దేశంతో అవసరాన్ని బట్టి మనం ముందుకుపోయాం. అందులో 7 Missions, 5 Grids, 5 Campaign modes తీసుకున్నాం. అందులో భాగంగా పవర్‌ను ఒక గ్రిడ్ క్రింద తీసుకున్నాం. వాటర్‌ను ఒక గ్రిడ్ క్రింద తీసుకున్నాం. రోడ్‌ను ఒక గ్రిడ్ క్రింద తీసుకున్నాం. గ్యాస్‌ను ఒక గ్రిడ్ క్రింద తీసుకున్నాం. అదే మాదిరిగా ఫైబర్ ఏదైతే ఉందో దీన్ని కూడా ఒక గ్రిడ్ క్రింద తీసుకుని మనం ముందుకు పోవడం జరిగింది.

అధ్యక్షా, పవర్ గ్రిడ్‌ను గురించి మనం ఒకసారి ఆలోచించినప్పుడు ఈ focused approach తీసుకున్నప్పుడు ప్రపంచం మొత్తం పవర్ మీద, ఈ ఫైబర్ మీద చాలా మార్పులు, చేర్పులు వచ్చాయి. ప్రగతి సాధించాలంటే, Information Technologyని మనం ఉపయోగించుకోగల్గితే తద్వారా ఒక advantage వస్తుంది. అదే విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది. అందుకనే, ఈరోజున ఈ ఫైబర్ గ్రిడ్ వల్ల Data, Voice అదే విధంగా వీడియో వంటివి అందుబాటులో ఉంటాయి. డేటాలో ఇంటర్నెట్ మొదలుకుని అన్నీ వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి ప్రాజెక్టును Government of India ఒకదాన్ని క్రియేట్ చేసి "భారత్ నెట్" క్రింద మొత్తం ప్రమోట్ చేశారు. కానీ, ఇంతవరకు ఎక్కడా పూర్తిగా టేకాఫ్ అయ్యే పరిస్థితి లేదు. కానీ, మనం ఒక విజన్ తీసుకుని విస్తృత స్థాయిలో నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలతో డిమాండ్‌కు తగిన విధంగా రాష్ట్రమంతటా Broad Band connectivity కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుని 2018వ సంవత్సరానికంతా గృహ వినియోగదారులందరికి 15 నుంచి 20 MBPS ఇవ్వాలని, వ్యాపార వాణిజ్య సంస్థలకు 100 MBPS నుంచి 1 GBPS వరకు ఇవ్వాలనే ఉద్దేశంతో వేగంగా ఇంటర్నెట్ సేవలనందించడమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకోవడం జరిగింది. భారత ప్రభుత్వం, ప్రైవేట్ సెక్టార్ భాగస్వామ్యంతో Digital A.P. Vision సాకారం చేసుకోవాలనే ఉద్దేశంతో మనం ముందుకుపోతున్నాం. ఈరోజున Government of India మన రాష్ట్రంలో కూడా "భారత్ నెట్" క్రింద 61,000 కిలోమీటర్ల దూరంలో నెట్ కేబుల్ వేయాలని ప్లాన్ చేయడం జరిగింది. కానీ, ఆచరణలో మాత్రం అది కార్యరూపం దాల్చలేకపోయింది. ఇది ఈ ప్రభుత్వమే కాదు, గడచిన కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ యు.పి.ఎ. ప్రభుత్వంలో దీన్ని ప్రారంభించారు గానీ ఏ మాత్రం అది టేకాఫ్ కాలేదు. కానీ, ఆ సమయంలో నేను అక్కడకు వెళ్లి మాట్లాడినప్పుడు వాళ్లు నాకు చెప్పిందేమిటంటే, ఒక గ్రామానికి 100 MBPS, 100 MBPS అంటే చాలా తక్కువ ఉంటుంది. అక్కడ నుంచి గ్రామంలో ఉండే కేబుల్ నెట్ వర్క్ ద్వారా వాళ్లు

ఇంటింటికి నెట్‌వర్క్‌ను తీసుకుపోయే అవకాశం ఉంటుంది. అది చాలే పరిస్థితి లేదంటే, నేను ఆరోజున భారతప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, 100 MBPS తో ఎటువంటి ప్రయోజనం చేకూరదు, ఇంటికి 15-20 MBPS ఇస్తే తప్ప ఇది ఏ మాత్రం ఉపయోగపడదని చెప్పడం జరిగింది. ఆ విధంగా నేను చెప్పడం వల్ల అందు నిమిత్తం ఒక ఎస్టిమేషన్ తయారుచేయమని కోరారు. మనం అందు నిమిత్తం ఎస్టిమేట్ తయారు చేస్తే రూ.4,700.00 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు అవుతుందని తేలింది. అందుకు గాను మూడు, నాలుగు సంవత్సరాలు మినిమమ్ సమయం పడుతుంది. అవి రెండు కూడా కార్యరూపం దాల్చే నిమిత్తం Government of India consideration లో ఉంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పరిధిలో ఉంటాయి కాబట్టి కొంత వరకు ఆయా రాష్ట్రాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది. ఇవ్వాలనుకుంటే, Revised Estimates అన్ని కూడా అందుబాటులో ఉన్నాయి. ఒక అవసరం ఏ విధంగా క్రియేట్ చేస్తామో అని చెప్పేందుకు గాను ఒక ఉదాహరణగా చెబుతున్నాను. దాని తరువాత మేమందరం కూడా కూర్చొని brainstorming చేసిన తరువాత Optical Fiber Cable ను తీసుకుపోతే బాగుంటుందనే ఉద్దేశంతో ఆలోచించాం. మనకు ఎలక్ట్రికల్ పోల్స్ ఉన్నాయి. ఆ పోల్స్ ద్వారా నేరుగా ఒక ఫైబర్ తీసుకువస్తే, మనం కరెంటును ఏ విధంగా వినియోగదారులకు సరఫరా చేస్తున్నామో, అదేవిధంగా ఈ ఫైబర్‌ను కూడా ఇంటింటికి తీసుకుపోయే పరిస్థితి వస్తుంది. అందుకు గాను శ్రీకారం చుట్టాలని మేం ఆలోచించాం. మేం ఆనాడు మొదట్లో ఎస్టిమేషన్ చేస్తే, మా వాళ్లు కొంతమంది అది సాధ్యం కాదని అన్నారు గానీ, ఇది సాధ్యం, మీరు ఒకసారి ఆలోచించమని చాలా స్పష్టంగా నేను చెప్పిన తరువాత అందు నిమిత్తం ఈరోజున ప్రభుత్వం తరఫున టెండర్ పిలిస్తే రూ. 333.00 కోట్లతో 22,500 కిలోమీటర్లు ఫైబర్ తీసుకుపోయే అవకాశం వచ్చింది. అదైతే తొమ్మిది సంవత్సరాలైతే, ఇది మూడు సంవత్సరాల్లోనే పూర్తిచేసే పరిస్థితికి వచ్చింది. అంటే, ఈ పనిని మూడు సంవత్సరాల్లో పూర్తి చేయడం కోసం ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం.

అధ్యక్షా, ఇప్పటికే మీరు చూసినట్లైతే మొత్తం 9,300 కిలోమీటర్లు ఫైబర్ వేసే పని పూర్తయింది. అదే విధంగా ఎవరైతే ఇప్పుడుండే Multi System Operators ఉన్నారో, కేబుల్ నెట్‌వర్క్ చూస్తూ Local Cable Operators ఉన్నారు. వాళ్లను కూడా అనుసంధానం చేస్తున్నాం. మనమేసే ఈ ఫైబర్ వల్ల ఎవరైతే Internet Service providers గానీ, టెలికాం కంపెనీలన్నీ కూడా ఇందులో అనుసంధానం చేసుకుంటున్నాం. ఆ విధంగా అనుసంధానం చేసుకోవడం వల్ల ఇంటర్నెట్, వీడియో, ఛానళ్లు, ఫోన్ వంటివి ఉపయోగంలోకి వచ్చే పరిస్థితికి వస్తుంది. Last Cable Operators క్రింద, LCOs and MSOs ను మనం ఉపయోగించుకుని ముందుకు పోయే పరిస్థితి వస్తుంది. అంటే దీని వల్ల పేద

ప్రజలకు ఒక రకమైన క్వాలిటీ లైఫ్ ఇంప్రూవ్ అవుతుంది. మొన్న విశాఖపట్టణంలో దీనికి గాను జాన్ ఛాంబర్స్, నేను కలిసి Inauguration చేశాం. ప్రారంభం చేశాం. తద్వారా మూడు జిలాల్లో ఈ వర్క్ ఇప్పటికే పూర్తయ్యింది. విశాఖపట్టణం, విజయనగరం మరియు శ్రీకాకుళం వంటి మూడు జిల్లాల్లో పని పూర్తి అయింది. పైలెట్ ప్రాజెక్టు క్రింద దీన్ని మేం inaugurate చేసినప్పుడు చూస్తే, ఒక ఇంటిలో ఉండే పేషంట్, లేకపోతే ఇంట్లో బంధువు ఉంటే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం నిమిత్తం డాక్టర్ దగ్గర ఒక పేషంట్ ఉంటే, అక్కడికక్కడే ఏదైనా ఎన్.టి.ఆర్. వైద్య పరీక్షల క్రింద ఏయే పరీక్షలు వైద్యపరంగా పేషంట్‌కు అవసరమో, వాటిని అక్కడికక్కడే నిర్వహించి, సూపర్ స్పెషాలిటీ డాక్టర్ ఎక్కడున్నా అతనితో మాట్లాడుతూ, అవసరమైన గైడెన్స్ తీసుకుని తద్వారా పేషంట్‌ను ట్రీట్ చేసే పరిస్థితి వచ్చింది.

రెండవది క్లాస్ రూమ్‌లో ఉండే పిల్లలు, క్లాస్ రూమ్‌లో ఉండే టీచరే కాకుండా ఏ టీచర్‌తో కావాలంటే, ఆ టీచర్‌తో మాట్లాడుకునే అవకాశం గానీ, బయటి టీచర్ వీళ్లకు టీచింగ్ చేయడం గానీ, ఇంకో వైపున విద్యార్థులకు వచ్చే డౌట్స్ మాత్రమే గాకుండా పేపర్ డాక్యుమెంట్స్ ఏవైనా ఉంటే వాటిని ఎక్స్‌చేంజ్ చేసుకోవడం వంటి వాటిని చేసుకునే పరిస్థితి వచ్చింది.

**1.40PM, (26)**

ఎవరికన్నా సమస్య ఉంటే సంబంధిత అధికారులు, మండలం కాని, జిల్లా అధికారుల వరకు ఆన్‌లైన్‌లో ఉండి సమస్యలు పరిష్కారం చేసుకునే పరిస్థితి వచ్చింది. ఇదంతా చూసి ప్రజలందరూ చాలా సంతోషంగా ఫీలయ్యారు. దీనివల్ల రాబోయే రోజుల్లో Quality of life పెద్దఎత్తున మారిపోయే పరిస్థితి వస్తుంది. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, వంటి Citizen-centric Services ఏవైతే ఉన్నాయో ఆ సర్వీసులు అన్నింటికి ఉపయోగకరంగా ఉంటుంది. దీనివల్ల చాలా వరకు ఉపయోగకరంగా ఉంటుంది. దీనిపేరు Andhra Pradesh State Fiber Net Limited (APSFL) గా పేరుపెట్టాం. Company Act కింద అక్టోబర్ 2015లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇది కూడా Energy, Infrastructure & Investment (E,I&I) Department కిందకు తీసుకువచ్చాం. దీని ఆపరేషన్‌లో Phase-1, Phase-2, రెండు తీసుకున్నాం. Phase-1, Electric poles పై నుండి ఫైబర్ తీసుకుంటున్నాం లాస్ట్‌మైల్ వరకు వెళుతున్నాం. అందులో ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టాం. ఆ ప్రకారం అన్ని జిల్లాల్లో జూలై నెల లోపల పనులు పూర్తయ్యే అవకాశం వస్తుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలలో ఈ పనులు ఏప్రిల్ 2016, వచ్చేనెల నాటికి పూర్తి చేస్తున్నాం.

మరోప్రక్క కర్నూలు, అనంతపూర్, కడప, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలలో పనులు ప్రారంభం అయ్యాయి, జరుగుతున్నాయి. త్వరలో పూర్తవుతాయి. పశ్చిమగోదావరి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో ఏప్రిల్ నెల నుండి పనులు ప్రారంభిస్తున్నాం. ఇవన్నీ జూలై నెలాఖరుకు పూర్తవుతాయి. ఆగస్ట్ నెల 15న మనం స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకునే నాటికి ప్రతి ఒక్క ఇంటికి 15 Mbps తో రూ.149/-లకే కనెక్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. ఇంత చౌకగా ప్రపంచంలో ఎక్కడా రావడం లేదు. వంద ఛానల్స్ ఇస్తాం. రెండవది, ఇంటర్‌నెట్ అన్ లిమిటెడ్ ఇస్తాం. వీడియో కాన్ఫరెన్స్ ఉంటుంది, అవసరం అయితే ఒక ఇంటి నుండి మరొక ఇంటికి వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడుకోవచ్చు. ఒక ఇంటి నుండి వారి బంధులవులందరి ఇంటికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుకోవచ్చు. ఆన్ డిమాండ్ సినిమాలు చూడవచ్చు. వ్యవసాయం కావాలంటే ఏ content కావాలంటే ఆ content చూసుకునే పరిస్థితి వస్తుంది.

పిల్లలు చదువుకోవాలంటే, అందుకు కూడా మూడు కార్పోరేషన్లు తీసుకువచ్చాం. వైద్య, విద్య, వంటి కార్పోరేషన్స్ తీసుకువచ్చి కంటెంట్స్ అన్నీ పెడుతున్నాం. ఏ సిలబస్ కావాలన్నా ఆ సిలబస్ తీసుకోవచ్చు. ఒకవేళ మొదటి తరగతి చదువుకునే వాళ్లు ఇంటి దగ్గరే రెండవ తరగతి సిలబస్ కావాలంటే చదువుకునే అవకాశం ఉంటుంది. ఇది ఒక వినూత్నమైన కార్యక్రమం. ఇప్పటికే 9778కిలో మీటర్లు పూర్తయింది. మిగిలిన పనులు పూర్తి చేస్తున్నాం, వీలైనంత త్వరలో దీనిని అప్పగించగలం. ఇంకా టెక్నికల్ వివరాలు ఉన్నాయి కాని ఫేజ్ -1లో పూర్తయిన తరువాత ఇంకా reliability రావడం కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ఫాలో అప్ చేసి అండర్ గ్రౌండ్ పనులు కూడా పూర్తిచేస్తాం. వర్షాలు వచ్చి రోడ్లు పాడై, చెట్లు పడిపోయి మంచినీళ్లు కూడా దొరకని పరిస్థితులు వచ్చాయి. వర్షాలు పడినప్పుడు ఇబ్బందులు లేకుండా అండర్ గ్రౌండ్ ద్వారా  కేబుల్ ఇచ్చినట్లైతే చాలా వరకు safe & reliable గా ఉంటుంది కాబట్టి అండర్ గ్రౌండ్ పనులు కూడా పూర్తిచేసుకుంటూ ముందుకు వెళుతున్నాం.

ఎంఎస్‌ఓలతో ఎల్‌సీఓలతో మీటింగులు కూడా పెట్టాం. వారందరినీ ఎడ్యుకేట్ చేయడం జరిగింది. దీనివల్ల ఇంకా వారికి లాభం వస్తుంది తప్ప, నష్టం ఉండే పరిస్థితి ఉండదు.  ఇవన్నీ కేబుల్ టీవి కానీ హైస్పీడ్ బ్రాండ్ బ్రాండ్ కాని, టెలిఫోన్ కనెక్టివిటీ కోసం ట్రిపుల్‌ప్లే అనే ఒక సెట్‌టాప్ బాక్స్ కూడా తయారు చేస్తున్నాం. నిన్నమొన్న ఆలోచిస్తే, ఇంట్లో మనందరం కరెంట్ వాడుతున్నాం మున్సిపాలిటీస్‌లో డ్రింకింగ్ వాటర్ వస్తుంది, అదేవిధంగా గ్యాస్ కూడా అందుతుంది. రోబోయే రోజుల్లో ఇ-మీటరు

ద్వారానే ఇ-బాక్స్ ద్వారానే, ఆన్‌లైన్ రీడింగ్ ఆఫ్ వాటర్ కాని, ఎనర్జీ కాని, గ్యాస్ కాని ఆటోమేటిక్‌గా అప్‌డేట్ చేసే పరిస్థితి వస్తుంది.

ఇది కనుక జరిగితే మన రాష్ట్రంలోనే ఇదిమొట్టమొదట ప్రారంభమైన ఘనత మనకొస్తుంది. ప్రపంచంలో ఎక్కడా చేయలేదు, దానికి ఆంధ్రప్రదేశ్ నాంది పలికే పరిస్థితి వస్తుందని కూడా తెలియజేస్తున్నాను. Pilferage అనే మాట ఉండదు. నేరుగా మీ ఊరిలో, మీ ఇంటిలో ఎంత కరెంట్ వాడుతున్నారో రియల్‌టైం మీటరు రీడింగ్ వస్తుంది. ఆ కరెంట్ అంతా కూడా ఆటోమెటిక్‌గా డిస్ట్రిబ్యూషన్, సబ్‌స్టేషన్ కాని, డీటిఆర్ కాని, 33కేవి. కాని మొత్తం అనలైజ్ చేసుకుని కమర్షియల్ లాస్ ఎంత ఉంది, technical loss ఎంత ఉంది ఏమిచెయ్యాలనే దానిపై కూడా ఎక్సర్‌సైజ్‌చేసే అవకాశం వస్తుంది. కొంతమంది విషయం తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. పవర్ డిపార్ట్‌మెంట్‌లో భారతదేశంలో ఏరాష్ట్రం సాధించని ప్రగతిని చాలా తక్కువ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించాం. వక్రీకరించి మాట్లాడితే దానికి కూడా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. ఒకరోజు చర్చ జరిపితే, పవర్ డిపార్టుమెంట్‌లో ఈ ప్రభుత్వం సాధించిన విజయాలపై చర్చిద్దాం. గడచిన పది సంవత్సరాలుగా గత ప్రభుత్వాలు చేసినటువంటి అరాచకాలు, అసమర్థత, అవినీతి, ఇష్టానుసారంగా ప్రాధాన్యతలు లేకుండా చాలా దారుణంగా చేశారు. అటువంటిది ఒక మంచి కార్యక్రమానికి నాంది పలుకుతున్నాం.

ఇందుకోసం లైసెన్స్ తీసుకోవాలి. మొన్ననే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టెలికమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ నుండి లైసెన్సు తీసుకున్నాం. ఇంటర్‌నెట్ సర్వీసెస్ ప్రొవైడర్ లైసెన్స్ తెచ్చుకున్నాం. National Long Distance and Unified Access కింద లైసెన్స్ కూడా తీసుకోవడం జరిగింది. అన్నీ ఉన్నాయి. ఇక దీనిని ముందుకు తీసుకుపోవడం తప్ప మరో మార్గం లేదు, అన్నీ ఉన్నాయి. ఒకపక్క కేబుల్‌తో టెలికమ్యూనికేషన్‌లో Infrastructure అంతా రావాలి . దానికి కేబుల్ ఒక ప్రక్క వస్తుంది. ఏరియల్ ఎలక్ట్రికల్ వస్తుంది. భవిష్యత్తులో అండర్ గ్రౌండ్ వస్తే కేబుల్ వస్తుంది. మరొక ప్రక్క seamless wireless connectivity రావాలంటే టవర్స్ కూడా అవసరం, ఆ టవర్స్ ద్వారానే మనకు సర్వీసు వచ్చే అవకాశం ఉంటుంది. దీనికి కూడా ఈరోజు టవర్స్ కార్పోరేషన్ ఒకటి పెడుతున్నాం. ఈ ప్రభుత్వం అనేకమైన వినూత్నమైన కార్యక్రమాలు ద్వారా సామాన్య ప్రజానీకానికి అతి తక్కువ డబ్బులతో మెరుగైన సేవలు అందించటం కోసం Information Technology లో ఒక Revolution తీసుకురావాలనుకుంటున్నాం.

టవర్స్ కార్పోరేషన్ పెట్టి అవసరమైతే మనమే చేయడం లేదంటే ప్రైవేట్ వాళ్లు వస్తానంటే joint venture కింద వెళ్లడం జరుగుతుంది. దానివల్ల తక్కువ డబ్బులతో Maximum benefit వచ్చే పరిస్థితి

వస్తుంది. Cloud Infrastructure కూడా ప్లాన్ చేస్తున్నాం. Government కాని Private కాని Central Government కాని మూడు కూడా work out చేస్తున్నాం. ఈమూడు వస్తే, World class Infrastructure వస్తుంది. ఏ ఊరికైనా infrastructure వస్తుంది. అన్నీ స్కూల్స్‌లో, యూనివర్సిటీలలో వై.ఫై. సేవలు అందుబాటులో ఉంచమని చెప్పాను. అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో వై.ఫై. పెడుతున్నాం. అన్ని స్కూల్స్‌లో వై.ఫై. అన్ని రెసిడెన్సియల్ స్కూల్స్‌లో వై.ఫై. సేవలు అందుబాటులో ఉంచుతాం.

ఈరోజు ఉదయం ఇంకొక ఆలోచన వచ్చింది, ప్రతి ఒక్క ఇంటికి మరో రూ.500/-లను కలిపితే, ఆ ప్రెమిసెస్ మొత్తం వై.ఫై ఉంటుంది. మీ ఇంట్లో పరిసరాల్లో వై.ఫై. ఉంటుంది. ప్రతి ఒక్క ఇంటికి సెట్‌టాప్ బాక్సెస్ యాడ్ చేసుకుంటే ఊరంతా వై.పై ఉంటుంది. పబ్లిక్ ప్లేసెస్‌తోపాటు ఊరంతా వై.ఫై. సేవలు ఉంటాయి. టవర్ కార్పోరేషన్‌తో వచ్చిన టవర్స్‌పై కూడా వై.ఫై పెట్టుకుంటే, అంటే ఇంటిలో కనెక్షన్‌తో 10-15యార్డ్స్ వరకు వస్తుంటే, టవర్స్‌పై పెట్టేది 300-400యార్డ్స్ వరకు వస్తుంది. నేను ఒకటే ఆలోచిస్తున్నాను. ప్రపంచంలో కొన్నిదేశాలు చాలా ఫాస్ట్‌గా ముందుకు పోయాయి. Digital Empowerment లోభారతదేశంలోనే కాదు అభివృద్ధి చెందిన దేశాల సరసన ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఇందులో అనుమానమే లేదు. దీనివల్ల చాలా ఫలితాలు వస్తాయి. అలాంటి కార్యక్రమాలతో మనం ముందుకు వెళుతున్నాం. అందుకనే ఫైనల్‌గా "Fiber To The Home (FTTH)" connectivity ఇవ్వడానికి మనం తీసుకున్నాం. అసలు వాహనాలే లేకపోతే రోడ్స్ వేసి లాభం లేదు. ఇది కూడా అదేవిధంగా ఉంటుంది. దీనికి ఫలితాలు రావాలంటే, దీనికి కంటెంట్ కోసం మూడు కార్పోరేషన్స్ క్రియేట్ చేశాం, టెండర్లు పిలిచాం, ఆ పనులన్నీ త్వరలోని పూర్తవుతాయి. అవన్నీ కాకుండా ఒక వినూత్నమైన రీతిలో ఇ-ప్రగతి తీసుకువచ్చాం. ఇటీవలనే రెవ్యూ చేస్తూ అడిగాను.

**1.50 pm (27)**

ఒక్క Social Welfare Department లో 900 హాస్టల్స్‌లో మేము computerize చేసి online లో వాళ్లయొక్క bio metrics ఉపయోగించి, వాళ్లకు ఫుడ్ అంతా ఇస్తే, మాకు సేవింగ్స్ 30 శాతం వచ్చింది. ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌లో చూస్తే 15, 20, 30 శాతం వస్తోంది. ఇలాంటి సేవింగ్స్ వల్ల చాలావరకు ఉపయోగపడుతుంది. అందుకనే e-Pragatiలో మీరు చూస్తే, Government మొత్తం అన్ని డిపార్ట్‌మెంట్లను e-Governance లోకి తీసుకొస్తున్నాం. ఇప్పుడే e-Cabinet introduce చేశాము. Mee Kosam, Mee Bhoomi, e-PoS and e-Pensions తీసుకొచ్చాం, తొందర్లోనే e-Nidhi, Comprehensive Financial Management System and Human Resource Management System తీసుకొస్తున్నాం. ఈ

Financial Package వస్తే ఎంత ఆదాయం వస్తుందో real time లో చూసుకొంటూ, అన్ని డిపార్ట్‌మెంట్లలో expenditure ను real time లో చూసుకొని, మొత్తం Treasury అంతా Online లో monitor చేసే పరిస్థితి వస్తుంది.

అదేమాదిరి CCTNS తీసుకొస్తున్నాము. CC cameras ఎక్కడికక్కడ హోటల్లో గాని, రోడ్ల మీద గాని పెడితే, రౌడీయిజం చేసేవాళ్లు, నేరాలు చేసేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. దానికి కూడా శ్రీకారం చుడుతున్నాం. ఇవన్నీ మీరు చూసినప్పుడు ప్రపంచం మొత్తం SMAC (Social, Mobile, Analytics and Cloud) అనే టెక్నాలజీతో ముందుకుపోతున్నారు. ఇప్పుడు IoT (Internet of Things) కూడా వచ్చేసాయి. ఈరోజు ఎక్కడ కూర్చున్నా ఒక ఫోన్ ఉంటే మనం operate చేసే పరిస్థితి వస్తోంది. ఈరోజు మీరు చూస్తే పెన్షన్స్ ఇస్తున్నాము. 44 లక్షల మందికి ఈ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్స్ ఇస్తోంది. 44 లక్షల మందికి పెన్షన్ ఇస్తుంటే, పంచాయతీ సెక్రటరీ ట్యాబ్ తీసుకొని నేరుగా వాళ్ల ఇంటికెళ్లి అతనికి పెన్షన్ ఇచ్చి, అతని వేలి ముద్రలు గాని, బయోమెట్రిక్స్ గాని, అంటే కనురెప్పలు తీసుకొంటున్నారు. దీనివల్ల ఒక్క పైసా అవినీతి జరగకుండా, నేరుగా door delivery కింద పెన్షన్ ఇచ్చిన ఘనత ఈ తెలుగు దేశం ప్రభుత్వానిది. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు) ఈరోజు ఎవరైనా చూసుకోవాలంటే, మీరు Dashboard కి వెళితే, మీ ఊళ్లో, మీ ఇంటి పక్క వాళ్లకి ఎప్పుడు పెన్షన్ ఇచ్చారో మీరు చూసుకునే వెసులుబాటు ఇచ్చాం. అవినీతి జరగకుండా చేశాము. దీనివల్ల ఎవరికీ ఎక్కడా ఇబ్బంది ఉండదు. ఎవరైనా transparency కావాలంటే నేరుగా మీ కంప్యూటర్లో చూసుకోవచ్చు. పబ్లిక్ డొమైన్‌లో పెట్టాము, మీరు కూడా చూసుకోవచ్చు.

రెండవది అధ్యక్షా, PDS లో e-PoS పెట్టాము. e-PoS ద్వారా ఎవరికి ఎప్పుడు బియ్యం ఇస్తున్నామో, నేరుగా వాళ్లు వెళ్లి వేలి ముద్రలు గాని, bio metrics గాని చూపిస్తే, automatic గా వాళ్లు బియ్యం తీసుకునే పరిస్థితి వస్తుంది. ఇది కూడా, total గా ఒకరి పేరు చెప్పి ఇంకొకరు తీసుకోవడానికి వీల్లేదు. రెండవది ఒక transparency వస్తుంది. నిజమైన అర్హులకు ఇవన్నీ అందే పరిస్థితి వస్తుంది.

అదేమాదిరిగా ఒకప్పుడు system ఏంటి? కొంతమంది ఇచ్చేవాళ్లు కాదు, చచ్చిపోయిన వాళ్లకి పెన్షన్లు ఇచ్చారు. అంటే అతను ఎక్కడ్నుంచి వచ్చాడంటే, స్మశానం నుంచి వచ్చి వీళ్లిచ్చే రూ.200 ల పెన్షన్‌కు ఆరోజు వచ్చే పరిస్థితికి వచ్చారు. అన్నీ అవకతవకలు, ఇష్టానుసారంగా చేశారు. వాటన్నిటికీ కూడా ఈరోజున ఫుల్‌స్టాప్ పెట్టగలిగామని ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను. కొంతమంది రేషన్ తీసుకోకపోయినా ఆరోజు రేషన్ ఇచ్చేటట్లు చేసే పరిస్థితికి వచ్చారు. ఇవన్నీ కూడా జరిగేవి. ఇంకొకపక్క

eligibility కూడా ఒక పద్ధతి ప్రకారం చేయగలుగుతున్నాం. Accuracy, 5 గ్రాములు తక్కువ ఇచ్చినా, Computer accept చేయదు. అలాంటి పకడ్బందీ సిస్టానికి నాంది పలికాము. దీనివల్ల మంచి ఫలితాలు వచ్చే పరిస్థితి వస్తుంది. భవిష్యత్‌లో ఇంకా ఈ టెక్నాలజీ చూస్తే Internet of Things in the future. ఈరోజు ఒక వ్యక్తి డబ్బులు మోయాల్సిన పని లేదు, ఒక స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు, మీ బ్యాంకింగ్ అంతా దానితోనే అవుతుంది, మీ purchases మొత్తం దాంతోనే చేసుకోవచ్చు, ఏ పని కావాలన్నా చేసుకోవచ్చు, మీ టిక్కెట్లు కూడా బుక్ చేసుకోవచ్చు. ఇన్ని విపరీతమైన మార్పులు వచ్చినప్పుడు ఈ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని మనం ముందుకుపోతున్నాము. ఇంతకు మునుపే నేను చెప్పినట్టు దీనికి added గా15 Mbps ఏదైతే ఉందో ఈ connectivity వస్తుంది. ఇందులోకూడా మీరు చూస్తే, ఈ ప్రాజెక్ట్ " e-Pragati " ఇది one of the best. ప్రపంచంలో కొన్ని దేశాలే చేసుకున్నాయి. అలాంటి ఒక global product ను తయారుచేయడం కోసం global standards తో, best practices తో ఈ ప్రాజెక్టుకు నాంది పలికాము. Wipro ను ఒక consultant గా పెట్టుకున్నాము. మన డిపార్ట్‌మెంట్ మరియు విప్రో రెండూ కలిపి దీనిని తయారుచేసే పరిస్థితి వచ్చింది. ఇందులో interoperability ఉంది. ఈరోజు ఎవరికైనా పెన్షన్ తీసుకునే రోజున ఆ ఊరులో లేకపోతే వారు బంధువుల దగ్గరకు వేరే ఊరికి పోతే రాష్ట్రంలో ఎక్కడైనా సరే, 1వ తేదీనే పెన్షన్ తీసుకునే వసతి ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు) ఇది ఒక చరిత్ర. విశాఖపట్నంలో ఉండే ఆయన కర్నూలుకో, కడపకో వెళితే, బంధువుల ఇంటిదగ్గర ఉంటే, కడపలో పెన్షన్ తీసుకోవచ్చు. మళ్లీ విశాఖపట్నం పోవలసిన పని లేదు. అదే మారుగా ఇంకోపక్క రేషన్ కూడా, ఆయన గాని ఆ ఊరు నుంచి ఇంకో ఊరుకు పోతే, కూలి పనికి పోయినా ఏ ఊరులో ఉంటే ఆ ఊరులో రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించాము. Interoperability తీసుకొచ్చాము. అంటే ఎక్కడైనా తీసుకునే వసతిని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాంటి Architecture ను రేపు రాబోయే రోజుల్లో తీసుకొస్తున్నాము. " e-Pragati " లో మేము ఒకటే ఆలోచించాము. Government Services అన్నీ frame work అంతా Mission-centric approach తీసుకొంటున్నాము. ఎవరైనా సరే చేసుకోవాలంటే Government Services అన్నీ Pillar to Pole పోయే పని లేదు. ఒకప్పుడు చూస్తే MRO Office కి పోవాలి, అక్కడ్నుంచి MDO Office కి పోవాలి, Engineer Office కి పోవాలి. ఒక్క రెవెన్యూ డిపార్ట్‌మెంటవాళ్లే 65 Certificates ఇస్తున్నారు. అవసరమైనదానికి సర్టిఫికేట్, అవసరం లేని దానికి సర్టిఫికేట్, వీళ్ల భూమి వీళ్ల పేరుతో ఉంటే, ఆ భూమి వీళ్ల పేరుతో ఉందో లేదో తెలుసుకోవాలంటే ఎవరిపైన ఆధారపడాలంటే, విలేజ్‌లో ఉండే రెవెన్యూ ఆఫీసర్ పైన ఆధారపడే పరిస్థితి వస్తోంది. ఎప్పుడో మనం సంస్కరణలు తీసుకొచ్చినా, దీనికి ప్రక్షాళన చేయలేకపోయాము. వేరే వాళ్లపైన ఆధారపడే పరిస్థితి వచ్చింది. ఈరోజు నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. " మీ ఇంటికి మీ భూమి " కార్యక్రమంలో ఒక

పద్ధతి ప్రకారం చేశాము. నూటికి 95 శాతం భూములన్నీ ప్రక్షాళన చేశాము. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు) దాంట్లో ఎవరి దయా దాక్షిణ్యాలు అవసరం లేదు. Only 5% litigations ఉన్నాయి. కోర్టులో, డిపార్ట్‌మెంట్‌లో ఇద్దరి మధ్యలో litigations ఉన్నాయి. అవి కూడా streamline చేస్తాము. అదేమాదిరిగా surveyorsని పెట్టాము. ఎక్కడికక్కడ survey చేస్తాము. సర్వే చేసిన తర్వాత, ఇవన్నీ ప్రక్షాళన చేయగలిగితే Online లో మీ భూమికి మీరు లోన్ తీసుకోవచ్చు, లేకపోతే మీకేదైనా transfer చేయాలంటే automatic గా చేసుకోవచ్చు. మీ సెల్‌ఫోన్ నుంచి చూసుకుంటే మీ భూమి మీ పేరుతో ఉందో లేదో మీరు చూసుకోవాలంటే automatic గా చూసుకొని, 1-B Certificate తీసుకుంటే that is enough. పట్టాదారు పాసుబుక్ కావాలంటే ఇస్తాము గాని, safety కోసం, satisfaction కోసం ఎక్కడికి పోయినా 1-B Certificate ఎవరిది వారు తీసుకుంటే, ఏ purpose కు కావాలంటే ఆ purpose కు ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది.

మీరు చూసినప్పుడు First-of-its-kind in India, one entity, ప్రభుత్వం మొత్తం, సర్వీసుల మొత్తం, ఒకటి రెండు సర్వీసులు కాదు, 750 సర్వీసులు దీనికింద provide చేసే పరిస్థితి వస్తుంది. ఈరోజు మీరు చూస్తే కొంతమంది e-Governance లో Global Leaders ఉన్నారు. Korea, Australia, Singapore, France, Netherlands, Japan, USA, UK and Finland. ఇప్పుడు ఈ రెండు ప్రాజెక్టులను గానీ మనం చేయగలిగితే ఆ Countries సరసన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంటుంది. అదీ ఈ ప్రభుత్వం యొక్క విజన్ అని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇటీవల e-Pragati Architecture చూసినప్పుడు, Microsoft CEO Mr Satya Nadendla గాని, అదేవిధంగా Cisco Executive Chairman Mr John Chambers చూసినప్పుడు చాలా బాగుంది, ఈ ప్రాజెక్టు వల్ల ఒక comprehensive వచ్చిందని వాళ్లందరూ కూడా అభినందించే పరిస్థితికి వచ్చారు. దీనివల్ల ప్రభుత్వంలో మీరు చూస్తే ఇది మొత్తం Performance Management చేసే అవకాశం ఉంటుంది. ఏ పనికి ఆ పని online లో ఉంటుంది. ఏ functioning అయినా సరే department లోని higher authority లో వాళ్లు చూసుకొనే అవకాశం వస్తుంది. ఎక్కడికక్కడ పనిచేస్తే మళ్లీ రిపోర్టులు అడిగే పని లేకుండా పై వాళ్లకి సమాచారం వచ్చే పరిస్థితి వస్తుంది. దీనివల్ల ఈజీగా ప్రాజెక్టు గాని, ప్రోగ్రామ్ గాని, స్కీమ్ గాని Management System లోకి వస్తాయి. ఈజీగా రెవెన్యూ సిస్టంకు వస్తుంది. ఎవరైనా పని చేయకపోతే, automatic గా review చేసే మెకానిజానికి వస్తుంది. ఒక వ్యక్తి performance, ఒక యూనిట్ performance,

అన్నీ కూడా మనం measure చేసే పరిస్థితి వస్తుంది. దానివల్ల విపరీతమైన productivity, సమర్థత పెరుగుతుంది, ప్రజలకు కూడా మెరుగైన సేవలు వస్తాయి.

రాబోయే రోజుల్లో Big Data Analytics, GIS & Satellite imaging technologies ఇవన్నీ వచ్చేస్తున్నాయి. ఈరోజు మనం ఒక ఇల్లును శాంక్షన్ చేస్తున్నాము, ఇల్లు కట్టడం లేదు, డబ్బులు తిన్నారు. ఎన్ని లక్షలు? ఒక లక్ష, రెండు లక్షలు కాదు, ఇదే అసెంబ్లీలో చర్చించాము.

**2.00PM (28)**

కొన్ని లక్షల ఇండ్లు ఆ మాదిరిగా ఇచ్చారు. ఈరోజు నేను ధైర్యంగా చెప్పగలుగుతున్నాను, ఒక్కసారి ఇల్లు శాంక్షన్ చేసిన తరువాత ప్రోగ్రెస్ ఏ స్టేజ్‌లో ఉందో, జియోట్యాగింగ్ చేస్తాం. అక్కడ ఫోటో తీస్తే తప్పు రాదు. ఆ రోజు అక్కడ ఏ స్థాయిలో ఉందో, అదే ఫోటో తీస్తాం, తప్పు వేరేది తీయడానికి లేదు. దీనివల్ల ఇక్కడ కూర్చొని monitor చేసే పరిస్థితి వస్తుంది. Geo Tagging వస్తుంది. పని ఎంతయిందో వస్తుంది. Quality measure చేయొచ్చు. Quantity measure చేయొచ్చు. దీనివల్ల అనేక లాభాలు వచ్చే పరిస్థితి వస్తుంది.

మొన్ననే Government of India AADHAARను mandatory గా తీసుకువచ్చారు. ఎందుకంటే, ఆధార్ అనేది ఒక పద్ధతి ప్రకారముండాలి. Finger print ఉండాలి. అదేమాదిరిగా కనురెప్ప కూడా పెట్టుకుంటే, Government Schemes అన్నీ కూడా పగడ్బందీగా జరుగుతాయని Government of India ముందుకు వచ్చారు. అది కూడా పార్లమెంటులో పాస్ అయ్యింది. ఈరోజో రేపో దీనికి కూడా చట్టబద్ధత వస్తుంది. మనం ఇప్పటికే 99 శాతం డిపార్ట్‌మెంట్లలో ఆధార్ అకౌంట్ AADHAAR Account synchronize చేశాం. అన్నిటికి గూడా చేయబోతున్నాం. రేపు రాబోయే జూన్ నుంచి scholarships కూడా online లో ఇస్తాం. Finger print, IRIS ఉండాలి. ఒకప్పుడు ఈ సంవత్సరం చదువుకుంటే, మూడేళ్ళ తరువాత scholarships ఇచ్చే వాళ్ళు. నేనీరోజు హామీ ఇస్తున్నాను, next year నుండి నెల వారీగా ఎవరైతే చదువుకుంటున్నారో, వారి అకౌంటుకు నేరుగా scholarship పోయే ఏర్పాటు చేస్తాం. దీనివల్ల చాలా వరకు simplification అవుతుంది. వాళ్ళకు కూడా satisfaction ఉంటుంది. అవసరమైన వాళ్ళకి ఈ వెసులుబాటు వచ్చే అవకాశముంది. ఈ అన్నిటికీ కూడా AADHAAR అనేది mandatory గా చేసుకొని, ఎక్కడికక్కడ మనం ఒక pool proof ఇచ్చాం. ఎవరైనా అవినీతి చేయాలనుకున్నా చేయలేకుండా చేస్తాం. ఇంకొక్కపక్క కూడా ఇది కూడా గుర్తుపెట్టుకోవాలి. Eligibility criteria కు కూడా AADHAAR account తీసుకొస్తాం.

ఒకప్పుడు పెన్షన్‌లు ఒక ఇంట్లో పది మందికి ఇచ్చుకున్నారు. ఇష్టానుసారంగా ఇచ్చుకున్నారు. ఈరోజు ఏ ఇంట్లో ఎన్ని పెన్షన్లున్నాయో చెక్ చేసుకునే పరిస్థితి వస్తుంది. భూమి ఉండేవాళ్ళకు పెన్షన్లు ఇచ్చారు. భూస్వాములకు పెన్షన్లు ఇచ్చారు. ఉద్యోగస్తులకు పెన్షన్లు ఇచ్చారు. కార్లు ఉండేవారికి పెన్షన్లు ఇచ్చారు. ఇప్పుడు అవన్నీ  కూడా ప్రక్షాళన చేసే పరిస్థితి వస్తుంది. genuine peopleకి ఎవరైతే అర్హులున్నారో, అర్హుల్లో కూడా ఎవరైతే పేదలున్నారో, అర్హతను బట్టి, మనం ఇవన్నీ ఇచ్చే అవకాశమొస్తుంది. దీనివల్ల చాలా వరకు ప్రజలకు న్యాయం జరిగే పరిస్థితి వస్తుంది. అందుకనే, మేము చాలా స్పష్టంగా, ఈ–ప్రగతిలో seven missions పెట్టుకున్నాం. ఆ seven missions లో కూడా కొన్ని sustainable goals పెట్టుకున్నాం. ఈరోజు ఉదాహరణకు చూస్తే, Gross Enrolment Ratio  కింద  పిల్లలు స్కూలుకు వస్తున్నారా,  లేదా,  ఆరోజు attendance తీసుకొని online లో పెడితే, పేరెంట్స్ చూసుకునే పరిస్థితి వస్తుంది. మా అబ్బాయి స్కూలుకు పోయాడా,  లేదా,   అన్నది   నేరుగా చూసుకునే పరిస్థితి వస్తే, ఏ తల్లి గానీ, ఏ తండ్రి గానీ వాళ్ళ పిల్లలు స్కూలుకు పోకుండా బయట తిరిగితే ఉపేక్షించే పరిస్థితి ఉండదు. అలాంటి Enrolment చేసే పరిస్థితి వస్తుంది.

Agriculture income పెరగడానికి నేరుగా ఇంటి దగ్గర కూర్చుంటే, ఏదైనా గానీ disease వచ్చినా, ఏదైనా technical assistance కావాలన్నా, online లో తీసుకునే పరిస్థితి వస్తుంది. లోన్స్ అన్నీ ఈ రికార్డు ప్రకారం నేరుగా బ్యాంకులో పోయి తీసుకునే పరిస్థితి వస్తుంది. ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేకుండా తీసుకునే పరిస్థితి వస్తుంది. ఇంకొకపక్క, IMR తగ్గించాలన్నా, MMR తగ్గించాలన్నా, ఇవన్నీ కూడా మనం ఎప్పటికప్పుడు monitor చేయగలిగితే, ఒక accountability  తీసుకురాగలిగితే  లాస్ట్‌లో ఉండే A.N.M. లు గానీ, మిగిలిన స్టాఫ్ గానీ వాళ్లందరూ కూడా IMR, what is the ratio?  MMR ఎట్లుంది  అన్న విషయాలు  ఒక పద్ధతి ప్రకారం monitor చేసే పరిస్థితి వస్తుంది.  వీటన్నిటికీ  fiber మనకు చాలా ఉపయోగపడుతుంది. రాను రాను Data analytics కూడా వస్తున్నాయి. Mission reading కూడా వస్తోంది. ఈరోజు ఈ information మొత్తం పెడితే, స్కూల్లో ఉండే పిల్లలు  ఎప్పుడు, ఎవరు స్కూలు నుంచి పోతారో,   దేనిగురించి పోతారో తెలుస్తుంది. మనకు predictive information వచ్చే పరిస్థితి వస్తోంది. ఇలాంటి Technologies ప్రపంచం మొత్తం వెళ్తున్నాయి.  అది చేయగలిగితే మనం ముందు జాగ్రత్తగా ఇవన్నీ తీసుకుంటాం.

ఇక్కడ Government to Government, అదేమాదిరిగా Governmnet to Citizen , అదేమాదిరిగా business centric...  ఇవన్నీ చూస్తే, 745 సర్వీసుల్ని సామాన్య ప్రజానీకానికి ఈ ప్రభుత్వం ఇవ్వాలనుకుంటుంది. ఇంకొకపక్క certificate less Governance ను తీసుకు రావాలనుకుంటున్నాం.

ఈరోజు మనం చూస్తున్న అన్నిటికీ సర్టిఫికేట్లు... Nativity Certificate, Computerకి AADHAAR account ఉంది, మరలా Nativity Certificate ఎందుకని అడుగుతున్నాను. B.P.L. Families కు ration cards ఇస్తున్నాం, మరలా income Certificate కు insist చేస్తున్నాం. caste certificate అడుగుతున్నాం. ఇలాంటివి చూస్తే, unnecessary certificates అన్నీ 65, 70 తీసుకువచ్చే పరిస్థితికి వచ్చారు. దీనివల్ల harassment, అవినీతి విచ్చలవిడిగా పెరుగుతోంది. ఇవన్నీ కూడా ప్రక్షాళన చేస్తాం. Certificate less Governance ను తీసుకువచ్చి, ఒక సిస్టమ్ ప్రకారం గవర్నమెంటును ప్రక్షాళన చేస్తానని నేను మీకు తెలియజేస్తున్నాను.

రేపు రాబోయే రోజుల్లో E-health, education, Agriculture, Marketing. Marketing trends మారాయి. పొలంలో పంట ఇంట్లో ఉంటే, మీరు ఏ మార్కెట్‌కు కావాలంటే ఆ మార్కెట్‌కు బిడ్ చేసుకోవచ్చు. వాళ్ళు కొనుకున్న తరువాత logistics work out చేసుకునే పరిస్థితి వస్తోంది. E-marketing, one of the best వ్యవస్థగా తయారైంది. నేను ఇంతకు మునుపే scholar-ship ల గురించి చెప్పాను. Attendance పెడుతున్నాం. ఇవన్నీ రాగలిగితే, చాలా వరకు జవాబుదారీ తనం తీసుకువచ్చే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు మనం అనుకున్న సిస్టమ్ వల్ల, startup, incubations, apps విపరీతంగా అభివృద్ధి అయ్యే అవకాశం వస్తుంది. ఇవన్నీ వస్తే ఇంకా ఎఫిషియన్సీ పెరుగుతుంది. ఒక్క గవర్నమెంటులోనే కాదు, ప్రైవేటు రంగంలో, వ్యవసాయంలో, వ్యాపారాల్లో, ఆరోగ్యం విషయంలో ఈ యాప్స్ వస్తున్నాయి. ఇవన్నీ ఉపయోగించుకుంటే, చాలా వరకు పెరిగే పరిస్థితి వస్తుంది. అందుకని 3 phases లో పెట్టుకున్నాం. Phase-I లో 10 డిపార్ట్‌మెంట్లు ఈరోజు కంప్లీట్ చేస్తున్నాం. Phase-II లో 10 డిపార్ట్‌మెంట్లు, Phase-III లో 13 డిపార్ట్‌మెంట్లు చేయడం జరిగింది. Phase-I అయితే ముందుగా progress ఉంది. 72 projects phase-I లో వస్తాయి. 14 package లు వచ్చే అవకాశముంది. దీని గురించి ఒకసారి చూస్తే, సెప్టెంబరు 2015లో కేబినెట్‌లో E-Pragathi ఒకసారి క్లియర్ చేశాం. నేను చెప్పిన ప్రకారం ఒక పది Primary Sectors లో ఉండే 10 డిపార్ట్‌మెంట్లు, education 10 డిపార్ట్‌మెంట్లు, R.F.P.s (request for proposals) కూడా complete చేశాం. అదేమాదిరిగా 7 more packages advance stage లో ఉన్నాయి. ఇంకొకపక్క సెప్టెంబరు 2017కి Phase-I పూర్తవుతుంది. అన్నీ కూడా పూర్తి చేయాలనుకుంటున్నాం. దీనివల్ల, ఏ service కావాలన్నా, online లో తీసుకోవచ్చు. ఆఫీసుకు పోయే పరిస్థితి ఉండదు. Information కావాలంటే online లో తీసుకునే పరిస్థితి వస్తోంది. Knowledge కావాలంటే, online లో తీసుకునే పరిస్థితి వస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, భారత దేశంలో నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. మొదటిస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులచే బల్లలు చరచడం ద్వారా హర్షధ్వానాలు వ్యక్తం చేయబడ్డాయి)

దీనికి గర్వ పడుతున్నాను. దీన్ని అనుసంధానం చేయడం కోసం, ఈరోజు రెండూ integrate చేశాం. ఒకపక్క E-Pragathi, ఇంకొకపక్క Fiber Net. ఈ రెండూ రాగలిగితే, సర్వీసెస్ automatic గా వస్తాయి. ఇప్పుడు చాలా మంది ముందుకొచ్చారు. MICROSOFT ముందుకొచ్చారు. SISCO ముందుకొచ్చారు. AMAZON.COM వచ్చారు. వారందరితో కూడా M.O.U. లు చేసుకుంటున్నాం.

అధ్యక్షా, ఏవిధంగా ఆలోచిస్తున్నామంటే, డ్వాక్రా సంఘాలు చేసే ఉత్పత్తుల్ని, పెద్ద పెద్ద వాల్ మార్ట్ లాంటి సంస్థలకు సప్లై చేయడం, అదేమాదిరిగా వాళ్ళు తయారు చేసే వస్తువుల అవసరం అర్బన్ ఏరియాలో ఎవరికైతే ఉంటుందో, వాళ్లని అనుసంధానం చేసి తీసుకువస్తున్నాం. రేపు రాబోయే రోజుల్లో, 25 commodities వ్యవసాయ శాఖలో తీసుకుని, ప్రపంచంలో ఉండే best companies, big companies కూడా వచ్చి backward, forward INTEGRATION workout చేస్తున్నారు. ఇలాంటివన్నింటికీ కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ రెండూగానీ జరిగితే, మనం అనుకున్న ప్రగతి ఎప్పటికప్పుడు manage చేసుకునే పరిస్థితి వస్తుంది. నేను గర్వంగా చెబుతున్నాను. పోయిన సంవత్సరం, 10.99% Andhra Pradesh growth వచ్చింది. ఎన్నో ఇబ్బందులున్నప్పటికీ రాబోయే సంవత్సరం minimum 15% growth కావాలని అనుకుంటున్నాం. దానిక్కూడా కొంతమంది వక్రీకరించి మాట్లాడుతున్నారు. G.S.D.P. అంటే తెలియని వారు కూడా మాట్లాడుతున్నారు. ఇవన్నీ కూడా శాస్త్రీయంగా చేస్తారు. ఎవ్వరూ మార్చుకోలేరు. ప్రభుత్వంలో ఉండే వ్యక్తులు అటు రాసుకుంటారు, ఇటు రాసుకుంటారు అనుకుంటారు గానీ, అది రాయడానికి వీల్లేదు. దానికొక ప్రొసీజర్ ఉంటుంది. Government of India కూడా వాళ్ల రిపోర్టును మార్చుకునే పరిస్థితి ఉండదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. దాన్ని ఒక Scientific గా analyse చేసి, data collect చేసి, ఆ data ను ఎప్పటికప్పుడు publicize చేస్తారు. ఇది ప్రపంచం మొత్తం జరిగే ప్రక్రియ.

**2.10 PM (29)**

ఇంకా సందేహాలు ఏమైన ఉంటే తీర్చడానికి సిద్ధంగా ఉన్నాం. అందరూ Information Technology (IT) ని ఉపయోగించుకోండి. దీనివల్ల transparency, accountability వస్తుంది. ప్రత్యర్థులతో దీటుగా ఎదుర్కొనే శక్తి, సామర్థ్యం Information Technology వల్ల వస్తుంది. అయితే మనం చేతకానివాళ్లమైతే మనం ఏమీ చేయలేం. సమర్థులకు మాత్రం Information Technology ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది.

దీనిని ఉపయోగించుకోవడం కోసం ఈ ప్రభుత్వం అన్ని విధాలా ముందుకు వస్తుంది. దీనిని పూర్తిగా సహకరించాల్సిందిగా మిమ్ములను కోరుతున్నాను. రాష్ట్రంలో ఉండే ప్రజలను మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

నేను మూడు కార్యక్రమాలను తీసుకున్నాను. మొదటిది లిటరసి. అది వంద శాతం రావాలి. రెండవది ఆధునిక యుగంలో ఈ–లిటరసీ. కంప్యూటర్ లిటరసీ ఉండాలి. దాని కోసం ఐదు లక్షల మంది డ్వాక్రా సంఘాలకు ఇప్పటికే ట్రైనింగ్ ఇచ్చాం. రాబోయే ఒక్క సంవత్సరంలో 75, 85 లక్షల మందికి ట్రైనింగ్ ఇవ్వబోతున్నాం. మూడవది Physical Literacy కూడా రావాలి. పిల్లలందరూ చిన్నప్పటి నుంచి ఎక్సర్‌సైజులు చెయ్యాలి. పెద్దవాళ్లు కూడా ఎక్సర్‌సైజులు చేయాలి. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలతో వస్తున్నాం. దానికి ఈ–ప్రగతి, ఫైబర్ ఆప్టిక్ కేబుల్ రెండూ కూడా పెద్ద ఎత్తున ఉపయోగపడుతాయి. దీనిని ప్రజలందరూ ఉపయోగించుకొనే విధంగా రూ.149 కే ఫైబర్ ఆప్టిక్ కేబుల్ కనెక్షన్‌ను ఇస్తున్నాను. అందరికీ అర్థం కావాలనే చెప్పాం. ప్రపంచంలో దీనికంటే చౌకగా ఇస్తున్నారంటే ఇంకా తగ్గించి ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎక్కడా చేయనివిధంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. దీనిని పూర్తిగా ఉపయోగించుకోవలసిందిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి మాటలు వింటుంటే. . . .

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు 'అర్థం కాదు, అర్థం కాదు' అని అన్నారు)

నిజంగా అర్థం కాలేదు.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఏ రకంగా చెబుతారంటే Core Dashboard తన హయాంలో తాను పెట్టానని ఇంతకుముందు లేదన్నట్టుగా, Core Dashboard అని పేరు మార్చాడు. ఇంతకుముందు పాలకులు వేరే పేరు పెట్టుకున్నారు. ఇయన (సభా నాయకుడిని ఉద్దేశించి) పేరు మార్చి Core Dashboard అని పేరు పెట్టారు.

తానే Core Dashboard ను తీసుకొచ్చానని, టెక్నాలజీ మొత్తాన్ని తానే తీసుకొచ్చినట్టుగా చెబుతున్నారు. సెల్‌ఫోన్ ఏ మాదిరిగా పని చేస్తుంది, సెల్‌ఫోన్‌లో యాప్స్‌లను ఏ మాదిరిగా వేలు పెట్టి నొక్కాలి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు సెల్‌ఫోన్‌ను నొక్కడం ఎలాగో హావభావాలు ప్రదర్శించారు)

అలా నొక్కితే దానివల్ల జరిగే మేలు ఏమిటో చంద్రబాబు నాయుడు గారు చెప్పడం చూస్తుంటే, ఆ సెల్‌ఫోన్‌ను కనిపెట్టినోడూ, ఆ యాప్స్‌లను కనిపెట్టినోడూ, ఆ యాప్స్‌లను అందులో పెట్టినోడూ వాళ్ల గొప్పనా లేకపోతే ఇలా, ఇలా చెయ్యవచ్చునన్న చంద్రబాబు నాయుడు గారు గొప్పనా నాకు అర్థం కావడం లేదు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

చివరకు, చంద్రబాబు నాయుడు గారు చెబుతున్న ఈ ఫైబర్ ఆప్టిక్ గురించి చెప్పాలంటే, నిజంగా ఆయన దీనిని ఎందుకు తెస్తున్నాడో కారణమేమంటే ఈ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ద్వారా టీవీ ఛానల్స్‌ను నియంత్రించేందుకు, టీవీ ఛానల్స్ చంద్రబాబు నాయుడు గారికి వ్యతిరేకంగా ఏది చూపించినా వెంటనే వాటిని పూర్తిగా కట్ చేసేందుకు తీసుకొస్తున్న కార్యక్రమం ఈ Fiber Optic Cable.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

చివరకు చంద్రబాబు నాయుడు గారు Fiber Optic Cable అన్నది ఏరకంగా రూ.333 కోట్లు ఏ కంపెనీలకు ఇచ్చాడు, ఆ ఇచ్చినవి ఎంతదారుణంగా ఇచ్చాడు, ఇందులో ఎన్ని వందల కోట్ల రూపాయల స్కాం జరిగిందో నేను ఐదే ఐదు నిమిషాలలో చెబుతాను అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

చౌక దుకాణాలలో E-Pass అని ఈమధ్యకాలంలో మనం చూశాం. ఈ-పాస్ యంత్రాన్ని అమర్చడంలో వైఫల్యం చెందిన Tera Software Limited అనే సంస్థను చంద్రబాబు నాయుడు గారి హయాంలో 11-05-2011 న బ్లాక్‌లిస్ట్ చేశాడు. ఇదే Tera Software ఈ-పాస్ యంత్రాలను సప్లై చేయడంలో విఫలమయిందో అదే సంస్థకు ఈవాళ ఫైబర్ గ్రిడ్ రూ.333 కోట్ల పనులను ఎలా అప్పగించారో చంద్రబాబు నాయుడు గారికే తెలియాలి.

(అంతరాయం కొనసాగింపు)

నేను ఇంకొకటి చెబుతున్నాను. Heritage Foods సంస్థతో సంబంధాలున్న వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కు Tera Software సంస్థతో ఉన్న అనుబంధం కూడా చెప్పాలి అధ్యక్షా. వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కు Tera Software సంస్థతో సంబంధాలు ఏరకంగా ఉన్నాయంటే ఈయన చేసిన నిర్వాకం ఒకసారి చూస్తే, ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు ముంబాయిలో ఇదే వేమూరి హరికృష్ణ ప్రసాద్ ఈవీఎమ్స్ దొంగతనం చేస్తూ . . .

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

MR.SPEAKER: This was already discussed.

ఇది చాలా ముఖ్యమైన విషయం, రాష్ట్ర ప్రజలకు తెలియాలి, ఈవీఎమ్స్ దొంగతనం చేస్తే ముంబాయి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైన పరిస్థితి. ఇదే వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కు సంబంధించిన సంస్థలకు ఇచ్చారు అందుకోసమే చెబుతున్నాను.

ప్రభుత్వం ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌ను చేపట్టి తొలిదశ పనులలో భాగంగా రూ.333 కోట్లకు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించింది, మంచిదే. ఈవిధంగా ఆదేశించడానికి ముందు దీనిని పర్యవేక్షించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తూ 26-08-2015 న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉన్నత స్థాయి కమిటీలో సభ్యుడు ఎవరో తెలుసా అధ్యక్షా? వేమూరి హరికృష్ణ ప్రసాద్‌ను సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ఈయన Tera Media Cloud Solution సంస్థకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈయన Sister Concern Company, Tera Software. ఈ Tera Software Company కి ఈయన పనులు ఇప్పించారు. ఈయనే పర్యవేక్షణా కమిటీ సభ్యుడు, ఈయనకు సంబంధించిన సంస్థ Sister Concern Company, Tera Software, ఈ Tera Software కు పనులు ఇచ్చేసుకున్నారు.

ఇక్కడ ఇంకొకటి చెప్పాలి. Heritage Foods లో డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న దేవినేని సీతారామయ్య 30-09-2014 తేదీ వరకు Tera Software లోనూ కూడా డైరెక్టర్‌గా పనిచేశారు. ఈయనకు సంబంధించిన Heritage Foods లో పనిచేస్తున్న వాళ్లు Tera Software లో కూడా డైరెక్టర్‌గా 30-09-2014 తేదీ వరకు పనిచేస్తుంటే, అదే సంస్థకు చంద్రబాబు నాయుడు గారు ఏకంగా ఫైబర్ ఆప్టిక్ రూ.333 కోట్ల పనులు అప్పజెప్పారు?

ఈ రకంగా వేమూరి హరికృష్ణ ప్రసాద్, చంద్రబాబు నాయుడు గారి కుటుంబంతో ఉన్న సన్నిహిత సంబంధాలన్నీ తేటతెల్లం అవుతుంటే ఏరకంగా transparency గా జరిగాయి, ఏరకంగా పనులు ఇస్తూ ఉన్నారు, ఏరకంగా ఇది సబబు అని నేను అడుగుతున్నాను. ఇంతకన్నా దారుణం ఏదీ ఉండదు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈవాళ ఈయన (సభా నాయకున్ని ఉద్దేశించి) మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే, అవినీతి ఎక్కడ జరిగినా కూడా... పెన్షన్ విషయంలో అవినీతి జరిగితే, ఇళ్లు విషయంలో ఒకటో, అరో ఇళ్లు కట్టుకుంటే అవినీతిని కట్ చేయాలంటారు.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(మైక్ కట్ చేయబడింది)

(వెంటనే మైక్ కనెక్ట్ చేయబడింది)

మైక్ ఇవ్వలేదు అధ్యక్షా. అధ్యక్షుడు మైక్ కట్ చేయకపోయినా ఏబిఎన్ ఛానల్ మైక్ కట్ చేస్తుంటే ఎంత బాగా పనిచేస్తుందబ్బా... ఇదంతా!

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు నిజంగా అవినీతి గురించి మాట్లాడుతూ ఎవరో పెన్షన్లు ఒకటో, అరో ఎక్కువగా తీసుకుంటే ఆ అవినీతి జరగకుండా కట్ చేయాలంటారు. ఇండ్ల విషయంలో కూడా ఎవరో ఒకటో, అరో ఎక్కువగా తీసుకుంటే అవినీతి జరగకుండా కట్ చేయాలంటారు. ఆ బీదవాడు అవినీతి కాస్తోకూస్తో చేస్తే కట్ చేయాలని అంత ఆరాటపడుతున్నాడు మరి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న ఈ అవినీతిని నిజంగా ఆయనే దగ్గరుండి అవినీతి చేస్తుంటే ఈ అవినీతిని ఎవరు కట్ చేస్తారు అధ్యక్షా?

(బెల్)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(మైక్ కట్ చేయబడింది)

(ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'ఇంతకంటే దారుణం ఏదీ ఉండదు' అని అన్నారు)

(ఈ సందర్భంలో శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

**MR.SPEAKER :** Yes, Butchaiah Chowdary garu.

(ఈ సందర్భంలో సభా నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః ఏది దొరికితే అది మాట్లాడితే చెల్లిపోతుందని అనుకుంటున్నారు అధ్యక్షా. నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇదే ప్రసాద్ మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు Electronic Voting లో అవకతవకలు జరుగుతున్నాయనే దానిపై ఎస్టాబ్లిష్ చేయడానికి రిఫాం చేయడానికి ముందుకొచ్చారు. ఆనాడు నేను Electronic Voting Machine ఒకటి మహారాష్ట్రలో దొరికితే ఆ Electronic Voting Machine తీసుకొస్తే, ఆయన Technology Expert కాబట్టి demonstration చేయించాను. చేసిన తరువాత నేను దిల్లీకి వెళ్ళి All Parties Presentation చేశాను. నా దగ్గర Power Secretary గా Sampath పనిచేశాడు. ఆరోజు ఆయనే Central Election Commission. ఆయనకు కూడా వీటి గురించి demonstration చేశాను. All Political Parties కి demonstration చేసి, ఇది ఏమార్చితే సమస్యలు వస్తాయని reforms తీసుకొనిరండని, సింగపూర్ ప్రభుత్వంలో కూడా పేపర్ బ్యాలెట్‌కు వెళుతున్నారని, ఒకవేళ అవసరమైతే దీనికి standby Paper Ballot కూడా పెట్టమని ఒక demonstration క్రింద Paper Ballot పెట్టే మిషన్‌ను కూడా demonstration చేశాం.

**02.20PM. (30)**

ఆ రోజు మేము చేసిన పోరాటం వల్ల మొన్న ఖమ్మంలో పెట్టే పరిస్థితికి వచ్చారు. నెక్స్ట్ ఎలక్షన్స్‌లో పెట్టే పరిస్థితికి వచ్చారు. అలాంటి వ్యక్తి త్యాగం చేశాడు. మహారాష్ట్ర పోలీసులు తీసుకువెళ్లారు. All party leaders condemn చేశాం. చరిత్ర తెలియకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే ఎలా? ఎవరైనా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ దొంగతనం చేస్తాడాండీ? ఎందుకు చేస్తాడండీ? ఇదేమైనా ఆస్తా? నీకు ఆస్తి. నీకు దొంగతనం చెయ్యడం అలవాటు అయిపోయింది కాబట్టి ప్రతీఒక్కదాంట్లో దొంగతనమే కనపడుతోంది.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ఎవరైనా దొంగతనం చేస్తారా? లూబీయార్డ్ జైలుకి వెళ్లి త్యాగం చేశాడు. ఒక మంచి purpose కోసం ఈ యొక్క సిస్టమ్‌లో ఉండే లొసుగులు ఎత్తి చూపడానికి జైలుకి పోయిన వ్యక్తి ఈ ప్రసాద్. అలాంటి వ్యక్తిపై కూడా మాట్లాడే పరిస్థితికి వస్తే ఎంత నీచం ఇది. మీ మాదిరిగా దొంగతనాలు చేసి, అవినీతి చేసి జైలుకి పోలేదు. స్కాంలు చేసి జైలుకి పోలేదు. త్యాగం చేసి, సమాజానికి సేవ చెయ్యాలి, తప్పులు ఎత్తి చూపాలని జైలుకి పోయిన వ్యక్తిని కూడా తప్పు చూపిస్తున్నారంటే అది మీ సంస్కృతికే చెల్లుతుంది తప్ప ఇంకొకటి కాదు.

రెండవది టెరా సాఫ్ట్ ఇది ఒక కంపెనీ సీతారామయ్య డైరక్టర్. యెస్ ఆయన ప్రొఫేషనల్ డైరక్టర్. 10 కంపెనీలలో ఉంటారు. అందులో కూడా ఉన్నాడు. He is not a Shareholder. He is only a professional director. డైరెక్టర్‌గా ఉన్నప్పుడు అక్కడ తప్పు ఏమి జరిగింది? అక్కడ టెండర్లు పిలిచాం. టెండర్లు పిలిస్తే టెండర్లు వచ్చాయి. టెండర్లు వచ్చిన తరువాత lowest tenderకి నాలుగుశాతం తక్కువకి ఇచ్చాం. ఈయన కంటె ఇంకొక ఆయనకి ఇవ్వాలంటే 5శాతం. అనేక పెద్ద సంస్థలు వచ్చాయి. Sterlite వచ్చింది. UTL వచ్చింది. Phase power వచ్చింది. HLCL వచ్చింది. ఇలాంటివన్నీ వచ్చిన తరువాత టెండర్లు తీసిన తరువాత ఇందులో lowest ఎవరైతే ఉన్నారో, ఈ టెరా సాఫ్ట్‌వేర్ కి ఇచ్చారు. అలాంటి టెరా సాఫ్ట్‌వేర్‌లో ఎవరైతే ప్రసాద్ అనే వ్యక్తి ఉన్నాడో వేమూరి హరిప్రసాద్ అందులో high power Tender Approval Committee లో మెంబర్‌గా లేడు. అతను గతంలో ఎందులో మెంబర్‌గా ఉన్నాడంటే Evaluation Committee లో ఎక్స్‌పర్ట్ కాబట్టి మెంబర్‌గా ఉన్నాడు. ఆ కమిటీలు అయిన తరువాత high power Tender Approval Committee కి పోయింది. ఆయన Evaluation Committee లో మెంబర్ కూడా కాదు. అంతకుముందు మెంబర్. ఆయన రాజీనామా కూడా చేశాడు. ఒక మెంబర్‌గా ఉండి రాజీనామా కూడా చేసిన వ్యక్తి ఈ హరిప్రసాద్.

మీ మాదిరిగా తప్పుడు పనులు చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఒక వినూత్నమైన కార్యక్రమం భారతదేశంలో అన్ని రాష్ట్రప్రభుత్వాలు ఆసక్తిగా చూస్తున్నటువంటి A-fee fiber ని కూడా నువ్వు తక్కువ చేసి చూపించి దాంట్లో ఏదో జరిగిపోయిందని చూపించాలనుకుంటే అది చెల్లదు. అన్ని రాష్ట్రప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. వాళ్లు కూడా వస్తున్నారు. టోటల్‌గా ట్రాన్స్‌పరెంట్‌గా చేశాం. ఈ ప్రాజెక్టుపైన బురద జల్లితే సూర్యుడు పైన ఉమ్మినట్టే అవుతుంది. ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమహర్షాన్ని వ్యక్తం చేశారు.)

(ఏంది అధ్యక్షా? నెక్స్ట్ ఆయన, ఆయన తరువాత మరో పదిమందితో కొనసాగిస్తున్నారు అని శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు)

**శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరిః** (ప్రతిపక్షనాయకున్ని ఉద్దేశించి) కాస్త వినబ్బాయ్..... అధ్యక్షా, frustration లో ఉన్న వ్యక్తి ఎలా ప్రవర్తిస్తాడో జగన్మోహన్‌రెడ్డిగారిని చూస్తే కనబడుతోంది. ఆయన చాలా frustrationలో ఉన్నాడు. ఎందుకో నాకు తెలియదు. ఏదీ పాజిటివ్‌గా తీసుకోలేకపోతున్నాడు. ఎందుకంటే ప్రతిపక్షంగా విమర్శించే హక్కు తనకి ఉంది కాబట్టి ప్రతిదీ విమర్శిస్తున్నాడు.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరిః కానీ దురదృష్టమేమిటంటే ప్రతీ దాంట్లోను విమర్శించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఎందుకంటే తాను ఎక్కడైతే ఇరుక్కుపోయాడో అది ప్రభుత్వానికి ఆపాదించడం కోసం ప్రయత్నం చేస్తున్నాడు. నేను అడుగుతున్నాను. బహుశా గ్యాస్ ఎక్కువ అయ్యిందేమో. నాగేశ్వర్‌రెడ్డిగారి ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఉంది. ఒకసారి గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టుకు చూపించుకుంటే ఆ గ్యాస్ తగ్గిపోతుందేమో కాస్త ఆలోచన చెయ్యండి.

MR. SPEAKER : Come to the subject please..

శ్రీ కె.శ్రీధర్ రెడ్డి(మైకు లేకుండా)ః (శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరినుద్దేశించి) మీకు కొలస్ట్రాల్ ఉందేమో చూపించుకోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః ఈరోజు ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. టెక్నాలజీలో మన భారతదేశం ఆలస్యంగా మొదలయ్యింది. యూరోపియన్ కంట్రీస్, అమెరికా దేశాలతో పోల్చుకుంటే పక్కన ఉన్న చిన్న చిన్న దేశాలు సింగపూర్ అదేవిధంగా మలేషియా లాంటి దేశాలతో పోల్చుకుంటే మనం ఆలస్యంగా మొదలయ్యాం. వారు అవునన్నా, కాదన్నా ఈ దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాత టెక్నాలజీకి పెద్దపీట వేసి ముందుకు తీసుకువెళ్లినవారు ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు అన్న విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఆ టెక్నాలజీకి పెద్ద పీట వేశారు. ఆరోజు Shyam Petroda ఉన్నప్పటికీ కూడా వాళ్లకి పెద్దరికం ఇచ్చి వారితోటి కమిటీ వేయించి ఈదేశంలో సంస్కరణలకి నాంది పలికారు. టెక్నాలజీ విషయంలో ఈరోజు గ్రామీణ ప్రాంతంలో ఏదైతే వారు ఎకసక్కెం చేస్తున్నారో గ్రామీణ ప్రాంతంలో వీటన్నింటినీ కూడా చాలా చౌకధరకి టెలిఫోన్ కానీ, అదేవిధంగా వీడియో కానీ, ఆడియో కానీ అన్నీ కూడా అందుబాటులోకి తెచ్చేలాగా కారుచౌకగా రూ.149ఇవ్వడం ఈరోజు 2.5డాలర్లు కూడా పట్టలేదు. మనం చూస్తున్నాం. మనబిడ్డలంతా 60డాలర్లు పే చేస్తున్నారు. ఇది పేద దేశం కనుక 2.5డాలర్లకు ఇచ్చేవిధంగా కార్యక్రమం తీసుకుంటే దానిని కూడా ఆయనే కనిపెట్టారని వారు ఎకసక్కెం చేస్తున్నారు. ఆయన కనిపెట్టలేదు. కానీ ప్రజలలోకి అందుబాటులోకి తెస్తున్నారనే విషయాన్ని మీరు గమనం లోకి తీసుకోవలసిన అవసరం ఉంది. అందుకని నేను చెబుతున్నాను. ఇది ఈరోజున మే చూస్తున్నాం 35సంవత్సరాలుగా తమరు చూస్తున్నారు. మనం చూస్తున్నాం. రేషన్ దుకాణంలో కూడా సక్రమంగా సరుకులు ఇప్పించలేని దౌర్భాగ్యపరిస్థితి నిన్నటిదాకా చూశాం. ఈరోజు రేషన్ దుకాణంలో సక్రమంగా సరుకులు వచ్చే పరిస్థితి వస్తోంది. అదేవిధంగా పెన్షన్ చూశాం. నెలరోజులపాటు కుస్తీలు పడితే కూడా పెన్షన్లు అందేవి కాదు. మూడవ తారీఖుకే, నాలుగవ తారీఖుకే పెన్షన్ ఇచ్చి ఎక్కడా కూడా లోపాలు లేకుండా చేస్తుంటే దానికి కూడా వక్రభాష్యం చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..

ఇది వినూత్నమైన విధానం. భారతదేశానికే ఆదర్శంగా చంద్రబాబునాయుడుగారు చేస్తున్న కార్యక్రమానికి మద్దతు ఇవ్వమని మాత్రం నేను జగన్మోహన్‌రెడ్డిగారిని కోరుతున్నాను.

MR.SPEAKER: O.K Now, the House is adjourned to meet at 9.00clock on Monday, 28th, March.

**(Then the House adjourned at 2.26 p.m to meet again at 9.00 am on Monday, 28th March)**